




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 186 వెల : 4 ఆదివారం 22 జూన్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12








☛ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక ☛విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం ☛ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు చేసిన ప్రధాని ☛యోగా ప్రపంచాన్ని ఏకం చేసిందని మోడీ వ్యాఖ్య

# గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర

**విశాఖపట్టణం,జూన్ 21:** విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు

మిగతావి 2లో

# భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రాక్షాళన

- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జూన్21:** భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ధరణితో సర్వనాశనం చేశారని అన్నారు. ఇప్పుడు అన్నీ సవరించి సక్రమ మార్గంలో పెట్టే ప్రయత్నంలో ఉన్నామని అన్నారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా శనివారం అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరిం చారు. ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ

మిగతావి 2లో

# జనాభా పెరుగుదలే అభివృద్ధికి ఆటంకం

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



**న్యూఢిల్లీ, జూన్ 21:** ఆర్థికంగా దేశం బలపడకపోవడానికి దేశ జాభా కారణమని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అభిప్రాయపడ్డారు. తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలో తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. దేశ జనాభా ఇందుకు కారణమన్నారు. జనాభా నియంత్రణను భాషా లేదా మతపరమైన సమస్యగా కాకుండా ఆర్థిక

మిగతావి 2లో

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు సమర్థనీయం కాదు

☛భారత్ దౌత్యనీతిని ప్రదర్శించాలి : సోనియా



**న్యూఢిల్లీ, జూన్ 21:** ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఖండించారు. మోడీ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్ విషయంలో భారత్ మౌనం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతపై సోనియా గాంధీ స్పందించారు. భారత్ చారిత్రక నైతిక స్థైర్యాన్ని కోల్పోయిందని.. మానవ హక్కుల ఉల్లంఘనలపై మౌనం బాధాకరమన్నారు. అంతర్జాతీయ మానవతా బాధ్యతను గుర్తు చేశారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వ్యాసం రాశారు. దాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫామ్‌లో పంచుకున్నారు. ఇరాన్ భారతదేశానికి మిత్ర దేశమని, ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ బాగానే ఉన్నాయని సోనియా గాంధీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు. ఇరాన్– భారత్ మధ్య స్నేహానికి ఉదాహరణగా.. 1994 నాటి జమ్మూ కశ్మీర్ సమస్యను గుర్తు చేశారు.

మిగతావి 2లో

# పాడి కౌశిక్ రెడ్డికి ఊరట

- షరతులతో కూడిన బెయిల్ మంజూరు



**వరంగల్,జూన్21:** హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ఊరట లభించింది. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన న్యాయస్థానం అతనికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. క్వారీ యజమానిని బెదిరించిన కేసులో పోలీసులు అతన్ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం కాజీపేట రైల్వే కోర్టులో

మిగతావి 2లో

# దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతం

☛నాడు అన్ని కంపెనీలను సులువుగా అనుమతులు

☛దేశంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉంది : కేటీఆర్



**హైదరాబాద్,జూన్21:** స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన

మిగతావి 2లో

# హామీ మేరకు రైతుభరోసా నిధులు విడుదల

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**హైదరాబాద్,జూన్21:** రైతుల ఖాతా ల్లో రైతు భరోసా నిధుల జమ కొనసాగుతోంది. ఇచ్చిన హామీ మేరకు నిధలును జమ చేస్తున్నా మని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ముందుంటుందని అన్నారు. అన్నదాతలకు సకాలంలో వ్యవసాయ పెట్టుబడి అందేలా చేస్తున్నామని అన్నారు. శనివారం 9 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి. ఆరు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.7,770.83 కోట్లు జమ చేసినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారాస హయాంలో రైతుబంధు నిధుల విడుదల నెలలపాటు సాగేదని విమర్శించారు. 'మేం వేగంగా రైతు భరోసా ఇస్తుంటే భారాస నేతలు డ్రామాలు చేస్తున్నారు. ఓఆర్ఆర్ లోపల సాగు భూములను గుర్తించి వాటికీ రైతు భరోసా ఇస్తాం. పంట సాగయ్యే ప్రతి భూమికి రైతు భరోసా చెల్లిస్తాం. కోతల ప్రభుత్వమనే భారాస పార్టీని ప్రజలు తిరస్కరించారు. భారాస ప్రభుత్వం రుణమాఫీని ఎన్నేళ్లలో చేసిందో గుర్తు చేసుకోవాలి' అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జనాభా పెరుగుదలే అభివృద్ధికి ఆటంకం

(మొదటి పేజీ తరువాయి)

సమస్యగా చూడాలన్నారు. చాలా అభివృద్ధి జరుగుతున్నా.. ఫలితాలు మాత్రం అందరికీ అందడం లేదన్నారు. ఇందుకు జనాభా పెరుగుదలే కారణమన్నారు. గత రెండు పర్యాయాల్లో మోదీ ప్రభుత్వం సాధించిన అనేక విజయాలను ఈ సందర్భంగా గడ్కరీ ప్రస్తావించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మిగిలే ఉందని వ్యాఖ్యానించారు. ఏదేమైనా తాను చేయాల్సిన పనులను పార్టీ నిర్ణయిస్తుందని, ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 'ఇప్పటివరకు చూసిందంతా న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, బాధ్యతలు ఏంటనే విషయాన్ని పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ అప్పగించిన బాధ్యతలను నేను నిర్వర్తిస్తా. ఇటీవల రోడ్ల పనుల కంటే వ్యవసాయం ఇతర సామాజిక కార్యక్రమాలపై నేను ఎక్కువగా దృష్టి సారిస్తున్నా' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 11ఏళ్ల మోదీ పాలన గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన గడ్కరీ.. విదర్భలో రైతుల ఆత్మహత్యలను ఆపేందుకు కృషి చేయాలన్నదే తన కోరిక అన్నారు.

## భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రాక్షాళన

(మొదటి పేజీ తరువాయి)

సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రా ద్రిలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అందజేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## పాడి కౌశిక్ రెడ్డికి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

హాజరుపర్చారు. 41ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేశారని కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయమూర్తి.. కౌశిక్‌రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. భారాస నేతల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆరోపించారు. కాజీపేట కోర్టు.. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన అనంతరం భారాస నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి పోరాడుతున్నందుకే అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్ల క్రితం కేసులో అరెస్టు చేసి, కుట్ర పూరితంగా సెక్షన్లు మార్చారని ఆరోపించారు. పోలీసులు పెట్టిన సెక్షన్లు సరైనవి కావని తమ న్యాయవాదులు వాదించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించినా కోర్టులో న్యాయం జరిగిందన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తామంతా ప్రజల్లో ఉండి పోరాడుతామన్నారు.

## 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య : పొన్నం ప్రభాకర్

/హైదరాబాద్,జూన్21: అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద విదేశాల్లో విద్యనభ్యసించేందుకు ఇక నుంచి ఏడాదికి 500 మందికి అవకాశం కల్పించనున్నారు. అందుకు సంబంధించిన ఫైలుపై తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు, గిరిజన అభివృద్ధి, దివ్యాంగుల, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ తొలి సంతకం చేశారు. సచివాలయంలో 2వ అంతస్తులోని తన చాంబర్‌లో మంత్రిగా శనివారం ఉదయం ఆయన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 844 మంది దివ్యాంగులకు రూ.5 కోట్లతో స్వయం ఉపాధి కల్పించే యూనిట్ల మంజూరు, అదేవిధంగా దివ్యాంగులకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి తద్వారా 2367 మందికి 3.50 కోట్లను పంపిణీ చేసే ఫైలుపై సంతకం చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కీమ్ ద్వారా ఇప్పటివరకు ఏటా 210 మంది ఎస్సీ విద్యార్థులకు విదేశాల్లో ఉన్నతవిద్యా అభ్యాసానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇప్పుడు విద్యార్థుల సంఖ్యను 500 లకు పెంచారు. అందుకు సంబంధించిన ఫైలుపై కూడా మంత్రి సంతకం చేశారు. అదేవిధంగా మేడారం జాతరలో ఏర్పాట్లకు సంబంధించిన రూ.45 కోట్ల పనులకు, రూ.79.61 కోట్లతో గిరిజన విద్యాలయాల మరమ్మతు పనులకు, మినీ గురుకులాల నిర్వహణకు 17.18 కోట్లను, అదేవిధంగా ఐఐటీ, నీట్‌లో ర్యాంకులను సాధించిన 100 మంది గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలను

# గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. ప్రపంచ రికార్డులు నెలకొల్పడమే లక్ష్యంగా యోగా కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ... 'అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసిందని, ఆ ఘనత భారత్‌కు దక్కిందన్నారు. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ అన్నారు.. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు' అని మోదీ అన్నారు. 'ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు' అని మోదీ పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు. 'యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు సమర్థనీయం కాదు

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్‌లో కశ్మీర్ అంశంపై భారతదేశాన్ని విమర్శించే తీర్మానాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ తీర్మానాన్ని నిరోధించడంలో ఇరాన్ సహాయపడిందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా భారత్-ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలు బలపడుతున్నాయని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితిలో.. శాంతి, సంభాషణల వారధిగా మారడానికి భారతదేశానికి దౌత్య శక్తి, నైతిక బాధ్యత ఉందని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక వియుక్త సూత్రం కాదని, పశ్చిమాసియా దేశాలలో నివసిస్తున్న.. పౌరులందరి భద్రతకు సంబంధించిన విషయం అని స్పష్టం చేశారు. వారి భద్రతను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం విదేశీ దౌత్యంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పై హమాస్ జరిపిన దాడిని సోనియా గాంధీ ఖండించారు. హమాస్ పై ఇజ్రాయెల్ జరిపిన ప్రతీకారం.. భయంకరమైనదిగా, అసమానమైనదిగా అభివర్ణించారు. ఈ దాడిలో ఎన్నో ఇళ్ళు, కుటుంబాలు, ఆసుపత్రులు నాశనమ య్యాయని.. 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇంత భయంకరమైన దాడిని చూసి కూడా భారత్ మౌనంగా ఉండట కూడదన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో భారత్ కల్పించుకోకపోవడాన్ని ఆమె విలువ లొంగుబాటుగా ఉన్నదని విమర్శించారు. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాలను అనుసరించాలని ఆమె సూచించారు.

# దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెటప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. 2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్‌లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ-హబ్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతుంది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండు సంవత్సరాల పాటు బెంగళూరుని హైదరాబాద్ దాటింది అని కేటీఆర్ గుర్తు చేశారు. కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మేము తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే అనుమతుల కోసం ఎన్ని రోజులు పడుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి ఉండేది. కానీ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం. ఒకవేళ 15 రోజుల్లో లోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి అవకాశం లేదు అని కేటీఆర్ తెలిపారు. వ్యక్తుల కంటే విధానాలకే మేం ప్రాధాన్యత ఇచ్చాము. భారతదేశంలోని 65 శాతం ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. అందుకే మేము వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ. 75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. అందుకే 2014లో ధాన్యం ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పంజాబ్, హర్యానా దాటి 2022 నాటికి నంబర్ వన్‌కు చేరింది అని కేటీఆర్ తెలిపారు. బటర్ ఫ్లై ఎఫెక్ట్ గురించి చెప్పుకున్నట్టే కేసీఆర్ ఎఫెక్ట్ గురించి కూడా చెప్పుకోవాలి. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుంది అనడానికి తెలంగాణ విజయగాథనే నిదర్శనం. కోటి ఇండ్లకు శుద్ధి చేసిన తాగునీటిని అందించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ ఒకటి. 80 మీటర్ల సముద్ర మట్టం నుంచి 618 మీటర్లకు నీటిని తీసుకెళ్లే ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారు. ఇన్ లాండ్ ఫిషరీస్‌లో తెలంగాణ నెంబర్ వన్. పారిశ్రామిక అవసరాల కోసం తగినంత నీటిని అందుబాటులో ఉంచిన రాష్ట్రం తెలంగాణ. కేసీఆర్ హయాంలో ఫ్లోరోసిస్ పూర్తిగా నిర్మూలించబడింది. హైదరాబాద్ లాంటి నగరానికి నీటి సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారాన్ని కేసీఆర్ చూపించారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థకు ప్రతినిధిగా మీ భాగస్వామ్యం కోసం వచ్చాను. మనం కలిసి అద్భుతాలు చేయవచ్చు. తెలంగాణకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని నేను బలంగా నమ్ముతున్నాను. ఈ ప్రపంచానికి ఇండియానే భవిష్యత్తు. తెలంగాణ తన విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే ఉంటుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

**బూర్గంపాడు ఘటన అమానుషం**

బూర్గంపాడు మండలంలో గిరిజన మహిళలపై దాడి అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. బూర్గంపాడు ఘటన సీఎం ఆలోచనలకు అద్దం పడుతోందన్నారు. సీఎంగా అలాంటి వ్యక్తి ఉంటే రాజ్యాంగం ఎక్కడ అమలవుతుంది..? దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చే హామీ ఇదేనా..? దేశ మహిళలకు ప్రియాంకా గాంధీ ఇదే గౌరవం కోరుకుంటున్నారా..? మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతున్న సమానత్వం ఇదేనా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

# 22వేల మంది రైతులకు రైతు భరోసా ఎగవేత

- వారికి వెంటనే రైతు భరోసా సాయం అందించాలి
- లేకుంటే 22వేల మందితో ఓఆర్ఆర్ దిగ్బంధిస్తాం
- జిన్నారం రైతు ధర్నాలో హరీష్ రావు హెచ్చరిక




సంగారెడ్డి,జూన్21: రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోతే ఓఆర్ఆర్‌ను దిగ్బంధం చేస్తామని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదన్నారు. 22 వేల మంది రైతు కుటుంబాలతో ఓఆర్ఆర్ పై వంటావార్పు చేసి బంద్ చేస్తామని ప్రకటించారు. శనివారం సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన జిన్నారంలో ఏర్పాటు చేసిన రైతుల మహా ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ఏర్పాటు చేసి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేశారన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరగకుండా భరోసా కలిపించారన్నారు.రైతులు వ్యవసాయ భూముల్లో పంటలు సాగు చేస్తున్నా ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు చెల్లించడం లేదన్నారు. కేసీఆర్ రైతులకు ఎకరానికి రూ.10 వేలు రైతు భరోసా డబ్బులు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఫించన్ నెలకు రూ.2 వేలు ఇవ్వగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చారని.. ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలలో రైతులకు వ్యవసాయం కోసం 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా చేసిందన్నారు. కరెంట్ కోతలు లేకుండ సరఫరా చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కోతలు ప్రారంభమైన్నాయని ఆరోపించారు. అనుముల రేవంత్‌రెడ్డి కాదు కోతల రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. పటాన్‌చెరు ప్రాంతంలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులు పంటలు సాగు చేసేందుకు అప్పులు చేసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతుల కుటుంబాలు అప్పుల పాలు కావడం జరిగిందన్నారు. రైతు భరోసాను ఎన్నిక భరోసాగా కాంగ్రెస్ అమలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అందరికి ఇస్తామని ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగిలో రైతులకు రైతు భరోసా డబ్బులు వేయలేదని, మండలంలో ఒక్క గ్రామంలో ఉన్న రైతులకు వేశారన్నారు . ఓట్లు కోసం రైతు బంధు పథకంలో డబ్బులు వేస్తామని ప్రకటన చేశారని ఆరోపించారు. ఒక రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రైత భరోసా డబ్బులు రూ. 12 వేలు బాకి ఉందని, ముందుగా రైతులకు బాకీ ఉన్న రూ.12 వేలు వేయాలని డిమాండ్ చేశారు. రైతులను చైతన్యం చేసి రైతు భరోసా కోసం పోరాటం చేస్తామన్నారు. దేవుండ్ల మీద ఒట్టు వేసి హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఒక ఎమ్మెల్యే ఆడిగిన నిధులు మంజూరు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి కుర్చీలో ఉండి రాష్ట్రం పరువు తీస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ గ్రామ పంచాయతీలకు ట్రాక్టరులు పంపిణి చేస్తే డీజిల్‌కు పైసాలు లేక పనులు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులను మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం తగ్గిపోయిందన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్, జహీ రాబాద్, దుబ్బాక, నర్సాపూర్ ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతరెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ కో ఆర్డినేంటర్ ఆదర్శరెడ్డి, ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశం గౌడ్, బాల్‌రెడ్డి, మాణిక్యం, తొంట అంజయ్య, సోమిరెడ్డి, చంద్రాగౌడ్, ఐలాపూర్ మాణిక్ యాదవ్, పాల్గొన్నారు.

# హైడ్రా అంటే కూల్చివేతలు కాదు

- పర్యావరణహిత నగరాభివృద్ధికి కృషి
- రుణాలు ఇచ్చేముందు బ్యాంకర్లు వివరాలు చూడాలి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ



/హైదరాబాద్,జూన్21: సొంతింటి కలను సాకారం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమైందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఇల్లు కొనేందుకు రుణాలిచ్చే ముందు అన్ని విధాలా సరి చూసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ వాల్యుయర్స్, రిజిస్టర్డ్ వాల్యుయర్స్ ఫౌండేషన్, ఎక్షు హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ట్రాన్స్‌ఫర్‌మేటివ్ ఎరాలో వాల్యుయేషన్' అంశంపై జరిగిన జాతీయ సదస్సులో రంగనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సుస్థిర వ్యాపారానికి హైడ్రా దోహదం చేస్తోందని అందరూ గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి మోసాలకు ఆస్కారం లేకుండా సొంతింటి కలను సాకారం చేయడంలో రియల్ ఎస్టేట్ సంస్థలతో పాటు, ఆ ఇంటికి రుణాలు ఇచ్చే అర్థిక సంస్థలు కూడా బాధ్యత వహించాలని రంగనాథ్ సూచించారు.గతేడాది జులై 19న హైడ్రా ఏర్పడిందని.. అంతకుముందు వెలసిన నివాస ప్రాంతాలతో పాటు, అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న వాటి జోలికి వెళ్లబోమని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగిస్తామన్నారు. హైడ్రా అంటే కూల్చివేతలు కాదు.. పర్యావరణ హితమైన నగరాభివృద్ధికి దోహదం చేసే సంస్థగా అందరూ గుర్తిస్తున్నారని వివరించారు. సర్వే నంబర్ ఒకటి చూపించి.. వేరే చోట ఇళ్ల నిర్మాణం చేపడుతున్నవారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్థిక సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలకు ఆస్తి విలువలను నిర్ణయించడంలో పారదర్శకత, నమ్మకం, కచ్చితత్వాన్ని నిర్ధరించడంలో వాల్యుయేషన్ నిపుణుల పాత్ర చాలా కీలకమైందన్నారు. స్థిరాస్తుల విలువ నిర్ధరించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత ఉపయోగంగా ఉన్నా.. క్షేత్రస్థాయి పరిశీలన కూడా అంతే ముఖ్యమన్నారు. గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి.. వరద ముప్పులేని నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలనేది హైడ్రా లక్ష్యమని రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ

# చదువుతో పాటు విద్యార్థులకు క్రీడలు చాలా అవసరం

**జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి**






**ములుగు ప్రతినిధి జూన్ 21 :**జిల్లా యువజన క్రీడా శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం కలెక్టరే ట్ నుండి ఒలంపిక్ రన్ ను జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి ముఖ్యఅతిథిగా పాల్గొని ఒలంపిక్ టార్చ్ తో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఒలంపిక్ లో ప్రపంచ దేశాలన్నీ ఈ క్రీడల్లో పాల్గొంటా రని ప్రతి క్రీడాకారుని కల ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనడం ఆశయమని, ఒలంపిక్ డే సందర్భంగా విద్యార్థులు పాల్గొనడం హర్షణీయమని అన్నారు. చదువుతోపాటు అందరి విద్యార్థులకు క్రీడలు చాలా అవసరమని ప్రతి విద్యార్థి ఏదైనా ఒక క్రీడను ఎంచుకొని అందులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సర్దార్ సింగ్, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, యూత్ స్పోర్ట్స్ క్రీడల శిక్షకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ కమిషనర్ ఎన్ .క్షితిజ కు కలిసి వినతి పత్రం

**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం.**



**ఖమ్మం : జూన్ 21** షెడ్యూల్లో కులాల అభివృద్ధి సంస్థ కమిషనర్ గౌరవ నీయులు ఎన్. క్షితిజ మేడం ని హైదరా బాద్ లో కలిసి సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికై. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనా ల రిపేర్ తెలంగాణ ఖమ్మం జిల్లా మరమ్మ తులు అభివృద్ధి చేయాలని న్యూ అంబేద్కర్ భవనం ఖమ్మం జిల్లా లో ఏర్పాటు చేయాల ని సమస్యలు తెలియజేసినారు. విద్యార్థు లకు వసతి గృహాలలో వెంటనే అప్లికేషన్లు తీసుకొని అప్లోడ్ చేసి వసతి గృహాల్లో జాయిన్ చేసుకోవాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందు లు లేకుండా గవర్నమెంట్ గురుకుల కాలేజీలలో స్కూల్లలో సీట్లు ఇవ్వాలని తక్షణమే విద్యార్థుల కు ఉపయోగపడేలా ఉండాలని ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ క్షితిజ, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రాలు ఇవ్వటం జరిగింది. దామాల సత్యం. కొప్పుల రామారావు. రఘు. రవి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ కలిసిన టి ఎస్ ఎస్ ఏ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం, కొప్పుల రామారావు,రవి , తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి కి వినతి పత్రం

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని పునరుద్ధరించాలి**



**ఖమ్మం : జూన్ 21**

దామల సత్యం టి ఎస్ ఎస్ ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్: ఈరోజు సెక్రటేరి యట్లో మంత్రి డాక్టర్ వివేక్ వెంకట స్వామి ని కలిసి ఖమ్మం జిల్లా అంబేద్కర్ భవనం కొత్తగా నిర్మించాలి అన్ని హంగులతో నిర్మించాలని తెలంగాణ సోషలి స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి సానుకూ లంగా స్పందించి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు రాష్ట్ర అధ్యక్షులు సర్వయ్య ,విద్యార్థి నాయకులు వెంకట్ ,మహేష్ ,సత్యం ,స్వామి తదితరులు పాల్గొన్నారు

# మంచిగా పని చేస్తే ప్రజలు పోలీసు అధికారులను అభిమానిస్తారు

**రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్**





**హైదరాబాద్ :** ప్రజల కోసం పని చేసే పోలీసు అధికారులను వారు ఎప్పుడూ అభిమానిస్తారని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో డిజిపి శనివారం సమావేశమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో గత కొంతకాలంగా డిజిపి సమావేశం అవుతూ వారికి వివిధ అంశాల్లో శిక్షణ అందజేస్తున్నారు. డిజిపి తో పాటు మరికొందరు అధికారులు వారికి వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. దాదాపు 80 శాతం మంది స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు శిక్షణ పూర్తి చేసామని డిజిపి తెలిపారు. సిద్దిపేట ,ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నారాయణపేట ,సూర్యాపేట వంటి జిల్లాల్లోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు అందరికీ ఇప్పటికే శిక్షణ కి పూర్తి చేశామని తెలియజేశారు. ఈ శిక్షణ ద్వారా స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, బాధితులను రక్షిస్తూ పనిచేయాలని డిజిపి అన్నారు. క్రిమినల్ జస్టిస్ సిస్టం ప్రకారం ప్రజలను ఇబ్బంది పెట్టే నిందితులకు శిక్ష పడే విధంగా వ్యవహరించడం కూడా ముఖ్యమని అన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు పనిచేసే తీరును క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకుంటున్నామని దాదాపు పది పోలీస్ స్టేషన్ల పై నూరు శాతం ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారని అన్నారు. రాష్ట్రంలో అన్ని పోలీస్ స్టేషన్లో ప్రజల యొక్క ఆదరణ పొందాలని సూచించారు. పోలీస్ వ్యవస్థలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరు ముఖ్యమైనదని పేర్కొన్నారు. దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న తెలంగాణ పోలీస్ శాఖ లో పనిచేయడం మన అదృష్టమని అది అనుగుణంగా ప్రజల నుంచి ఆదిలాభిమానాలు పొందాలన్నారు. శాంతి భద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం భగవత్ మాట్లాడుతూ అవినీతి ఆరోపణలకు తావియ్యకుండా సక్రమంగా పనిచేయాలని సూచించారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఏఐజి రమణ కుమార్, డీఎస్పీ సత్యనారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వాసవీ క్లబ్ 107ఎ ఆధ్వర్యంలో డాన్ టు డస్క్

**కార్యక్రమాలు , జెడ్ పి ఎస్ ఎస్ లక్ష్మీదేవిపేట.**





**ములుగు ప్రతినిధి జూన్ 21 :**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీదేవి పేటలో ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల రామ కృష్ణ గవర్నర్ ఇల్లందుల కిషోర్ సూచనల మేరకు స్థానిక వాసవీ క్లబ్ రామప్ప 107ఎ. అధ్యక్షులు కటకం శివకుమార్ అధ్యక్షతన లక్ష్మీదేవిపేట పాఠశాలలో డాన్ టు డస్క్ కార్యక్రమా లు నిర్వ హించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా జోన్ చైర్మన్ కొమురవెల్లి సంతోష్, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీరాం రమేష్, బుక్క రమేష్, వెంకటాపూర్ మండలం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కొమురవెల్లి కోటిలింగం హాజరయ్యారు. సభ్యులు బుక్క సతీష్,వేముల కిరణ్,కట్కం సతీష్,కట్కూరి సతీష్,ఇమ్మడి సత్యనారాయణ,కొండ్లె సూర్యప్రకాష్,చిటికేసి చంద్రశేఖర్, కొమురవెల్లి శ్రీనివాస్,కొండ్లె కృష్ణమూర్తి ఉపాధ్యా యులు పాల్గొన్నారు. 70 మంది విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్స్ అంద జేయడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్ యోగా టీచర్ దీప్తి మేడమ్ లను వాసవీ క్లబ్ వారు ఘనం గా సన్మానించారు. జడ్పీ కొమురవెల్లి సంతోష్ సరస్వతీ పథకం గురించి తెలియజేశారు. తర్వాత హరిత హారంలో బాగం గా పాం శాలలో మొక్కలు నాటారు. హాజరైన వాసవీయన్లందరూ పాఠశాల అభివృద్ధికి పలురకాలుగా హామీలు ఇచ్చారు. కార్య క్రమం ఆద్యంతం ఆసక్తిగా ఎంతో ఉత్సాహంగా రసవత్తరంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఉపాధ్యా యులు సలేంద్రం మాట్లాడుతూ వాసవీ క్లబ్ సేవలను కొనియాడారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు

**హార్ట్ ఫుల్ నెస్ సంస్థ, బిజెపి ములుగు శాఖ ఆధ్వర్యంలో.**





**ములుగు ప్రతినిధి జూన్ 21 :**ములుగు జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆంథోనీ స్కూల్లో భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా శాఖ ,హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. హార్ట్ ఫుల్ నెస్ శ్రీ రామచంద్ర మిషన్ సంస్థ శిక్షకురాలు ఒద్నాల మాధవి హాజరై ఈ అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి యోగ సాధన ద్యానం చేయిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగ ధ్యానం ప్రతి ఒక్కరికి నిత్య జీవితంలో అవసరమని,ప్రతిరోజు ఉదయం వేళలా కొంత సమయాన్ని కేటాయిస్తూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలని, యోగ చేయడం వలన పలు రకాల వ్యాధులు రావని, ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. యోగ చేయడం వలన వారి ఆయుష పెరగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్య కరంగా ఉంటారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరై, యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగా మనిషి శరీరానికి ఆరోగ్యాన్ని, మనస్సుకు శాంతిని, ఆధ్యాత్మికంగా ఎదుగుదలకూ మార్గదర్శకం. భారతీయ సంస్కృతిలో యోగా కి ఉన్న ప్రాధాన్యం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చేందుకు ప్రధాని నరేంద్రమోడీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకరావడానికి కృషి చేసినారు అని అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ సంస్థకు సంబంధించిన శిక్షకులు ఒద్నాల శ్రీనివాస్, పడమటి నరేష్,అభ్యాసకులు మాకుల సంతోష్ , కృష్ణ , సంగ రంజిత్ కుమార్, యోగా డే జిల్లా కన్వీనర్ గాదం కుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ఎస్టీ మోర్చా ప్రదాన కార్యదర్శి కొత్త సురేందర్, గుగులోతు స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవింద్రాచారి, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, రవి రెడ్డి , ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శులు రాజ్ కుమార్,పవన్ ,హేమాద్రి,శ్రీహరి, పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, సాధారణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని యోగా ఆసనాలు ప్రదర్శించారు.

# ప్రతీ ఒక్కరూ నిత్య జీవితంలో యోగాకు రోజుకు ఒక్క గంట సమయం కేటాయించాలి : బాలానగర్ సీఐ నర్సింహ రాజు









**సైబరాబాద్ : క్రైమ్ బ్యూరో, జూన్ 21,** ప్రతీ ఒక్కరూ నిత్య జీవితంలో యోగాకు రోజుకు ఒక్క గంట సమయం కేటాయిస్తే ఏలాంటి జబ్బులు దరిచేరవని బాలానగర్ సీఐ నర్సింహ రాజు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలో సాముహిక యోగా కార్యక్రమాన్ని శనివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 82-ఏళ్ల యోగ గురువు బాబురావు హాజరై, పోలీస్ అధికారులచే యోగ ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లడు తూ యోగా ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. నేటి జీవితంలో పోలీస్ వ్యవస్థలో పని చేయుచున్న ఉద్యోగులు ఒత్తిడికి లోనవకుండా ఉండటానికి యోగా ఆరోగ్య ప్రధాయినిగా నిలుస్తుందన్నారు. ఈ యోగా ద్వారా భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపు లభించదని అన్నారు. అందరూ ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగా శిక్షణ ఆచరించి మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్మంలో ఎస్ఐ సరితా రెడ్డి, హాజీ మియా, నర్సింహులు, పిఎస్ఐలు వెంకటేశం, వినోద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తుది శ్వాస విడిచే వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడారు

**అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్**



**అడ్డగుట్ట , జూన్ 21, :** ప్రొఫెసర్ జయశంకర్ సార్ తుది శ్వాస విడిచే వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడారని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరిం చుకొని శనివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై అవగాహన కల్పించిన వ్యక్తి దివంగత జయశంకర్ సర్ కీలకపాత్ర పోషించారని అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు జయశంకర్ సార్ అని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ సీనియర్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్కమధు, మనోహర్, దాసరి శ్రీనివాస్, పొన్నాల రాజు, అమర్, ఎల్లయ్య, నర్సింగ్, శంకర్, దేవయ్య, వెంకటేష్, రమేష్ , అల్లా బక్షీ, మహేందర్, బిక్షపతి, హనుమంతు, జహంగీర్, జానకిరామ్ , విజయ, భాగ్య, మహేశ్వరి, రమా పాల్గొన్నారు

# ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మార్గ దర్శనం చేసిన ధృవతార ఆచార్య జయశంకర్ సార్

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




**కూకట్పల్లి, జూన్ 21, :** ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మార్గ దర్శనం చేసిన ధృవతార ఆచార్య జయశంకర్ సార్ అని ఆయన చూపిన మార్గం, ఉద్యమ పాఠాలు, చైతన్యం యావత్తు తెలంగాణ సమాజం గుండెల్లో చిరస్మరణీయమని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంత కర్త, స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ లోని ఆంజనేయ నగర్ చౌరస్తాలో బీసీ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు భాశెట్టి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ చీకట్లు కమ్మిన తెలంగాణాలో ప్రత్యేక ఉద్యమాన్ని ప్రజ్వలింప చేసిన జ్వాల. ఆసమానతల సమాఖ్య రాష్టం నుంచి తెలంగాణకు న్యాయం కోసం కొట్లాడిన గొంతు. ఐదు దశాబ్దాలుగా. సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి అని అన్నారు. తెలంగాణ కోసం రాజకీయ పక్రియ అనివార్యమని ప్రగాడంగా విశ్వసించారు. కానీ దాని ద్వారానే ప్రత్యేక తెలంగాణ సాధ్యం కాదని జీవితమంతా బోధించారు. తెలం గాణ భావజాలాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసారు. ' మా వనరులు మాకున్నా యి. మా వనరులపై మాకు అధి కారం కావాలి. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలి. మా తెలంగాణ మాగ్గావాలి ' అంటూ పోరాటం, అవగాహనా, రాజకీయ పక్రియ .. ఈ మూడు ఏకకాలంలో జరగాలని,ఆ దిశగా నిత్యం తెలం గాణ ప్రజల్లో చైతన్య దివిటీని వెలిగించారు అని అన్నారు. ఈ కార్య క్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తెలంగాణ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ తూము వినయ్ కుమార్, టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు సప్పిడి భాస్కర్,బిసి ఐక్యవేదిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

న్యూస్-9 తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రైతులందరికీ రైతుబంధు డబ్బులు ఇవ్వాలి..
## రైతు మహాధర్నాలో బీఆర్ఎస్ నాయకులు



**పటాన్ చెరు, జూన్ 21 :** రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రైతుబంధు డబ్బులు ఇవ్వాలని జిన్నారంలో రైతు మహాధర్నా నిర్వహిస్తున్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన జిన్నారంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు మహా ధర్నా చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు అంబెడ్కర్ సర్కిల్ వద్ద రైతులు మహాధర్నా నిర్వహిస్తున్నారు.పటాన్ చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం, అమీన్పూర్, పటాన్చెరు జిన్నారం రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు డబ్బులు ఇవ్వడం లేదని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు అన్నారు. రైతులందరికీ రైతు భరోసా డబ్బులు ఇచ్చేవరకు పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాగా పటాన్ చెరు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు భారీ సంఖ్యలో మహాధర్నాకు చేరుకున్నారు.ఈ మహాధర్నాలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం గౌడ్, బాల్ రెడ్డి, సోమిరెడ్డి,ఐలాపూర్ మాణిక్ యాదవ్‌తోపాటు రైతులు పాల్గొన్నారు. మహాధర్నాకు రాష్ట్ర మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుతోపాటు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరుకానున్నారు.

## టౌన్ ప్లానింగ్ లో ప్రక్షాళన షురూ - 27 మందిపై బదిలీ వేటు



**హైదరాబాద్** బల్దియా పరిధిలోని టౌన్ ప్లానింగ్ శాఖలో శుభ్రపరిచే చర్యలకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ శ్రీకారం చుట్టారు. అధికారులపై వస్తున్న అవినీతి ఆరోపణలు, కొందరిపై ఏసీబీ వలలో చిక్కిన ఘటనల నేపథ్యంలో శనివారం మొత్తం 27 మంది అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పుల్లో 13 మంది అసిస్టెంట్ సిటీ ప్లానర్లు , 14 మంది సెక్షన్ ఆఫీసర్లు ఉన్నారు. కొన్ని చోట్ల ప్రమోషన్లు కూడా ఇచ్చారు. పని తీరును దృష్టిలో పెట్టుకొని తీసుకున్న ఈ నిర్ణయం టౌన్ ప్లానింగ్‌లో పారదర్శకతకు బాటలు వేస్తుందని భావిస్తున్నారు.కీలక బదిలీలు ఇలా: కృష్ణమూర్తి (మెహదీపట్నం) ? ఉప్పల్ పావని (కార్వాన్) ? సికింద్రాబాద్ సుధాకర్ చంద్రయాన్ గుట్ట లాలప్ప (తాండూర్) ? శేరిలింగంపల్లి జోన్ జీషన్, కూకట్‌పల్లి భానుచందర్ (చంద్రయాన్ గుట్ట) ? సంతోష్‌నగర్ మంజుల సింగ్ (గోషామహల్) ? కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్వామి (సంతోష్‌నగర్) ? మెహదీపట్నం సెక్షన్ ఆఫీసర్ల మార్పులు: రమేష్ కుత్బుల్లాపూర్ నుండి చందానగర్ అగ్బర్ అహ్మద్ హయత్‌నగర్ నుండి శేరిలింగంపల్లి సురేష్ కుమార్ ఉప్పల్ నుండి జూబ్లీ హిల్స్ మహేందర్ ఫలక్నుమా నుండి ఘోషామహల్ తుల్జాసింగ్ ? గాజులరామారం నుండి ఉప్పల్ బి వి ప్రకాష్ ? కార్వాన్ నుండి మెహదీపట్నం ముకేష్ సింగ్ ? చార్మినార్ నుండి గాజుల రామారం ఈ బదిలీలతో పాటు ఖాళీల భర్తీ, పనితీరు ఆధారంగా ప్రమోషన్లను బల్దియా చేపట్టింది. ప్రజావాణిలో అధిక ఫిర్యాదులు టౌన్ ప్లానింగ్ విభాగంపై రావడంతో, ఇకపై ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కారమవుతాయన్న ఆశలు వ్యక్తమవుతున్నాయి. కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులందరికీ వ్యక్తిగతంగా బదిలీ ఉత్తర్వులు అందజేశారు. ఈ చర్యలు టౌన్ ప్లానింగ్ శాఖపై ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు కీలకమవుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు

## పేదల సొంతింటి కల సాకారం చేస్తాం : అంకతి సత్యం



**నిడమనూరు, జూన్ 21 :** పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వ సాకారం చేస్తుందని నల్లగొండ జిల్లా నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. శనివారం మండలంలోని బంకాపురం, వెనిగండ్ల, వెంగన్నగూడెం, గుంటుగూడెం, ముప్పారం, సోమోరిగూడెం గ్రామాల్లో ఎంపీడీఓ గుర్రం వెంకటేశంతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుం దన్నారు.ప్రభుత్వ సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఇందిరమ్మ పక్కా ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్, ఉన్నం సత్యనారాయణ, ఉన్నం పెద్ద వెంకటేశ్వర్లు, లింగయ్య, చరక శ్రీను, మాజీ ఉప సర్పంచ్ నాగరాజు, కొండారు చంద్రశేఖర్ పాల్గొన్నారు

## యోగా ద్వారా శారీరక, మానసిక ప్రశాంతత :
## ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే




**ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ :** ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శారీరక , మానసిక ప్రశాంతత పొందవచ్చని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యోగాలో పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా, ధ్యానం ద్వారా శరీరాన్ని, మనసును ఏకం చేసి ఒత్తిడి, ఆందోళనలను తొలగిస్తుందని తెలిపారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామాగా యోగా నిలుస్తుందని ప్రతి ఒక్కరూ ప్రతి రోజు తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా మార్చుకోవాలని, ఆరోగ్య సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అన్నారు.విధి నిర్వహణలో ఉండే అధికారులు, ఉద్యోగులు పని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రతి రోజు యోగాసనాలు ఆచరించాలని పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని హఠయోగా ఆశ్రమ గురువు శంకరాచారి ఆధ్వర్యంలో శనివారం యోగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అనంతరం ఆయన యోగాపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావు, జిల్లా అధికారులు, ఉద్యోగులతో కలిసి హాజరై యోగాసనాలు సాధన చేశారు. అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండు రోజులైనా జైల్లో పెట్టాలని
## రాజకీయ దురుద్దేశంతోనే కౌశిక్ రెడ్డి అరెస్ట్: మధుసూధనా చారి



**హైదరాబాద్:** ప్రజల తరపున ప్రశ్నిస్తున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని రాజకీయ దురుద్దేశంతోనే అరెస్టు చేశారని మండలిలో బీఆర్ఎస్ పార్టీ పక్ష నేత మధుసూధనా చారి విమర్శించారు. కౌశిక్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే ఆయనపై ఎన్నో అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే శని, ఆదివారాలు కోర్టుకు సెలువు రోజులని చూసి కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసిందన్నారు. రెండు రోజులైనా జైల్లో పెట్టాలని కుట్ర చేశారని విమర్శించారు. అక్రమ కేసులను న్యాయ పోరాటం ద్వారా ఎదుర్కొంటామని చెప్పారు.కోర్టుల్లో వరస ఎదురు దెబ్బలు తగిలినా నవ్విపోదురు గాక నాకేమిటీ సిగ్గు అనే రీతిలో ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. హామీల అమలు చేతకాక అక్రమ అరెస్టులకు దిగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కృష్ణుడు కూడా శిశు పాలుడి వంద తప్పులను భరించారని, వరసగా తప్పులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పనిసరిగా ప్రజల చేతిలో శిక్ష తప్పదన్నారు. కౌశిక్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు

## కౌశిక్ రెడ్డి కేసు సీపీని కలిసిన గులాబీ నేతలు



**వరంగల్, జూన్ 21:** గ్రానైట్ క్వారీ వ్యాపారిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన కేసులో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని సుబేదారి పోలీసులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేసి వరంగల్‌కు తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యేపై సెక్షన్ 308(2), (4), 352 కింద కేసు నమోదు అయ్యింది. దీంతో కౌశిక్ రెడ్డి కేసుకు సంబంధించి బీఆర్ఎస్ నేతలు వరంగల్ చేరుకుని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌ను కలిశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, లీగల్ టీమ్.. సీపీని కలిశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై నమోదైన కేసు సెక్షన్లను మార్చాలని ఈ సందర్భంగా గులాబీ నేతలు కోరారు. లీగల్ అడ్వైజర్లతో మాట్లాడి చెప్తానని సీపీ సమాధానం ఇచ్చారు. దీంతో బీఆర్ఎస్ నేతలు తిరిగి వెళ్లిపోయారు.అయితే సీపీ దాటవేత ధోరణిలో మాట్లాడుతున్నారని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కౌశిక్ రెడ్డికి బెయిల్ రాకుండా కుట్రలు చేసి జైలుకు పంపాలని చూస్తున్నారు మీడియాతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఒత్తిడి వల్లే కౌశిక్ రెడ్డిపై నాన్ బెయిలేబుల్ కేసు పెట్టారని ఆరోపించారు. ప్రజల కోసం ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలపై కావాలనే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందన్నారు. రేవంత్ పాలన అట్టర్ ప్లాప్ అని.. దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. లోకల్ బాడీ ఎన్నికల కోసమే నేతలను అరెస్ట్ చేశారన్నారు. తప్పుడు కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మంత్రుల్లో కో ఆర్డినేషన్ లేదన్నారు. రాహుల్ మాట రేవంత్ వినే పరిస్థితి లేదని... రేవంత్ మాట రాహుల్ గాంధీ వినే పరిస్థితి లేదని ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యలు చేశారు.కాగా అంతకు ముందు సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో ఉన్న కౌశిక్ రెడ్డిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రశ్నించారు. ఎర్రబెల్లితో పాటు కౌశిక్ రెడ్డి భార్య శాలిని రెడ్డి, కౌశిక్ సోదరుడు ప్రతీక్ రెడ్డి కూడా ఎమ్మెల్యేను కలిశారు. మరి కాసేపట్లోనే వైద్య పరీక్షల కోసం కౌశిక్‌ను ఎంజీఎంకు తరలించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. అనంతరం ఎమ్మెల్యేను కోర్టులో హాజరు పరచనున్నారు పోలీసులు.

## రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల ఆహ్వానం : సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్



**గోదావరిఖని, జూన్ 21 :** దేశంలోనే ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక ప్రతిబంధకాలను తొలగించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనతో సింగరేణి కాలరీస్ రూపొందించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ పేర్కొన్నారు.ఇటీవల విడుదలై సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించేందుకు ఈ నెల 23వ తేదీ నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సీఎండీ ఎన్ బలరామ్ వెల్లడించారు. సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణులైన సింగరేణి కార్మికుల పిల్లలకు కూడా రూ.లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించనున్నట్లు వెల్లడించారు.సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం మంచి ఫలితాన్ని ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ఈ ఏడాది కూడా మరింత మందికి ప్రోత్సాహం అందించేందుకు దీన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. గత ఏడాది 140 మంది ప్రిలిమ్స్ పాసైన వారికి సాయం అందించగా.. 20 మంది మెయిన్స్‌లోనూ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని, ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి మరో లక్ష రూపాయల సాయం కూడా అందించామని, వారిలో ఏడుగురు సివిల్స్ లో సత్తా చాటారని వివరించారు.

## ప్రజలను చైతన్యవంతం చేసిన దార్శనికుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ :
## మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్



**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 21 :** స్వరాష్ట్ర స్వప్నికుడు, స్వతంత్ర తెలంగాణను ఆకాంక్షించి కడవరకు ఉద్యమ వ్యూహరచన చేసి ప్రజలను చైతన్యవంతం చేసిన దార్శనికుడు, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ అన్నారు. జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్‌సార్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ చేసిన నిరంతర కృషి, ధృఢ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరిచిపోదన్నారు. తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి జయశంకర్ సార్ అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టి జగపతి, బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ మామిళ్ల అంజనేయులు కో కన్వీనర్ గడ్డమీది కృష్ణాగౌడ్, లింగారెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీనివాస్, కిషోర్, జయరాజ్, కిషోర్, మల్లేశం, నాయకులు సాధిక్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర మాటలకు చిరునామా రేవంత్ రెడ్డి మండిపడ్డ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్




**ఎ హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలకు చిరునామామా మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతలపై నరనరాన విషం నింపుకుని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు.మోదీని నొప్పించకుండా.. చంద్రబాబును మెప్పించాలి అనే ధోరణితో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. మిడిమిడి జ్ఞానంతో మిడతలా ఎగిసిపడుతున్నాడు. తెలంగాణకు శాపంగా మారాడు రేవంత్ రెడ్డి. తెలంగాణ ప్రజల గురించి రేవంత్ రెడ్డికి పట్టదా..? చంద్రబాబుకు రేవంత్ రుణపడి ఉండాలి తప్పు లేదు. కొడంగల్‌లోనో, నీ ఫార్మ్ హౌజ్‌లో చంద్రబాబు గుడి కట్టుకో తప్పులేదు. చంద్రబాబు గురించి గోదావరి ,కృష్ణా జలాలను ఫణంగా పెడితే మాత్రం రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెడుదాం జాగ్రత్త అని దాసోజు శ్రవణ్ హెచ్చరించారు.బుద్ధి జ్ఞానం లేకే రేవంత్ రెడ్డి కేసీఆర్‌కు నీళ్ల పట్ల చిత్తశుద్ధి లేదంటున్నాడు. కేసీఆర్‌కు నీళ్లపై శ్రద్ధ లేకుంటే తెలంగాణ ఇంత సస్య శ్యామలం అయ్యేదా..? కేసీఆర్ హయంలో తెలంగాణలోని 86 శాతం సాగు యోగ్యమైన భూమిగా మారింది. రేవంత్ హయంలో 2 శాతం తగ్గింది. కేసీఆర్ గోదావరి జలాలను వాడుకుని తెలంగాణను సస్యశ్యామలం చేశాక రాయలసీమకు నీళ్లివ్వాలి అన్నాడు. ఇందులో తప్పు ఏం ఉంది..? అపెక్స్ కౌన్సిల్‌లో కేసీఆర్ చేసిన వాదనలు రేవంత్ రెడ్డి తప్పుగా ప్రచారం చేస్తున్నారు. ఎజెండా నెంబర్ 5ను ఉద్దేశపూర్వకంగా రేవంత్ విస్మరించి ఎజెండా 1 గురించి మాట్లాడుతున్నారు. తెలంగాణ అనుమతి లేకుండా ఏపీలో గోదావరి ప్రాజెక్టులకి అంగీకరించమని కేసీఆర్ స్పష్టం చేశారు. 2020 అక్టోబర్ 2న అప్పటి జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర షెకావత్ కు రాసిన లేఖలో సముద్రం లో కలుస్తున్న 3 వేల టీఎంసీ ల్లో 1950 టీఎంసీలు తెలంగాణ కు కేటాయించాలని కేసీఆర్ కోరారు. గోదావరి లో హక్కుగా ఉన్న 968 టీఎంసీలకు తోడు 1950 టీఎంసీలు కావాలని అంటే దాదాపు 3 వేల టీఎంసీలు కావాలని కోరారు. వెయ్యి టీఎంసీలు చాలు అంటున్న రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి కాదా..? నీ తాత జాగీరా రేవంత్ రెడ్డి వెయ్యి టీఎంసీలు చాలు అనడానికి. చంద్రబాబును అడుక్కుంటావా..? ఫైనల్ అగ్రిమెంట్ కాదు. ఇది రేవంత్‌కు కూడా తెలుసు. సెక్షన్ 3 ప్రకారం కృష్ణా ట్రిబ్యునల్‌లో వాదన జరగాలని 32 సార్లు లేఖలు రాసి కేసీఆర్ చివరకు విజయం సాధించారు అని శ్రవణ్ గుర్తు చేశారు.బాడీ షేమింగ్ గురించి సీఎం హోదాలో ఉండి మాట్లాడొచ్చా..? వేరే దేశంలో అయితే కేసు పెట్టేవారు. హరీష్ రావు పొడుగ్గా ఉంటే నీకు వచ్చిన నష్టం ఏమిటి..? నువ్వు పొట్టిగా ఉండి సీఎం కాలేదా..? దమ్ముంటే రేవంత్ రెడ్డి హరీష్ రావుతో చర్చకు రావాలి. హరీష్ రావు ఒక్కరే చర్చకు వస్తారు. మేము ఒప్పిస్తాం. రేవంత్ రెడ్డి ఎంతమందినైనా చర్చకు తీసుకురా..? షేమింగ్ గురించి సీఎంఎవరికెంత జ్ఞానం ఉందో తేల్చేద్దాం. ఏ విషయం తెలియని రేవంత్ రెడ్డి ఇకనైనా తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. 18 నెలల్లో రేవంత్ రెడ్డి ఏదైనా మంచి పని చేశారని నిరూపిస్తే నేను గుండు కొట్టించుకుంటా. అందాల పోటీలతో రాష్ట్రాన్ని అభాసు పాలు చేశాడు అని దాసోజు శ్రవణ్ ధ్వజమెత్తారు.

## యోగా చేయండి.. ప్రశాంతమైన జీవనం పొందండి : ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**జవహర్‌నగర్, జూన్ 21:** మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామాగా యోగా నిలుస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగా చేయండి ప్రశాంతవంతమైన జీవనాన్ని పొందాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి పిలుపునిచ్చారు. జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ సాయిభవాని ఫంక్షన్‌హాల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని హఠయోగా ఆశ్రమ గురువు శంకరాచారి ఆధ్వర్యంలో శనివారం యోగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లారెడ్డి, వజ్రేష్‌యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో అశాంతి, అస్థిరత పెరుగుతుందని, దీనికి విరుగుడుగా యోగాతోనే శాంతి సిద్ధిస్తుందని అన్నారు. ఆధునిక కాలంలో ఉరుకుల పరుగు జీవనంతో మానవుడు ఆరోగ్యం గురించి పట్టించుకొనే తీరికే లేకుండా పోతుందని, వయసుతో సంబంధం లేకుండా ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. అలవాట్ల తోపాటు యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు.భవిష్యత్ తరాలకు డబ్బులను అందిచమే కాదు.. జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, జవహర్‌నగర్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, డీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్, రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ గణేష్ చారి, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, హఠయోగా ఆశ్రమ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## విహారయాత్రలకు ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ :** ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా విహార యాత్రలకు కల్పిస్తున్న బస్ సౌకర్యాలను ( సద్వినియోగ చేసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కె.వి రాజశేఖర్( తెలిపారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో బాలాజీ భీమ్ విహారయాత్రను ఈనెల 27న ప్రారంభి స్తున్నామని ఆయన వివరించారు. ఆసిఫాబాద్ నుండి ఉదయం 8 గంటలకు ప్రారంభమై 9 గంటలకు రెబ్బెన మండలంలోని గంగాపూర్ బాలాజీ వెంకటేశ్వర స్వామి దర్శనం, వాగులో పుణ్యస్నానం అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు కెరమేరి మండలంలోని జోడేఘాట్ బయలుదేరి సాయంత్రం ఏడు గంటలకు ఆసిఫాబాద్ కు చేరుకుంటుందని వివరించారు. ఈ ప్రయాణం మొత్తం 170 కిలోమీటర్లు ఉంటుందని, పెద్దలకు రూ. 280, పిల్లలకు రూ.140 లు టిక్కెట్ ధర నిర్ణయించినట్లు తెలిపారు. టికెట్లను బస్సులోనే అందజేస్తారని, ఆసక్తి గలవారు ఈ నెల 27వ తేదీన ఉదయం 7.45 నిమిషాలకు ఆసిఫాబాద్ బస్ స్టేషన్ లో రిపోర్ట్ చేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 6300489162, 9959226006 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## భారత్ ప్రపంచానికి అందించిన గొప్ప వరం.. యోగా



**జగిత్యాల, జూన్ 21 :** భారతదేశం ప్రపంచ మానవాళికి అందించిన గొప్ప వరం యోగ అని ప్రముఖ వైద్యులు, ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాత్ని శంకర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను వాల్మీకి ఆవాసం సేవా భారతీ ఆధ్వర్యంలో స్థానిక గీత విద్యాలయం మైదానంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రపంచవ్యాప్తంగా సుమారు 180 దేశాలలో యోగ కార్యక్రమాలు జరుగుతున్నా యన్నారు.యోగ సాధన వల్ల శారీరక, మానసిక ఒత్తిడి దూరమై మనిషి ఆరోగ్యకరంగా జీవించగలుగుతారని తెలిపారు. యోగ సాధనలో శ్వాసను నియంత్రించడం ద్వారా మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల సంఖ్య రోజుకు పెరుగుతుందని దీనికి యోగ ద్వారా చక్కటి పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రపంచ మానవాళికి భారతదేశం అందించిన గొప్ప ఆరోగ్య కరదీపిక యోగ అని అన్నారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగను భాగస్వామి గా చేసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు డాక్టర్ గుండేటి ధనుంజయ, గడ్డం పూర్ణిమ, ఆవాస కమిటీ సభ్యులు ఎన్నమనేని అశోకరావు, బెజ్జంకి సంపూర్ణాచారి, తుంగూరి సురేష్, మల్లేశం, బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, నాయకులు దివాకర్, రాగిళ్ల సత్యనారాయణ, శంకర్, గాధాసు రాజేందర్ పాల్గొన్నారు.

## మహిళ సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం..

## కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతిప్రసాద్




**కోరుట్ల, జూన్ 21:** మహిళా సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని, ఫుడ్ పేస్టివల్ ద్వారా మహిళ సంఘాల సభ్యులు తమ ఉత్పత్తులు విక్రయించి ఆదాయాన్ని పొందుతారని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ అన్నారు. పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మెప్మా అధ్వర్యంలో వీది ఆహర ఉత్సవం పేరుతో ఫుడ్ పెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారుఈమేరకు మహిళ సంఘాల సభ్యురాళ్లు తయారు చేసిన వివిధ వంటకాలు, ఆహర పదార్థాలను ప్రదర్శించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహిళ సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో మెప్మా టీఎంసీ శ్రీరామ్ గౌడ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీరు మహేష వార్డు ఆఫీసర్ మహమూద్, మహిళ సంఘాల సభ్యురాళ్లు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలి.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, జూన్21:** జిల్లాలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. కలెక్టరేట్‌లో విద్యుత్ శాఖ అధికారులతో శనివారం కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.7 సబ్ డివిజన్ పరిధిలో అవసరమైన మేర విద్యుత్ పోల్స్?? అందుబాటులో పెట్టుకోవాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా లూజ్ వైర్లను టైట్ చేయాలన్నారుజిల్లాలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. కలెక్టరేట్‌లో విద్యుత్ శాఖ అధికారులతో శనివారం కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.. జిల్లాలోని ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని, సోలార్ పవర్ ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో విద్యుత్ శాఖ పెద్దపల్లి ఎస్ఈ కంకటి మాధవ రావు, డీఈలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టు అక్రమం.. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్



**హుజూరాబాద్ టౌన్, జూన్ 21 :** హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టును బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు వారు శనివారం సందేశాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు అక్రమమని చెప్పారు. కౌశిక్ రెడ్డిపై కక్షపూరితంగా కేసులు పెడుతున్నారని, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని నిత్యం ప్రశ్నిస్తున్నారనే తప్పుడు కేసులు బనాయిస్తోందని పేర్కొన్నారు. గత 18 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలు, 420 హామీలను మరిచిందని, పరిపాలన చేతకాక బీరెస్ నాయకులపై కేసులు పెడుతున్నారని వాపోయారు.రాష్ట్రంలో అభివృద్ధి లేదని ప్రశ్నించినందుకే కేసులు పెడుతున్నారని, రానున్న రోజుల్లో ప్రజలంతా చైతన్యవంతమై కాంగ్రెస్ ను భూ స్తాపితం చేస్తారని మండిపడ్డారు. కేసులు పెట్టినా.. అరెస్టులు చేసినా.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన హెచ్చరించారు.

## 17 ఏళ్ల కొడుకు పెళ్లి కోసం పిల్లను చూసి.. ఆమెనే పెళ్లి చేసుకున్న యూపీ వ్యక్తి



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ జిల్లాలో 55 ఏళ్ల వ్యక్తి.. తనకు కాబోయే కోడల్ని పెళ్లి చేసుకున్నాడు. వాస్తవానికి తన 17 ఏళ్ల కుమారుడికి వధువును మాట్లాడటానికి వెళ్లి ఆ అమ్మాయితో రిలేషన్ పెంచుకున్నాడతను. ఈ షాకింగ్ ఘటనకు చెందిన విషయాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. యూపీలోని బన్స్‌నాగలి గ్రామంలో ఇటీవల ఈ ఘటన జరిగింది.షకీల్ అనే వ్యక్తికి ఆరుగురు పిల్లలు. ముగ్గురు పిల్లలకు తాతయ్య కూడా. అయితే 22 ఏళ్ల అమ్మాయితో ఇటీవల తరుచూ మాట్లాడడం మొదలుపెట్టాడు. కూతురుకు పెళ్లి చేసే క్రమంలో ఆయేషా అనే అమ్మాయితో పరిచయం ఏర్పడినట్లు షకీల్ భార్య షబానా తెలిపింది. షకీల్‌ను ప్రశ్నించగా, తన కుమారుడి పెళ్లి కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పాడు. అయితే కుమారుడు అమన్ వయసు, అమ్మాయి వయసు తేడా ఎక్కువ ఉన్న దృష్ట్యా.. ఆ పెళ్లి వద్దు అని షబానా కుటుంబం వాదించింది. కానీ బలవంతంగా ఆ పెళ్లి చేసేందుకు షకీల్ వత్తిడి చేశాడు. తండ్రి ప్రవర్తన పట్ల చికాగు చెందిన కుమారుడు.. షకీల్ ఫోన్‌ను చెక్ చేశాడు. అభ్యంతరకరమైన కాంటెంట్ ఉన్న నేపథ్యంలో కుమారుడు ఆ పెళ్లికి నిరాకరించాడు సీన్ కట్ చేస్తే, ఓ పనిమీద గతవారం ఢిల్లీకి వెళ్లాడు షకీల్. కుమారుడి కోసం చూసిన అమ్మాయినే పెండ్లి చేసుకున్నట్లు అతను తన కుటుంబసభ్యులకు ఫోన్ చేసి చెప్పాడు. ఆ అమ్మాయి తనకు కోడలుగా వస్తుందనుకున్నాను, కానీ తన భర్తకు భార్య అవుతుందని అనుకోలేదని షబానా చెప్పింది. ఈ ఘటన పట్ల ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు చెప్పారు. ఎవరైనా ఫిర్యాదు ఇచ్చేందుకు ముందుకు వస్తే చర్యలు తీసుకుంటామని బోటా స్టేషన్ హౌజ్ ఆఫీసర్ అమర్ సింగ్ రాథోడ్ తెలిపారు.

## ఇరాన్ డ్రోన్ యూనిట్ కమాండర్‌ను హతమార్చాం : ఐడీఎఫ్



**ఇజ్రాయెల్-ఇరాన్** మధ్య యుద్ధం తొమ్మిదో రోజుకు చేరింది. టెహ్రాన్‌లోని అణు కేంద్రాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దళాలు దాడులు కొనసాగిస్తున్నాయి. ఇజ్రాయెల్ జరుపుతున్న ఈ దాడుల్లో ఇరాన్‌వైపు భారీ నష్టం వాటిల్లుతున్నట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో ఇప్పటికే ఇరాన్‌కు చెందిన పలువురు కీలక కమాండర్లు మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ వైమానిక దళండ్రోన్ యూనిట్ కమాండర్ అమీన్ జుడి?ని హతమార్చినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. ఇటీవలే టెల్ అవీవ్‌పై ఇరాన్ చేసిన డ్రోన్ దాడుల వెనుక అతని హస్తం ఉన్నట్లు పేర్కొంది. ఇరాన్‌లోని అహ్వాజ్ ప్రాంతం నుంచి ఇజ్రాయెల్ భూభాగం వైపు వందలాది డ్రోన్ దాడులకు అతడు ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపింది.మరోవైపు ఇరాన్‌లోని కీలక అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. ఇరాన్‌లోని కీలక అణు కేంద్రానికి నిలయమైన ఇస్ఫహాన్నగరంపై ఇజ్రాయెల్ దళాలు దాడులు జరిపినట్లు ఇరాన్ తాజాగా పేర్కొంది. అయితే, ఈ దాడిలో ఎలాంటి ప్రమాదకర వాయువులు లీక్ అవ్వలేదని తెలిపింది. అక్కడ అణ్వాయుధాల తయారీకి అవసరమయ్యే పరికరాలు, ప్రాజెక్టులు ఉన్నట్లు వెల్లడించింది. ఇజ్రాయెల్ దాడులతో ఇస్ఫహాన్ నగరం పేలుళ్లతో దద్దరిల్లినట్లు తెలిపింది. మరోవైపు ఖొండాబ్ అణు పరిశోధనా రియాక్టర్ సమీపంలోని ప్రాంతంపై కూడా ఇజ్రాయెల్ దాడులు జరిపినట్లు పేర్కొంది.

## ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు.. నేపాల్, శ్రీలంక దేశాల పౌరులకు భారత్ సహాయం.



**ఇరాన్** పశ్చిమాసియాలోని ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఇరుదేశాలు క్షిపణి దాడులకు పాల్పడుతున్నాయి. త్వరలోనే ఈ యుద్ధంలోకి అమెరికా కూడా ప్రవేశించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను తిరిగి వెనక్కి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వ 'ఆపరేషన్ సింధు' ను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో మూసి ఉన్న తన గగనతలాన్ని ఇరాన్ భారతీయుల కోసం తెరిచింది.మూడు విమానాల ద్వారా భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు కేంద్రం ప్రణాళికలు రచించింది. ఇప్పటికే చాలా మంది శుక్రవారం అర్ధరాత్రి, శనివారం తెల్లవారుఝామున ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు. కాగా, ఇరాన్‌లో ఉన్న తమ పౌరులను కూడా వెనక్కి తీసుకొచ్చేందుకు సహకరించాల్సిందిగా సింధు'ను నేపాల్ శ్రీలంక ప్రభుత్వాలు భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించాయి. దీంతో ఆయా దేశాల పౌరులను కూడా ఇరాన్ నుంచి తీసుకొచ్చారు. కాగా, భారత్‌కు చెందిన విద్యార్థులు, యాత్రికులు, భక్తులు ఇరాన్‌లో ఉన్నారు. వారిని కేంద్ర ప్రభుత్వం క్షేమంగా వెనక్కి రప్పించింది.ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయులను క్షేమంగా వెనక్కి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం బుధవారం 'ఆపరేషన్ సింధు'ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. భారతీయులను తాము స్వంత మనుషులుగా భావిస్తామని, అందుకే వారి కోసం గగన తలాన్ని తెరిచామని 'ఆపరేషన్ సింధు'ను పర్యవేక్షిస్తున్న ఇరాన్ దౌత్యవేత్త జావద్ హుస్సేనీ తెలిపారు

## లంచం ఇస్తేనే ఇళ్ల మంజూరు.. హౌసింగ్ శాఖలో పైసలతోనే పని

### మంత్రి పీఎస్?తో ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ వ్యాఖ్యలు



**బెంగళూరు:** హౌసింగ్‌శాఖలో ఇల్లు కేటాయించాలంటే లంచం ఇవ్వాల్సి వస్తోందని కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే, ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు బీఆర్ పాటిల్‌గృహనిర్మాణశాఖ మంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్ వ్యక్తిగత కార్యదర్శి సర్ఫరాజ్‌ఖాన్‌తో మాట్లాడిన ఆడియో వైరల్ అయ్యింది. రాష్ట్రరాజకీయాల్లో ఈ ఆడియో కుదిపేస్తోంది. మంత్రి పీఎసకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ ఇళ్లమంజూరు విషయంలో మాట్లాడుతూ ఆళంద నియోజకవర్గంలో ఇళ్ల కేటాయింపులకు లంచం తీసుకున్నారని, అఫ్జల్‌పుర నియోజకవర్గంలోనూ లంచం తీసుకుని ఇళ్లు కేటాయించారని పేర్కొన్నారు.సదరు ఆడియో వైరల్ కాగా ప్రతిపక్షనాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గృహ నిర్మాణశాఖ మంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ పాటిల్ ఆరోపణలు చేయగా పీఎస్ బదులివ్వలేదంటే లంచాన్ని అంగీకరించినట్లే అని వ్యాఖ్యానిస్తున్నారు. కాగా సర్ఫరాజ్‌ఖాన్ శుక్రవారం వివరణ ఇచ్చారు.ప్రజాప్రతినిధి అనే కారణానికి నేను మాట్లాడానని, కానీ ఆడియో వైరల్ చేయడం సరికాదన్నారు. ఆడియోలోనూ స్పష్టంగా లంచం తీసుకున్నవారు ఎవరో తెలిపితే జైలుకు పంపుతామని తెలిపానన్నారు. నాది ఐఫోన్ అని, ఇందులో రికార్డింగ్ చేసుకునే అవకాశం ఉండదన్నారు. ఆయనే రికార్డ్ చేసి లీక్ చేసి ఉండవచ్చునన్నారు. ప్రభుత్వంపై సొంతపార్టీకి చెందిన ఎమ్మెల్యే ఆరోపణలు ముఖ్యమంత్రితోపాటు మంత్రులందరికీ సంకటం తెచ్చిపెట్టింది.నోరు తెరిస్తే... ప్రభుత్వమే గడగడ..నా దగ్గర ఉన్న సమాచారం అంతా బహిర్గతం చేస్తే ప్రభుత్వమే గడగడలాడనుందని ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ వ్యాఖ్యల ఆడియో శుక్రవారం వైరల్ అయ్యింది. ఆళంద నియోజకవర్గంలో నేను సిఫారసు చేసిన వారికి ఇళ్లు మంజూరు చేయలేదని, కానీ సర్పంచ్‌వంటి సిఫారసు చేసినా వచ్చాయన్నారు.వివాదాలకు కేంద్రంగా బీఆర్ పాటిల్.కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ ఏదో ఒక వివాదంలో సంచలనంగా మారుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగైదు నెలల్లోనే కొందరు మంత్రులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీనియర్‌లు అనే గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారని మాట్లాడారు. ఆ తర్వాత అభివృద్ధికి గ్రాంట్లు విడుదల కావడం లేదని, పలువురు ఎమ్మెల్యేలతో కలసి ముఖ్యమంత్రికి నేరుగా లేఖ రాశారు.ఇదే సందర్భంలోనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. దీంతో సీఎం బుజ్జగించారు. సీఎం రాజకీయ వ్యవహారాల కార్యదర్శిగా నియమించారు. కొన్ని నెలలకే సదరు రాజకీయ వ్యవహారాల కార్యదర్శి హోదాకు రాజీనామా చేశారు. దీంతో ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడిగా నియమించారు. తాజాగా ఆడియో వివాదం వైరల్ కావడం పార్టీలో కలకలం రేపుతోంది.

## వరుసగా 51 పుష్ అప్స్. జనాలను సర్‌ప్రైజ్ చేసిన తమిళనాడు గవర్నర్



**తమిళనాడు:** పుష్ అప్స్.. పట్టుమని పది చేయడానికే జనాలకు ముచ్చెమటలు పడుతుంటాయి. కానీ వరుసగా 50కి పైగా పుష్ అప్స్ చేయాలంటే మాత్రం వణుకు తప్పదు. కానీ ఈ ఫీట్‌ను తమిళనాడు గవర్నర్ సునాయాసంగా పూర్తి చేశారు. 73 ఏళ్ల వయసులో పుష్ అప్స్ చేసి వయసు తనకు అసలు అడ్డంకే కాదని నిరూపించారు. ఈ ఉదంతం ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది.శనివారం మధురైలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్ రవి పాల్గొన్నారు. ఈ వేడుకలకు 10 వేల పైచిలుకు మంది విద్యార్థులు కూడా హాజరయ్యారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా గవర్నర్ అత్యంత కచ్చితత్వంతో ఆసనాలు వేశారు. మాజీ ఐపీఎస్ అయిన ఆయన యువతతో పోటీ పడుతూ యోగాసనాలు వేశారు. ఆ తరువాత జనాలు ఎవరూ ఊహించని రీతిలో ఆయన పుష్ అప్స్ చేశారు.పదో పన్నెండో అంటే అనుకోవచ్చు గానీ ఏకంగా 51 పుష్ అప్స్ అదీ వరుసగా గవర్నర్ చేసుకుంటూ వెళ్లిపోవడం అక్కడి విద్యార్థులను ఆశ్చర్యపరిచింది. నమ్మలేనట్టు చూస్తుండిపోయారు. ఆపై విద్యార్థుల కరతాళ ధ్వనులతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోయింది. ఇక కొందరైతే ఎంతకీ ఆశ్చర్యం నుంచి తేరుకోలేకపోయారు. ఆయన వయసు 30 ఏళ్లేనేమో అంటూ కొందరు కామెంట్ కూడా చేశారు. ఇక ఈ ఉదంతం నెట్టింట కూడా వైరల్‌గా మారింది. వయసు కేవలం ఒక నంబర్ మాత్రమే అంటే ఇదేనేమో అంటూ జనాలూ ఆశ్చర్యపోతున్నారు.

## ఇక ఆ వాహనాలకు పెట్రోల్, డీజిల్ పోయరు.. జూలై ఒకటి నుంచి ఢిల్లీలో ఆ రూల్ అమలు



**న్యూఢిల్లీ:** కాలం చెల్లిన వాహనాలక పెట్రోల్, డీజిల్ పోయరాదన్న కొత్త నిబంధనలను ఢిల్లీలో అమలు చేయనున్నారు. స్థానిక వాహనాలకే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి ఢిల్లీకి వచ్చే వెహికిల్స్ కు పెట్రోల్, డీజిల్ పోయరాదు అని నిర్ణయించారు. ఎండ్ ఆఫ్ లైఫ్(ఈఓఎల్) వాహనాలకు ఈ నిబంధన వర్తించనున్నది. రిజిస్ట్రేషన్ చేసి పదేళ్లు దాటిన డీజిల్, 15 ఏళ్ల దాటిన పెట్రోల్ వాహనాలకు.. ఢిల్లీలో ఇంధనం పోయరు. జూలై ఒకటో తేదీ నుంచి ఈ కొత్త రూల్ అమలులోకి రానున్నట్లు కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్( సీఏక్యూఎం) పేర్కొన్నది. ఏప్రిల్‌లోనే ఢిల్లీలో ఉన్న పెట్రోల్ పంపులకు మార్గదర్శకాలు జారీ చేశారు. జూలై ఒకటి నుంచి ఈఓఎల్ వాహనాలకు ఇంధనం పోయకూడదని ఆదేశించారు .ఢిల్లీలో సుమారు 520 పెట్రోల్ బంకులు ఉన్నాయి. దాంట్లో 500 బంకుల్లో ఆటోమేటెడ్ నెంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను ఏర్పాటు చేశారు. మిగితా వాటిల్లో జూన్ 30వ తేదీగా ఆ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పదేళ్లు దాటిన డీజిల్, 15 ఏళ్లు దాటిన పెట్రోల్ వాహనాలను ఆ కెమెరాలను గుర్తుపట్టేస్తాయి. ఢిల్లీతో పాటు అత్యధిక సంఖ్యలో వాహనాలు తిరిగే పరిసర ప్రాంతాలైన గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతం బుద్ నగర్, సోనిపట్‌లో కూడా నవంబర్ ఒకటో తేదీ నుంచి ఈ నిబంధన వర్తింపచేయనున్నారు. ఈ ప్రాంతాల్లో ఏఎన్పీఆర్ కెమెరాలను అక్టోబర్ 31వ తేదీ లోగా ఏర్పాటు చేయనున్నారు.ఎన్సీఆర్ ప్రాంతంలో ఉన్న మిగితా జిల్లాలకు మరింత అదనపు సమయాన్ని కేటాయించారు. 2026, మార్చి 31వ తేదీ వరకు ఆ జిల్లాలకు మినహాయింపు కల్పించారు. ఆ జిల్లాల్లో ఉన్న పెట్రోల్ బంకులు అప్పటి వరకు కెమెరాలను అమర్చుకోవాల్సి ఉంటుంది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈఓఎల్ వాహనాలకు అక్కడ ఇంధన పోయరు. ఈఓఎల్ బస్సులు ఇండియాలో ఎక్కడ రిజిస్ట్రేషన్ అయినా. రిజిస్ట్రేషన్ ఎక్కడిదైనా.. ఒకవేళ లైఫ్ దాటితే, ఆ వాహనాలకు.. ఢిల్లీలో ఇక నుంచి పెట్రోల్, డీజిల్ పోయరు. జూలై ఒకటో తేదీ నుంచి ఆ రూల్ కఠినంగా అమలు చేయనున్నారు. వాటికి ఆయల్ పోయరని సీఏక్యూఎం సభ్యుడు వీరేందర్ శర్మ తెలిపారు. ఈ రూల్‌ను అమలు చేసేందుకు 100 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు సిద్దంగా ఉన్నట్లు చెప్పారు. నిబంధనలనుఆటోమేటెడ్ నెంబం ఉల్లంఘించే పెట్రోల్ స్టేషన్లపై కఠన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.ఢిల్లీలో 62 లక్షల ఈఓఎల్ వాహనాలు ఉన్నాయి. వాటిల్లో 41 లక్షలు టూవీలర్లే. ఎన్సీఆర్ ప్రాంతంలో ఈఓఎల్ వాహనాల సంఖ్య 44 లక్షలు ఉంటుందని సీఏక్యూఎం తెలిపింది. వాహన్ డేటాబేస్ నుంచి ఏఎన్పీఆర్ కెమెరాల ఈఓఎల్ వాహనాలను గుర్తిస్తాయని శర్మ తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అధికార లేమితే అరచాక చర్యలు !

అధికారంల లేకపోతే ఎంతగా తెగిస్తారనడానికి తెలుగు రాష్ట్రాల్లో ఉన్న విపక్షాలే నిదర్శనం. ఎపిలో అయితే జగన్ తన విధ్వంసక రాజకీయాన్ని మరోమారు ప్రయోగిస్తున్నారు. పల్నాడు పర్యటనలో ఆయన చేసిన హంగామా ఇద్దరి ప్రాణాలు తీసింది. చనిపోయిన ఓ వ్యక్తిని పరామర్శించడానికి వెళ్లే క్రమంలో ఇంత హంగామా అవసరమా అన్నదే సామాన్యుల ప్రశ్న. పరామార్శలకు వెళుతున్నారా లేక...రాజకీయ హంగామాకా అన్నది జగన్ జవాబిచ్చుకోవాలి. జగన్ అధికారంలో ఉండగా ప్యాలెస్ దిగిరాలేదు. సామాన్యుల గోడు పట్టించుకోలేదు. అమరావతి రైతుల ఆందోళనలు వినలేదు. చనిపోయిన వారి గురించి ఆలోచించలేదు. ఇలాంటి మనస్తత్వం ఉన్న జగన్ కేవలం రాజకీయ అధికారమే లక్ష్యంగా ఐదేళ్ల పాలన సాగించారు. తెలంగాణ, ఆంధ్రాలో విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాలు తమది ..ఒక్కటే రాగం అన్న చందంగా విమర్శలతో కాలం గడుపుతున్నారు. అప్పుడే కొంపలు అంటుకు పోయాయని, తాము ఉంటే అంటుకునేవి కావన్న రీతిలో గగ్గోలు పెడుతున్న తీరు దారుణంగా ఉంటోంది. తమ పాలనా కాలంలో స్వర్గాన్ఇన భువికి దించామన్న లెవల్లో వీరు ప్రాచరం చేసుకుంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చెయ్యాల్సిన దురాగతాలన్నీ చేసి ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి, పత్రికా స్వేచ్ఛ గురించి, పోలీసుల వేధింపుల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఇది చాలదన్నట్లు ఇప్పటి కిప్పుడు ఎన్నికలు జరిగితే తమదే అధికారం అని బిఆర్ఎస్ తమ బాకా పత్రికలో కథనాలు రాయించు కుంటోంది. నిజానికి విమర్శలకు కూడా హద్దులు ఉంలాలి. రెండు పార్టీల నేతలు రోజూ ఏదో ఒక అంశం తీసుకుని పదేపదే విమర్శలు చేస్తున్నారు. ఎంతగా అంటే ఒకరోజు మీడియాతో మాట్లాడడం, మరుసటి రోజు దానినే ట్విట్టర్ ద్వారా వల్లించడం, తరవాతి రోజు దానిపై సొంత పత్రికల్లో కథనాలు రాయించడం అలవాటు చేసుకున్నారు.చేతిలో పత్రికలు, బాకా ఛానలళ్లు ఉన్నాయన్న ధైర్యంతో ఏదిపడితే అదే వార్తలుగా మలుస్తున్నారు. ప్రజలసమస్యలు పక్కకు పోయాయి. వారి బాకాలకు ప్రాధాన్యం ఏర్పడింది. నవ్విపోదురు గాక నాకేంటన్న చందంగా .. తమపాలనా కాలంలొని గత పాపాలను ప్రజలు మరచి పోవాలన్న ఏకైక లక్ష్యంతో జంకూగొంకూ లేకుండా విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్, హరీష్ రావులు ఈ అబద్దాల ప్రచారంలో ఆరితేరారు. తెలంగాణలో ఇప్పుడు కవిత కూడా బలయుదేరారు. పదేళ్లు అధికారం వెలగబెట్టిన సమయంలో గుర్తుకు రాని సమస్యలన్నీ ఇప్పుడే గుర్తుకు వస్తున్నాయి. బిసిలకు రాజ్యాధికారం, రిజర్వేషన్లు, పూలే విగ్రహాలు అన్నీ కవిత నోటినుంచి తన్నుకు వస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు వివిధ మార్గాల్లో సొంత ఆదాయం పెంచుకున్న వీరు ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న చంద్రబాబును, రేవంత్‌ను అడ్డగోలుగా దోచుకుంటున్నారని గగ్గోలు పెడుతున్నారు. అధికారమంటే దోచుకోవడమే అన్న చందంగా ఐదేళ్లు జగన్, పదేళ్లు బిఆర్ఎస్ నేతలు దోచుకున్న విషయాన్ని ప్రజలు ఇంకా మరచి పోలేదు. ప్రభుత్వ వనరులను,ఖజానాను కొల్లగొట్టి తమ సొంత వనరులు సమకూర్చుకున్న నేతలుగా చరిత్రలో వీరు నిలిచి పోయారు. అసలు ఎపి విభజన జరిగిందే వీరి ఆదాయాలు పెంచడానికి అన్న చందంగా రాష్ట్రాల తీరు మారింది. ఇరు రాష్ట్రాలను అప్పుల్లో ముంచేశారు. మరో పదేళ్లయినా కోలుకోలేని విధంగా కుప్ప చేసి వెళ్లారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి తీసుకుని వచ్చారు. ఎపిలో లిక్కర్ పాలసీతో నాసిరకం మద్యం సరఫరా చేసిన జగన్ అడ్డంగా దోచుకున్నారు. ఇసుక, మట్టి మాఫజయాలతో పాటు భూకబ్జాలు చెప్పనక్కరలేదు. నీతి, నిజాయితీ, విలువలు, విశ్వసనీయత వంటి మాటలు వల్లెవేస్తూ.. గతమంతా బంగారు మయం చేశామని ఈ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటు. రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేసిన వైకాపా, బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు ప్రజలపై వల్లమాలిన ప్రేమను ఒలకబోస్తున్న తీరుతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. అయ్యో జర్నలిస్టులంటూ రాగాలు తీస్తున్నారు. జర్నలిస్టులను అంటరానివారిగా చూసిన ఘనత ఈ ఇద్దరు నాయకులకే చెల్లింది. తెలంగాణలో పదేళ్లపాటు జర్నలిస్టులు అనుభవించిన క్షోభ అంతా ఇంతా కాదు. ప్రజలను ఛీదరించుకునే స్థాయికి దిగజారి, వారిని కనీసం దరిచేరకుండా పాలన చేసి, సిఎం ప్రజలను కలవాల్సిన అవసర మేముందని దబాయింపు మటలు మాట్లాడిన కెటిఆర్ ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు. ఎపిలో జగన్‌దీ అదే పరిస్థితి. ప్రతిపక్షంలో కూర్చోవడానికి కూడా సిద్ధంగా లేని నేతలు.. ముఖ్యమంత్రిగా మాత్రమే ఉండాలనుకుంటున్న నేతలను ప్రజలు సమయం చూసి వాతలు పెట్టారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు హైదరాబాద్‌లో నివసించడమేమిటని ప్రశ్నించిన జగన్ ఇప్పుడు తాను బెంగళూరులోని ప్యాలెస్‌లో ఎందుకు సేదదీరుతున్నారో చెప్పాలి. అలాగే అసెంబ్లీకి రాని, ప్రజల సమస్యలను పట్టించుకోని ఫామ్‌హౌజ్ కే పరిమితమైన కెసిఆర్ విపక్షనేతగా ఉండాలా అన్నది కూడా ప్రజలు ఆలోచించాలి. మల్లన్నసాగర్‌లో ప్రజల జీవితాను ముంచేసిన కెసిఆర్ బృందం ఇప్పుడు మూసీ మురికి బాధితుల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారు. దోచుకోవడమే పాలన అన్నచందంగా సాగిన వీరి ఆగడాలను భరించలేకే ప్రజలు అధికారం నుంచి దించేశారు. సంక్షేమం పేరిట ప్రజలకు డబ్బు పందేరాలు సాగించి, అదే అభివృద్ధి అని నమ్మించి ఎన్నికల్లో ఓటమి పాలైనా వీరికి జ్ఞానోదయం కలగడం లేదు. ఆనాడు దూరం పెట్టిన ప్రజలపై ఇప్పుడు ఎక్కడలేని మమకారం పుట్టుకొస్తోంది. తెలంగాణలో మూసీ మురికి వదలకూడదు. అక్రమంగా రైతుబంధును అమలు చేసిన తీరును అడ్డుకోరాదు. అక్రమంగా బతుకమ్మ చీరల పేరుతో జరిగిన అన్యాయాలను నిలదీయరాదు. నిరుద్యోగులకు టోపీ పెట్టిన వైనాన్ని నిలదీయరాదు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, ధరణి అవినీతుల గురించి మాట్లారాదు. ఈ ఫార్ములా రేసులో అప్పనంగా డబ్బులు దాటిస్తే కేసు పెట్టరాదు. పార్టీల ముసుగులో రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే ముఠాలు తయారయ్యాయి. ఇదంతా చూస్తున్న తెలుగు ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలకు తగిన శాస్తి జరిగిందని సరిపెట్టుకుంటున్నారు. మీడియాపై అక్కసు వెళ్లగక్కిన ఇరు రాష్ట్రాల పెద్దలు ఇప్పుడు మీడియాపై ప్రేమ ఒలక బోస్తున్నారు. ఎపిలో ఇప్పుడు పోలీసు కేసులు, వేధింపులు, పత్రికా స్వేచ్ఛ అంటూ జగన్ అండ్ కో గగ్గోలు పెట్టడం చూస్తే జాలేస్తోంది. అయితే గతంలో అధికారం అడ్డు పెట్టుకుని అక్రమాలకు పాల్పడి, అవినీతికి తెగించి, ఆర్థిక విధ్వంసం సృష్టించిన వారిపై చర్యలు ఉండాల్సిందే. లేనిపక్షంలో అలాంటి వారిలో లెక్కలేనితనం పెరుగుతుంది. తమకేమీ కాదులే అన్న ధీమా రాజకీయ నేతల్లో రాకూడదు. జవాబుదారీతనం తీసుకుని రావాలి. ఇకపోతే గత పదేళ్లలో తెలంగాణను దోపిడీ చేశారని, కాళేశ్వరంను ఎటిఎంలా వాడుకున్నారని గగ్గోలు పెట్టిన బిజెపి నేతలు కూడా బిఆర్ఎస్ నేతలతో కలసి వంతపాడడం



# ఆషాఢ బోనాలకు రంగం సిద్ధం

● హైదరాబాద్‌లో ఇక సందడిగా జాతర

**హైదరాబాద్,జూన్21:** ఆషాడ జాతర వచ్చేస్తుంది. గోల్కొంబోనాలతో ఆషాఢ బోనాల జాతర ఆరంభం కానుంది. అమ్మవారిని తమ ఇంటి బిడ్డగా భావించి అత్త ఇంటి నుంచి పుట్టింటికి తీసుకువచ్చి ఎంతో అందంగా అలంకరించి ధూప నైవేద్యాలతో సారే తో తిరిగి అత్తింటి వారికి పంపించేటటువంటి సాంప్రదాయమే ఈ బోనాల పండుగ. అంతేకాకుండా వర్షాలు పడేటటువంటి ప్రారంభం. దీంతో పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకునేటటువంటి పండుగ కూడా.. అలాంటి బోనాల పండుగ అతి దగ్గరలోనే ఉంది. ఆషాడ మాసంలోని తొలి ఆదివారం లేదా తొలి గురువారం గోల్కొండ లోని జగదాంబిక ఆలయంలో నిర్వహించే ఉత్సవాలతో బోనాలు మొదలవుతాయి. అప్పటి నుంచి నెల రోజుల పాటు జరిగేటటువంటి ఈ పండుగ ఎన్నో విశేషాలతో కొనసాగుతుంది. ఈ ఏడాది జూన్ 26 నుంచి జూలై 26 వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. జూన్ 26న గోల్కొండ బోనాలు ఉత్సవాలతో ప్రారంభమవుతాయి. జూన్ 29న విజయవాడ కనకదుర్గమ్మకు బోనం సమర్పిస్తారు. జూలై 13న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉంటుంది. ఆ తర్వాత రోజు జులై 14న రంగం భవిష్యవాణి.. జులై 20న భాగ్యనగర లాల్ దర్వాజా బోనాల జాతర ఉంటుంది. జులై 21న ఉమ్మడి దేవాలయాల ఘట్టాల ఊరేగింపు నిర్వహించనున్నారు. 24న బోనాల ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయి.నెల రోజులు పాటు జరిగేటటువంటి బోనాలలో భక్తులు రద్దీ నెలకొంటుంది. దేశ విదేశాల నుంచి బోనాల జాతరను చూసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వస్తారు. ఈ విధంగా ఆషాడ మాసం అనగానే హైదరాబాదులో జరిగే బోనాలు జాతరే గుర్తుకొస్తుంది. ఈసారి ఈ బోనాల జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు కూడా సన్నద్ధమవుతున్నారు.



# ఆందోళనకరంగా ఉద్యోగాల కల్పన

● కొత్తవారికి ఎదురుచూపు..ఉన్నవారి తొలగింపు

● ఫీల్‌గుడ్ భావనలో ప్రధాని మోడీ

**ముంబై,జూన్21:** దేశంలో ఐటి ఉద్యోగాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు దిగ్గజ సంస్థలు ఉద్యోగులను ఉన్నపళంగా తొలగించడం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. కొత్తగా ఉద్యోగాల కల్పన కూడా అంతంతమాత్రంగానే ఉంటోంది. పట్టాలు పుచ్చుకుని బయటకు వస్తున్న వారిలో చాలామంది ఉద్యోగాలు దొరక్క ఆందోళన చెందుతున్నారు. దేశీయ ఐటీ దిగ్గజ సంస్థలు ఆరేడు త్రైమాసికాలుగా వెల్లడిస్తున్న ఆర్థిక ఫలితాల్లో నికర ఉద్యోగుల సంఖ్య తగ్గడమే కానీ, పెరిగింది లేదు. అయితే తాజా జులై-సెప్టెంబరు ఫలితాల్లో మాత్రం ఇందుకు భిన్నంగా ఉద్యోగుల సంఖ్య పెరగడం, తాజా ఉత్తీర్ణుల ఎంపికలనూ ప్రణాళిక మేరకు చేపడుతున్నామని ఆయా యాజమాన్యాలు ప్రకటించడం.. ఉద్యోగార్థులకు భవిష్యత్తుపై ఆశలు చిగురింప చేశాయనే చెప్పాలి. వివిధ సంస్థల్లో ఉద్యోగుల క్షీణత గణనీయంగా పెరుగతూ వచ్చింది. కృత్రిమమేధ ప్రాజెక్టుల్లోనూ ఆర్డర్లు వస్తున్నట్లు వెల్లడించడం, అధునాతన సాంకేతికతలపై మన నిపుణులకు ఉన్న సామర్థ్యాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థలు గుర్తించినట్లయ్యింది. కళాశాల ప్రాంగణాల్లో ఎంపిక చేసి, గతంలో ఆఫర్ లెటర్ ఇచ్చిన అందరినీ తప్పనిసరిగా చేర్చు కుంటున్నట్లు ఈ సంస్థలన్నీ ప్రకటించాయి. కానీ జీతాలు పెరిగే కొద్దీ కొత్తవారిని తీసుకుంటూ పాతవారిని తొలగిస్తున్నారు. దేశం ప్రతి రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని మోడీ అభివర్ణించారు. పేదలకు 3 కోట్ల కొత్త పక్కా గృహాలు ఇచ్చాం. రూ.9 లక్షల కోట్ల ఇన్ఫ్రా ప్రాజెక్టులపై పని మొదలైంది. 15 వందేభారత్ రైళ్లు ప్రారంభించాం. 8 కొత్త ఎయిర్ పోర్టుల పనికి శ్రీకారం చుట్టాం. యువతకు రూ.2లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీ ఇచ్చాం. రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లను బదిలీ చేశాం. 70 ఏళ్లు దాటిన వృద్ధులకు ఉచిత వైద్యానికి ఏర్పాట్లు చేశాం. 5 లక్షల ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేశాం. స్టాక్‌మార్కెట్ సూచీల్లో దాదాపు 7 శాతం వృద్ధి నమోదైంది. విదేశీ మారకద్రవ్యం 700 బిలియన్ డాలర్లను దాటేసింది. అంటూ ప్రధాని ఎక్కడికి వెళ్లినా చెబుతున్నారు. ప్రపంచ భవిష్యత్తును భారత్ నిర్ణయిస్తుంది. మా ప్రభుత్వ మూడో విడత పాలనతో రేటింగ్ ఏజెన్సీలు దేశ వృద్ధిరేటును గణనీయంగా పెంచాయి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న దేశమని ప్రధాని మోదీ అభివర్ణించారు. పేదల కష్టాలు తమకు బాగా తెలుసన్నారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు



# ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యం

● ఇజ్రాయిల్ దాడులకు అమెరికా పరోక్ష మద్దతు

**టెహ్రాన్,జూన్21:** ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయిల్ భీకర దాడులకు పాల్పడుతోంది. వరుసగా 8వ రోజైన శుక్రవారం కూడా ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య దాడులు కొనసాగుతూనే వున్నాయి. ఇరాన్ అణు, మిలటరీ స్థావరాలే లక్ష్యంగా దాడులకు తెగబడాలని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్ ప్రభుత్వ సంస్థలు, కేంద్రాలు, మౌలిక వసతులు, ప్రభుత్వ ఆస్తులే లక్ష్యంగా దాడులను మరింత ఉధృతం చేయాల్సిందిగా ఇప్పటికే ఐడిఎఫ్‌కు, ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్‌కు కూడా కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమంతో సంబంధమున్న అన్ని అణు కేంద్రాలు, స్థావరాలు, శాస్త్రవేత్తలపై దాడులు కొనసాగించా ల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుతం అమలు చేస్తున్న లక్ష్యాలకు అదనంగా వీటిని కూడా చేపట్టాలని కోరారు. రాజధాని టెహరాన్‌లో ప్రభుత్వ కేంద్రాలపై దాడులను ఉధృతం చేయాలని మిలటరీని ఆదేశించినట్లు రక్షణ మంత్రి కట్జ్ చెప్పారు. మరోవైపు యుద్దాన్ని ఆపేందుకు తీసుకోవాల్సిన దౌత్య చర్యలు, నిర్ణయాలపై చర్చించేందుకు జెనీవాలో యురోపియన్ విదేశాంగ మంత్రులు ఇరాన్ విదేశాంగ మంత్రితో చర్చలు జరుపుతున్నారు. బ్రిటీష్ విదేశాంగమంత్రి డేవిడ్ లామీ జర్మనీ, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రులతో కలిసి ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్‌తో భేటీ అయ్యారు. రాబోయే రెండు వారాల్లో దౌత్య పరిష్కారాన్ని కనుగొన డానికే ఈ ప్రయత్నాలన్నీ అని డేవిడ్ వ్యాఖ్యానించారు. ఇజ్రాయిల్ యుద్ధనేరాలకు పాల్పడుతోందని ఇరాన్ మంత్రి అబ్బాస్ విమర్శించారు. ఇప్పటికే జెనీవా వెళ్లిన ఆయన అక్కడ మానవ హక్కుల మండలి సమావేశంలో మాట్లాడారు. ఐక్యరాజ్య సమితి నిబంధనావళిలో ఆర్టికల్ 2ను ఉల్లంఘించి ఇజ్రాయిల్ ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే, అత్యంత ఆటవికంగా దాడులకు, దూకుడు చర్యలకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ యుద్ధ నేరాలేనని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ ఆ దాడులను సమర్ధవంతంగా తిప్పికొడుతోందని చెప్పారు. విధుల్లో లేని సైనిక సిబ్బంది, సామాన్య పౌరులపై కూడా అత్యంత విచక్షణారహితంగా దాడులు జరపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. టికే యుద్ధం జరుగుతున్నందున ఇక అమెరికాతో అణు చర్చలు జరిపేది లేదని తేల్చి చెప్పారు. ఈ యుద్ధం ఆగనంత కాలం అమెరికాతో చర్చలు జరగవని స్పష్టం చేశారు. దౌత్యానికి, చర్చలకు తావు లేదని అన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ గార్లు




**కరీంనగర్ :**పలు ఆరోగ్య సమస్యల విషయమై చికిత్స చేయించుకుని ఆర్థిక సహాయార్థం కొరకు గుండు సరిత,మరియు ఆరేపల్లి రాజేశ్వరి, మరియు మొహమ్మద్ హామీదాభాను గార్లకు సీఎం సహాయ నిధిని ఆశ్రయించగా వారికి పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ గారు సహకారంతో అర్జీ చేయగా.సీఎం రేవంత్ రెడ్డి గారి నుండి మంజూరుకాగా, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ గారు నేరుగా లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి,మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి కృతజ్ఞతలు తెలియజేసినారు,

## ఆరోగ్యవంతమైన జీవనానికి యోగ అవసరం- ఏబిజిపి




**కరీంనగర్ :** అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ కరీంనగర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసిన సామాజిక కార్యకర్త దావునూరి మురళి మాట్లాడుతూ మానవ జీవనం ఆరోగ్యం గా ఉండాలంటే జీవితంలో యోగ అంతర్భాగం కావాలని, తద్వారా ఆరోగ్య భారత్ సాధ్యమౌతుందని తెలిపారు.అంతర్జాతీయ యోగ దినోత్సవంను ప్రపంచం ముందు ఉంచి ప్రపంచ దేశాలను ఏకం చేసే సత్తా భారత్ కి దక్కిందని, తద్వారా భారత్ విశ్వగురు పాత్ర వహిస్తుందని చెప్పారు.మానసిక ఎదుగుదలకు,ఆరోగ్యవంతంగా ఉండడానికి యోగ జీవితంలో ఒక భాగం కావాలి అప్పుడే ఆరోగ్య భారత్ సార్తకం అవుతుంది.అనంతరం యోగ మాస్టార్ సాయిలు కారిక్రమానికి వచ్చిన వారికి యోగ ఆసనాలు నేర్పించి వాటి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ కారిక్రమంలో ఏబిజిపిబాధ్యులు నాగమల్ల సురేష్, నలువాలా రాజేందర్,జి.సత్యనారాయణ రావు శ్రీధర్, రాంమోహన్, డి. శ్రీనివాస్, ఆర్. శ్రీనివాస్,డి. సంతోష్,సంతోష్, ఐలయ్య, రాంరెడ్డి,శోభరాణి, ఉదయ,సుమలత,అంజన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యపురిలో రూ.1.06 కోట్లతో సీసీ రోడ్డు పనులకు కేంద్ర మంత్రి శ్రీకారం



**కరీంనగర్ :** చైతన్యపురి డివిజన్ లో రూ.1 కోటి 06 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఉదయం 57వ డివిజన్ లోని విజేత సూపర్ మార్కెట్ వద్ద 45 లక్షల 20 వేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న CC రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వీటితోపాటు చైతన్యపురిలోని బేతల్ చర్చి సమీపంలో రూ.28 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులను, విజేత సూపర్ మార్కెట్ సమీపంలో 33 లక్షల 60 వేల రూపాయల వ్యయంతో చేపట్టిన ఆర్సీసీ శ్లాబ్ కల్వర్ట్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆయా పనులన్నీ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నిధులతోనే చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, స్థానిక మాజీ కార్పొరేటర్ బండ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్పీ




**అనంతపురం : 21:**అనంతపురం జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం లో పాల్గొని యోగా చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ ఏ ఎ స్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్ అనంతపురం నగరంలోని పిటిసి గ్రౌండ్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ విశాఖపట్నం నుంచి లైవ్ ద్వారా కార్యక్రమం వీక్షిస్తూ యోగా ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,ఐ ఏ ఎ స్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్.శర్మ తదితరులు పాల్గొన్న. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మాజీ మేయర్ ఎం.స్వరూప డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీవో కేశవ నాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిఆర్డీఏ పిడి శైలజ, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, లాల్యానాయక్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, డీపీఓ నాగరాజునాయుడు, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ హరికుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు యోగా గురువులు, పెద్ద ఎత్తున ప్రజలు తదితరులుపాల్గొన్నారు

# జీవ వైవిధ్య నెలవులు వర్షారణ్యాలు

**(22 జూన్ "ప్రపంచ వర్షారణ్యాల దినోత్సవం" సందర్భంగా)**

హరిత వృక్షాలకు నెలవులు, జీవకోటి తావులు, పర్యావరణహిత సేవలు చేస్తున్న వర్షారణ్యాలు లేదా రెయిన్ ఫారెస్టులు ప్రపంచ మానవాళి మనుగడకు అమూల్య సేవలు అందిస్తున్నాయి. నేలలో తేమ పునాదులుగా నిత్యం పచ్చని పందిరిలను పరుస్తున్న వర్షారణ్యాలు వివిధ వృక్ష జంతు చిరునామాలుగా నిలుస్తున్నాయి. కార్చిచ్చులకు తావులేని వర్షారణ్యాలు తరతరాలుగా మానవ జీవితాలకు నీడగా నిలుస్తూ, భూమాతను కాలుష్యం నుంచి కాపాడుతూ ఎనలేని సేవలను చేస్తున్నాయి. వర్షారణ్యాల ప్రాధాన్యాన్ని గుర్తించిన అంచర్జాతీయ పౌర సమాజం ప్రతి ఏట 22 జూన్ రోజున "ప్రపంచ వర్షారణ్యాల దినోత్సవం (వరల్డ్ రెయిన్‌ఫారెస్ట్ డే)"ను పాటించడం ఆనవాయితీగా మారింది. వర్షారణ్యాలను కాపాడుకోవడం, రక్షణ గొడుగులు పట్టడం మన కనీస కర్తవ్యం కావాలి.

**వర్షారణ్యాల బహుళ ప్రయోజనాలు:**

భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకర వాతావరణం, జీవ వైవిధ్యం అందించడానికి నేడే కార్యాచరణకు పూనుకోవాలి. అడవుల నరికివేతను నిషేధించడం, అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయడం, సుస్థిర ప్రణాళికలు అమలు చేయడం విధిగా జరగాలి. వర్షారణ్యాల్లో అపార పక్షులజాతులు, వైవిధ్య జంతు జాతులు, విలువైన వృక్ష సంపద దాగి ఉంటాయి. మానవాళికి సురక్షిత తాగునీరు అందించే నెలవులుగా వర్షారణ్యాలు పని చేస్తున్నాయి. గాలిలో కార్బన్ డై ఆక్సైడ్‌ను తగ్గించడం, భూమాత రక్షణకు చేయూతనివ్వడం, ప్రతికూల వాతావరణ మార్పులను కట్టడి చేయడం,విలువైన ఔషధాలను అందించడం,కలపను అందించడం, మాంసానికి తావులు,పర్యాటకానికి ఊతమివ్వడం, పోషకాహారాన్ని అందించడం,నేల సారాన్ని పెంచడం, సాంస్కృతిక ప్రదేశాలుగా నిలవడం, ఆహార భద్రతకు చేయూతనివ్వడం, జీవ వైవిధ్య పరిరక్షణ, కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, మిలియన్ల కుటుంబాలకు జీవనోపాధులను కల్పించడం లాంటి పలు ప్రయోజనాలను వర్షారణ్యాలు కల్పిస్తున్నాయి.

2017లో ప్రారంభమైన ప్రపంచ వర్షారణ్యాల దినోత్సవం వేదికగా మానవాళి ఆరోగ్యానికి ఉపకరిస్తున్న వర్షారణ్యాలను కాపాడుకుంటూనే, జీవకోటి మనుగడకు ఊపిరులూదుతూ పటిష్ట అడుగులు పడాలి. 2025 ప్రపంచ వర్షారణ్యాల దినం ఇతివృత్తంగా "అడవులు – ఆహారం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. మన చుట్టుపక్కల ఉన్న వర్షారణ్యాలను కాపాడుకుంటూ, వాటితో కలిసి సహజీవనం చేయడం మన జీవనశైలిలా భాగం కావాలి. వర్షారణ్యాలకు వనభోజనాలా లేదా పర్యాటకాలకు ప్రణాళికలు వేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఇందిరా మహిళా శక్తి భవనం గడువులోగా పూర్తి చేయాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఆకస్మిక తనిఖీ**

**వేములవాడ:** ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో రూ. 5 కోట్ల నిధులతో ఎకరం స్థలంలో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఇందిరా మహిళాశక్తి భవన నిర్మాణ పనులను ఈ ఏడాది నవంబర్ లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సభ్యులకు మీటింగులు, శిక్షణ వివిధ ప్రభుత్వ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.

ప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టి



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంట గది, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం తరగతి



గదుల్లో పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు మ్యాథ్స్ పాఠ్యాంశాలు బోధించి.. ప్రశ్నలు వేసి.. సమాధానాలు రాబట్టారు. ప్రతి పాఠ్యాంశాన్ని శ్రద్ధగా చదవాలని, అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో విద్యాలయం ఎస్ఓ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం....

**కరీంనగర్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక కోతిరాం పూర్ లోని గిద్దె పెరుమాళ్ళ గ్రౌండ్ లో ఉదయం యోగా దినోత్సవం నిర్వహించారు. యోగాచార్యులు వనమాల రాజేశ్వర్ యోగా యొక్క నిర్వచనాన్ని, ప్రాముఖ్యతను తెలియజేశారు . యోగ అనేది అష్టాంగములు,యమ, నియమ,ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన,సమాధి లతో కూడినదన్నారు. యోగ అనేది మనసు, బుద్ధి, శరీరం ఈ మూడింటిని ఏకీకృతం చేసి ఆత్మలో పరమాత్మను కలపడమే యోగ అని తెలిపారు. యోగా సాధనలో ముఖ్యమైన సూర్య నమస్కారాలు, ఆసనాలు, ముద్రలు ,ప్రాణాయామం లను ఈ సందర్భంగా చేయించారు.మాధవ సేవా సమితి అధ్యక్షులు సి ఎ, డి నిరంజనా చారి మాట్లాడుతూ యోగా మన జీవితంలో ఒక భాగమని,మనకు ఉన్నంతలో ఆరోగ్యం పై శ్రద్ధ నియమాలు



పాటిస్తూ జీవితాన్ని ఆనందమయంగా మనమే మలుచుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ కార్యవాహ ఆదరణీయ పాక సత్యనారాయణ , పురప్రముఖులు, మాధవ సేవా సమితి అధ్యక్షులు, కార్యదర్శి



కామారపు ప్రసాద్ , సంయుక్త కార్యదర్శి నగునూరి చంద్రశేఖర్ , సమితి సభ్యులు సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు

# మానవ జీవితానికి యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం ఎమ్మెల్యే అమిలినేని

**అనంతపురం :**యోగాని మన భారతదేశం ప్రపంచానికి పరిచయం చేసిందిమానసిక ప్రశాంతత, ఉల్లాసం, ఆరోగ్యం, జీవన సమతుల్యత యోగాతో సాధ్యంమని

వేల మందితో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలుచేసి మెప్మా ఆధ్వర్యంలో ట్యాబ్ లను పంపిణీ చేశారు స్వర్ణంధ్రా స్వచ్ఛాంధ్ర లో భాగంగా క్రీడా మైదానం ఆవరణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యేఅత్యంత ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలతో కూడిన మన భారతదేశం నేడు ప్రపంచానికి యోగాను పరిచయం చేయడం అందులోను మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు ప్రపంచంలో యోగా విశిష్టతను తెలియజేయడమే కాకుండా విశాఖలో చేపట్టిన యోగాతో గిన్నిస్.బుక్ .లోచోటు సంపాదించబోతున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలోని కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు( యోగాంధ్ర) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆర్డీఓ వసంతబాబు, డీఎస్పీ రవి బాబు వేలమంది విద్యార్థులు, యోగా సాధకులు, ప్రజలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించి యోగాసనాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ యోగ ఎంత ప్రాచీనమైనదో అంత అమూల్యమైనదని, ఎంత పురాతనమైనదో అంత నిత్య నూతనమైనది మనదేశంలో ఉద్భవించిన ప్రాచీన విజ్ఞాన శాస్త్రాలలో యోగ ఒకటి, ప్రాచీన భారతీయ యోగ శాస్త్రం నేర్చుకునేందుకు ప్రపంచ దేశాలు పోటీ పడుతున్నాయి యోగాతో శారీరక సామర్థ్యం మానసిక ప్రశాంతత లభిస్తాయని ఐదువేల సంవత్సరాలుగా భారతీయ జీవన విధానంలో అంతర్భాగమైన యోగ విద్య ఆదిలో ఆధ్యాత్మికపరంగా ప్రాచుర్యం పొందితే ఇప్పుడు ఆరోగ్యం దృష్ట్యా ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. రేపటి సమాజం ఆరోగ్యంతో కళకళలాడాలంటే యోగా తప్పనిసరి అన్నారు 75 ఏళ్ల వయసులో కూడా మన ముఖ్యమంత్రి అంత ఉల్లాసంగా పనిచేస్తున్నారంటే అందుకు ఆయన అనుసరిస్తున్న యోగానే కారణమన్నారు ప్రతి నిత్యం అనేక ఒడిదుడుకులు ఉద్యోగ వ్యాపార వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఒత్తిడి, శారీరక శ్రమలతో పనిచేసే ప్రతి ఒక్కరి జీవితంలోనూ యోగా అనేది వారి సంపూర్ణ ఆరోగ్యానికి మేలు చేస్తుందని, మానసిక ప్రశాంతత ఆరోగ్యం కలిగేలా చూస్తుందని, అలాగే ఆనందమయ జీవితానికి దోహదపడుతుందన్నారు.ప్రతి ఒక్కరు విధిగా ప్రతి రోజు ఉదయం వ్యాయామంతో పాటు యోగాసనాలు వేయడం అలవాటు చేసుకోవాలని అది మన కుటుంబం



ఆనందంగా గడిపేందుకు కూడా తోడ్పడుతుందని పేర్కొన్నారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘం ఆర్పీలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ట్యాబ్ లను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు..

# నార్పల లో ఘనంగా 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పాల్గొన్న ఎంపీడీవో మమతా దేవి

**అనంతపురం :** నార్పల మండల కేంద్రంలో అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవ వేడుకలు మండల ఎంపీడీవో ఆధ్వర్యంలోఘనంగా జరిగాయని ఆసనం, శ్వాస, ధ్యానం మూడు కలగలసిన గొప్ప సాధన యోగా.ఎంపీడీవో మమతా దేవి. ఆసనం, శ్వాస ప్రక్రియ, ధ్యానం మూడు కలగలిసిన గొప్ప సాధన యోగా అని ఎంపీడీవో మమతా దేవి అన్నారు శనివారం 11వ యోగా దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక బాలికల పాఠశాలలోనూ మండల పరిధిలోని బండ్లపల్లి గ్రామంలో జరిగిన యోగా కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి ఎంపీడీవో, మమత దేవి, మండల విద్యాధికారి కృష్ణయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యోగా పై ఒక రోజుకే పరిమితం కాకుండా, ప్రతిరోజు ప్రతి ఒక్కరు దినచర్యలో యోగా ఒక భాగం చేసుకోవాలని గత 20 రోజుల నుండి యోగ శిక్షకులు యోగాపై అవగాహన కల్పిస్తున్నారని మండల ప్రజలకు యోగ పై శిక్షణ ఇవ్వడం జరిగిందని



తెలిపారు. యోగా శిక్షణ ద్వారా అందరూ మంచి ఫలితాలు సాధించి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని. ప్రతి ఒక్క రూ యోగా చేస్తే మానసిక ప్రశాంత తో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అందరూ యోగా ని తప్పనిసరిగా చేయాలన్నారు. మండలంలోని అన్ని గ్రామ, సచివాలయాల పరిధిలోను



పాఠశాలల్లోనూ కార్యాలయాల్లోనూ వేడుకగా 11వ యోగా దినోత్సవం నిర్వహించారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన యోగ కార్యక్రమాల్లో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కుల్లాయప్ప ఈ ఓ ఆర్ డి శైలజా రాణి, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేష్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శేషారెడ్డి, సుబహాన్, రవీంద్రనాథ్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, సురేష్, వ్యాయామఉపాధ్యాయులు శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయనియులు, విద్యార్థులు పంచాయతీల కార్యదర్శులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# యోగాతోనే ఆరోగ్యం



**హొళగుంద :** ఎల్లార్తి గ్రామం లో ZPH స్కూల్ మైదానంలో 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా HM మధుసూదన్ రావు యస్ కె గిరి మాట్లాడుతూ యోగ అనేది ఆరోగ్యం శాంతి మనిషి ఒత్తిడి కి గురి కాకుండా అనోరోగ్య ఉండదు ప్రపంచం నీ భరత్దేశం గొప్ప బావుమతి ఇచ్చింది అదే యోగ పిల్లలు పెద్దలు ప్రతి ఒక్కరు ప్రతి రోజు యోగ చేయాలనీ కోరారు ఈ కార్యక్రమం లో టీచర్స్ ధనుంజయ వెంకటేష్ త్రివేణి పంచాయతి కార్యదర్శి మొహమ్మద్ షాపి సచివాలయం సిబ్బంది విద్యార్థులు ఫల్గొన్నారు

# అడ్డతీగల: యోగ సాధనలో 52,450 మంది విద్యార్థులు



**అల్లూరి జిల్లా :** అంతర్జా తీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని, రంపచో డవరం చింతూరు డివిజన్లో, యోగేంద్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 916, పాఠశాలలో,52,450 మంది విద్యార్థులు యోగ సాధనలో డీఈవో మల్లేశ్వరరావు తెలిపారు. అడ్డతీగల, రంపచోడవరం మండలాల్లో జరిగిన యోగ కార్యక్రమాలనూ ఆయన పరిశీలించారు. ఇంత పెద్ద కార్యక్రమం విద్యార్థులతో పాటు టీచర్స్ ఉత్సాహం గా పాల్గొన్నార నీ అన్నారు.

# నాయుడు పాకలు గవర్నమెంట్ ప్రైమరీ పాఠశాలలో యోగ





**అల్లూరు జిల్లా :** అడ్డతీగల మండలం, నాయుడు పాకల గ్రామపాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని, పిల్లల ఆరోగ్యం పట్ల ప్రతిరోజు యోగ సాధన, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ పిల్లల చేత చేయించడం జరుగుతుంది

# పామిడి హెడ్ కానిస్టేబుల్ ఇజ్రాయేల్ ఇంట్లో అగ్ని ప్రమాదం ఆర్థికమైన సహాయం చేయండి



**అనంతపురం :** పామిడి పోలీస్ స్టేషన్ లో సుమారు 4 సంవత్సరాలు నుండి హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఇజ్రాయేల్ ఇంటిలో నిన్నటి దినం అనగా 20 వ తేదిన సాయంత్రం 6 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ జరగడం వలన అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు, ఇంటి సామాగ్రి, దుస్తులు, గ్రూహెూపకరణాలు పూర్తీగా సర్వం కాలిపోయి బూడిద అయినాయని వారు కట్టు బట్టలు తప్పా అన్నీ పూర్తిగా కాలిపోయినాయని కావున మానవత దృక్పధం తో మన వంతు సహాయం చేద్దామని పామిడి ప్రజలువేడుకుంటున్నామనితెలుపుచున్నాము.ఇజ్రాయేల్ ఫొన్ పే 9440011294. కాల్ చేసి ఆర్థికమైన సహాయం చేయాలని కోరుతున్నారు

# అడ్డతీగల: 17వ రౌండ్ సామాజిక తనిఖీ గ్రామ సభ



**అల్లూరు జిల్లా :** అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామ సచివాలయంలో ఇంతవరకు జరిగినఉపాధి హామీ పనులు మేరకు, ఉపాధి శ్రామికుల కూలి వేతనాల కోసం, అలాగే రైతులకు ఇచ్చిన జీడిమామిడి మొక్కల కోసం, శనివారం సమావేశంలో రైతులకు,APO చిరంజీవి పూర్తిగా వివరించడం జరిగినది. ఈ సమావేశంలో, MPTC, వార్డు మెంబర్స్, ఫీల్డ్ అసిస్టెంట్, కూటమి నాయకులు, ఉపాధి శ్రామికులు హాజరైనారు.

# కూటమి ప్రభుత్వంపై ఎక్స్ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఫైర్



**అడ్డతీగల :** కూటమి ప్రభుత్వంలో రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందని రంపచోడవరం నియోజకవర్గ నాగులపల్లి ధనలక్ష్మి వ్యక్తం చేశారు. ఏడాది పాలనలో చిల్లి గవ్వ కూడా పెట్టుబడి సహాయం ఇవ్వలేదన్నారు రబీలో వేసిన పంటను కూడా రైతులు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేస్తే కానీ కొనుగోలు చెయ్యలేదన్నారు. కొనుగోలు చేసిన పంటను సంబంధించిన సొమ్మును 40 రోజులు గడిచిన రైతులు ఖాతాలో జమా చెయ్యలేదన్నారు మళ్లీ ఖరీఫ్ సీజన్ వచ్చేసింది అన్నారు

# ఏకలవ్య పాఠశాలను పరిశీలించిన అధికారులు.



**అడ్డతీగల :** అడ్డతీగల లో దాదాపు రూ. 36 కోట్ల నిర్మాణంలో ఉన్న నూతన ఏకలవ్య విద్యాలయాన్ని అధి కారులు పరిశీలించారు. విద్యార్థులు విశ్రాంతి తీసుకునే గదులు తరగతి గదులు. కిచెన్ సాలా పరిశీలించారు త్వరలోనే విద్యాలయాన్ని ప్రారంభిస్తామని ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్. రుక్మాందయ్య తెలిపారు డిప్యూటీ సెక్రటరీ కిషోర్ పాల్గొన్నారు

# ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్సీ సంక్షేమ సంఘం డిమాండ్



**అనంతపురం :** ఆదోని ఎమ్మెల్యే పార్థసారది పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని. ఎస్సీ సంక్షేమ సంఘం కార్యాలయం లో ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల చిన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న 16వ తేదీన ఆదోని నియోజకవర్గం ధనాపురం గ్రామంలో కూటమి ప్రభుత్వం విజయోత్సవ కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఒక దళిత సర్పంచ్ అయిన చంద్రశేఖర్ ని అవమాన పరుస్తూ ప్రోటోకాల్ పాటించకుండా కులం పేరుతో కించపరచడమైనదని బిజెపి ఎమ్మెల్యేగా ఉంటూ దళితులపైన అందులో గ్రామ ప్రథమ పౌరుడు అయినటువంటి సర్పంచ్ పై కులం పేరుతో అవమాన పరచడమే కాకుండా స్టేజ్ క్రింద నిలబడమని అవమానపరిచి యావత్తు ఎస్సి సర్పంచులను ఎస్సీ కులాలను కించపరిచే విధంగా చేసిన ఈ చర్య చాలా హీనమైన చర్య గా మేము భావిస్తున్నామని స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా కూడా సాటి మనిషిని మనుషులుగా చూడకుండా కులాల పేరుతో పభం గడిపే ఇలాంటి ఎమ్మెల్యే పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఇది మా ఒక్కరికే కాదు యావత్ ఎస్సీ సర్పంచులకు మరియు ఎస్సీ కులాలకు జరిగిన అవమానంగా భావిస్తున్నామని. ఎమ్మెల్యే మరియు గుడిసె కృష్ణమ్మ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి అరెస్టు చేయాలని.డిమాండ్ చేస్తున్నామన్నారు

# దుర్గం గ్రామ మండల పరిషత్ ఆదర్శ పాఠశాల నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సర్పంచ్ సాకే రామాంజనేయులు





**అనంతపురం :** నార్పల మండలం దుర్గం గ్రామ ఆదర్శ పాఠశాల యందు అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం ఘనంగా జరిగాయని పాల్గొన్న సర్పంచ్. సాకే రామాంజనేయులు.యోగ చేశారు అనంతరం పాఠశాల ఆవరణం నందు పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటారు ఈ సందర్భంగా సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ యోగా చేయడం వలన ఈ సమస్యలన్నీ దూరంచేస్తుందని యోగం ఆత్మజ్ఞానం అంతర్గత శాంతిని పొందడానికి ఒక మార్గం శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది.యోగాతో ఒత్తిడి ఆందోళన తగ్గుతాయి దీని వలన మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.ధ్యానం ద్వారా మానసిక ఏకాగ్రతను పెరుగు తుంది.గుండె, ఊపిరితిత్తులు, జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి మెరుగుపరుస్తుంది రోగనిరోధక శక్తినిబలపరుస్తుంది.తద్వారా అనారోగ్య సమస్యలు దరిచేరవు.యోగా నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుందని అలసట, చికాకును తగ్గిస్తుందని ఇది వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదించేలా చేసి చురుగ్గ యోగా చేస్తే ఈ సమస్యలన్నీ దూరం ఉంచుతుందని ఆత్మను సమతులనంలో ఉంచుతుందని ప్రతి రోజు 30 నిమిషాల పాటు యోగాన్ని చేస్తే మంచి ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ నారపరెడ్డి హెచ్ఎం బి రామాంజనేయులు ఉపాధ్యాయ బృందం వెంకటేశ్వర్లు రమేష్ రెడ్డి ఇందిరా జనార్ధన్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ సాకే ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులపై బలవంతపు ఫీజుల వసూళ్లపై తగిన చర్యలు తీసుకోవాలి

**ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ డిమాండ్ ఆర్.టి.ఇ విద్యాహక్కు చట్టం - 2009 సెక్షన్ 12(1)(సి) ప్రకారం ఉచిత సీట్లు పొందిన విద్యార్థులను ఫీజులు కట్టాలి అని వేధిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాల పై తగు చర్యలు తీసుకోవాలి**



**పీలేరు :** ఆర్.టి.ఇ విద్యాహక్కు చట్టం – 2009 సెక్షన్ 12(1)(సి) ప్రకారం ఉచిత సీట్లు పొందిన విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్ మదనపల్లి డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మరియు పీలేరు మండల విద్యా శాఖ అధికారి అయినటువంటి లోకేశ్వర్ రెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ గత సంవత్సరం విద్యాహక్కు చట్టం (ఆర్.టి.ఇ) – 2009, సెక్షన్ 12(%×%) (సి) ప్రకారం ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో ఉచితంగా చేరిన విద్యార్థులకు 25% రిజర్వేషన్ కింద అడ్మిషన్లు కల్పించబడ్డాయి అని అయితే, కొంతమంది ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆ విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజులు కట్టమని వేధిస్తున్నాయి అని తెలియజేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాల తీరు ఆర్.టి.ఇ చట్టానికి విరుద్ధంగా ఉన్నాయి అని అన్నారు. 2009లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఈ చట్టం లక్షలాది గిరిజన, దళిత, పేద విద్యార్థులకు ఒక వెలుగు చూపింది. కానీ ఇప్పుడు పాఠశాలల యాజమాన్యాల తప్పుదోవ చర్యల వల్ల ఆ లక్ష్యం భగ్నమవుతోంది అని అన్నారు. కావున రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు అటువంటి పాఠశాలలపై శాఖ పరమైన చర్యలు తీసుకొని ఆ విద్యార్థుల తల్లిదండ్రులకు అండగా నిలవాలని ఎన్.ఎస్.యూ.ఐ తరపున విన్నవించుకున్నట్టు తెలియజేశారు. ఆర్.టి.ఇ కింద అడ్మిషన్ పొందిన విద్యార్థుల పేర్లు గుర్తించి, వారికి ఎటువంటి ఫీజులు విధించరాదని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి డిమాండ్ విద్యాశాఖ అధికారుల ను డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధ్యత తప్పిన యాజమాన్యాలపై గుర్తింపు రద్దు చేసే వరకు కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

# మితిమీరితున్న అగ్రవర్ణాల దాడులు బలైపోతున్న దళితులు పట్టించుకోని పోలీస్ అధికారులు



**అనంతపురం :** సింగనమల నియోజకవర్గం మార్పుల మండలం దుర్గమ్మ గ్రామంలో మాదిగ చంద్ర పై బోయ కులస్తులు తీవ్రంగా దాడి చేశారు. 7వేలు అప్పు తీర్చలేదని మాదిగ చంద్ర పై బోయ కులానికి చెందినరమేష్ బోయ అఖిల్ బోయ అనిల్ ఇంకా ముగ్గురు కలసి దాడి చేశారని బాధితుడు మాదిగ చంద్ర ఆవేదన వ్యక్తం చేశారు కట్టెలతోను. రార్డుల తోనూ. విచక్షణారహితంగా బాధడంతో మాదిగ చంద్ర సోమ్మసిల్లి పడి పోవడంతో చనిపోయాడని వదిలి వెళ్ళినారని ఎడమ చేయి విరిగినది. చెవ్వు కు గాయం తగిలి 12 కుట్లు పడినాయి. ఇంటి మీదికి కూడా దాడి చేయడానికి ప్రయత్నించడం జరిగినదని గ్రామస్థులు అడ్డుకోవడంతో వెనక్కు వెళ్లిపోయారని ఎవరు లేకుంటే కచ్చితం గా చంపే వారని మాదిగ చంద్ర తెలిపారు గాయపడిన వ్యక్తిఏడు రోజులు అవుతున్న ముద్దాయిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కానీ అటెం టు మర్డర్ కేస్ కానీ నమోదు చేయకుండా. పంచాయతీ రాజి పేర్లతో కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు 15వ తేది కుప్పం నియోజకవర్గంలో ఎలాగైతే దాడి చేశారో అలాగని దాడి చేసినట్టు దుర్గం గ్రామస్తులు చెబుతున్నారు,కేసులు కట్టకపోవడంతో నార్పల మండలంలో ఈ మధ్యకాలంలో దాడులు దళితులపైన అధికమవుతున్నాయని ఇంటలిజెంట్ పోలీస్ అధికారులు కూడా ఇలాంటి విషయాలలో పై అధికారులకు తెలిపే విషయాన్ని పై విఫలమైనారని తెలియజేస్తున్నాం.వెలుగులోకి రానివి కోకోనలుగా నార్పల మండలంలో జరుగుతున్నాయని అధికంగా సింగనమల నియోజకవర్గంలో దళితులపైన దళిత నాయకుల పైన దాడి చేసినప్పటికీ ఆధారాలతో పాటు వీడియోల రూపంలో ఉన్నప్పటికీ కేసులు కట్టకుండా పంచాయతీలు చేసి రాజీ కమ్మ ని ఒత్తిడి చేస్తున్నారని పోలీసుల నిర్లక్ష్యానికి దళితులు చనిపోవాల్సిందేనా ఇప్పటికైనా జిల్లా ఎస్పీ.స్పందించాలనితెలియజేస్తున్నామని దీన్ని ఎస్సి సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల చిన్న డిమాండ్ చేశారు

# ఆరోగ్య, సుసంపన్న, ఆనంద ఆంధ్ర ప్రదేశ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు



**కర్నూలు జిల్లా :** శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జిల్లా అధికారులు,యోగభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా మరియు సంపన్నంగా ఉండాలన్నది ముఖ్యమంత్రి గారి ఉద్దేశం అన్నారు..అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే ముందుగా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించిందన్నారు..అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా మన రాష్ట్రం ఒక రికార్డును సృష్టించిందన్నారు...రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల 39 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకుంటే అందులో అత్యధికంగా కర్నూలు జిల్లా నుండి 12 లక్షల 76 వేల మందిని రిజిస్ట్రేషన్ చేయగలిగామన్నారు.. నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు, పారిశుద్ధ్య కార్మికులు, ఉద్యోగస్తులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు.. దాదాపుగా 5 వేల 287 వెన్యూ లలో శిక్షణ కార్యక్రమాలను ఇచ్చామన్నారు..జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో యోగా కు సంబంధించిన పోటీలు నిర్వహించామని, జిల్లా నుండి రాష్ట్ర స్థాయిలో కూడా పోటీలలో పాల్గొన్నారని, పోటీల్లో గెలుపొందిన వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.. థిమాటిక్ యోగా కార్యక్రమంలో భాగంగా జూన్ 17 వ తేదీ కర్నూల్ అవుట్డోర్ స్టేడియంలో 5 వేల మందితో ఇదే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు... అదే విధంగా 3 పర్యాటక ప్రదేశాలలో కూడా 2 వేల 300 మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు..గ్రామ సచివాలయ సిబ్బంది నుండి జాయింట్ కలెక్టర్ వరకు అందరూ నెల రోజుల పాటు కృషి చేశారని, కలెక్టర్ ఈ సందర్భంగా వారందరికీ అభినందనలు తెలిపారు. అలాగే యోగా మాస్టర్లు కూడా ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషి చేశారని కలెక్టర్ అభినందించారు.. యోగాను ఆపకుండా, ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క పౌరుడు సర్టిఫికెట్ ను తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు...కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులు,మహిళలు, అధికారులు అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు..అనంతరం 3 వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలతో కలెక్టర్ అందరితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి మొక్కలు అందచేశారు.. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,విద్యాసంస్థల అధినేత కె.వి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు



**దుగ్గొండి :** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలను దుగ్గొండి మండల కేంద్రంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుసారాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ హాజరై ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషిచేసిన గొప్ప మేధావి జయశంకర్ సార్ అన్నారు. ఉద్యమంలో మేధావి వర్గాన్ని ప్రభావితం చేసి రాష్ట్ర ఆవిర్భావానికి తన జీవితాంతం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు కామిశెట్టి ప్రశాంత్, గుండెకారి రవీందర్, రంగారావు, యాదగిరి సుధాకర్, తోగురు వెంకటేశ్వర్లు, ఎండి అక్బర్, పులి రమేష్, మధు, తోగరు ప్రవీణ్, కక్కెర్ల ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు పెన్షన్ పెంపు.. జూలై నుంచే అమలు



**బీహార్** మహిళలకు సామాజిక పెన్షన్‌ను పెంచారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి సర్కారు పెన్షన్ల పెంపు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రూ.400 గా ఉన్న పెన్షన్‌ను ఇప్పుడు రూ.1100 లకు పెంచారు. పెరిగిన పెన్షన్ జూలై నెల నుంచే అమలులోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.ఈ విషయాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. సామాజిక భద్రతా పెన్షన్ పథకం కింద వృద్ధ మహిళలు, వికలాంగ మహిళలు, వితంతు మహిళలకు నెలనెలా ఇచ్చే పెన్షన్‌ను రూ.400 నుంచి రూ.1100 కు పెంచుతున్నామని తెలియజేస్తున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని నితీశ్‌కుమార్ పేర్కొన్నారు.అర్హులందరూ జూలై నుంచే పెరిగిన పెన్షన్ అందుకుంటారని సీఎం తెలిపారు. అర్హులందరి బ్యాంకు ఖాతాల్లో జూలై 10న పెన్షన్ డబ్బులు పడుతాయని తాను హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు. ఈ పెన్షన్‌ల పెంపుతో రాష్ట్రంలోని 1,09,69,255 మంది లబ్ధిదారులకు మేలు జరుగనుందని సీఎం నితీశ్ కుమార్ వెల్లడించారు.

## ప్రతి రోజు ఉచితంగా యోగా నేర్పించేందుకు సిద్ధం : యోగా గురువు డాక్టర్ రాజరత్నాకర్



**మెట్‌పల్లి, జూన్ 21 :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మెట్‌పల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వరరావు అన్నారు. యోగా దినోత్సవంలో భాగంగా శనివారం మెట్‌పల్లి కోర్టు ఆవరణలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఒక రోజు కాకుండా ప్రతీరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యపరంగా అనేక ప్రయోజనాలు పొందవచ్చన్నారు.యోగా గురువు డాక్టర్ రాజరత్నాకర్ న్యాయవాదుల చేత యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా యోగా గురువు మాట్లాడుతూ.. న్యాయవాదులకు ఉచితంగా ప్రతిరోజు యోగా నేర్పించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. అనంతరం యోగా గురువును న్యాయమూర్తులు, న్యాయవాదులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సి విల్ కోర్టు జడ్జి అరుణ్ కుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంటి మోహన్ రెడ్డి ,ఉపాధ్యక్షుడు రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని గుర్తు చేస్తున్న రేవంత్: హరీశ్ రావు



**హైదరాబాద్:** పాలన గాలికి వదిలేసి, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకున్నదని సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. రైతుల నుంచి ప్రజా ప్రతినిధుల వరకు కేసుల పేరుతో అందరినీ వేధిస్తూ రాక్షసానందం పొందుతున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే రేవంత్, ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని గుర్తు చేస్తున్నడని మండిపడ్డారు. కేసులు, అరెస్టులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవన్నారు. మీ వైఫల్యాలను నిలదీస్తామని, నమ్మించి నయవంచన చేసిన మీ మోస పూరిత వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని స్పష్టం చేశారు. అక్రమంగా అరెస్ట్ చేసిన కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## నేర నివారణలో సీసీ కెమెరాలది కీలక పాత్ర : ఎమ్మెల్యే పద్మావతి



**కోదాడ, జూన్ 21 :** నేర నివారణలో సీసీ కెమెరాలది కీలక పాత్ర అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శనివారం కోదాడ పట్టణ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో రూ.27.50 లక్షలతో ఏర్పాటు చేసిన 73 సీసీ కెమెరాల పోలీస్ కంట్రోల్ రూమ్‌ను జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని శాంతి భద్రతలను పరిరక్షించాలన్నారు. సీసీ కెమెరాల ఉపయోగంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. నేరస్థులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. రాత్రి సమయాల్లో అల్లరి మూకలను, సంఘ విద్రోహ శక్తులను, ప్రమాదాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సీఐలు శివశంకర్ నాయక్, రజితా రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, భరత్ రెడ్డి, డాక్టర్ సుబ్బారావు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, నాగుబండి రంగా, డాక్టర్ అందే సత్యం, మేళ్లచెరువు కోటేశ్వరరావు, కొమరగిరి రంగారావు పాల్గొన్నారు

## అక్రమ సంబంధం..ఆ పై అనుమానంతో మహిళ హత్య.. నిందితుడి అరెస్ట్



**జోగులాంబ గద్వాల :** జిల్లాలోని కేటీ దొడ్డి మండలం పాతపాలెం గ్రామంలో జరిగిన మహిళ హత్య కేసులో పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ మొగులయ్య విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈనెల 16న రంగస్వామి అనే వ్యక్తిని అరెస్ట్ చేసి విచారించగా హత్య చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు.అనిత, రంగస్వామి మధ్య కొద్దిరోజులుగా అక్రమ సంబంధం ఉండగా ఇటీవల అనిత తీరులో మార్పు గమనించిన రంగస్వామి ఆమెను అనుమానించి గొంతు నులిమి హత్య చేసి ఆత్మహత్యగా చిత్రికరించాడని డీఎస్పీ తెలిపారు. కేటీ దొడ్డి పోలీసులు అనుమానస్పద కేసుగా నమోదు చేసుకుని విచారణ చేపట్టగా రంగస్వామి హత్య చేసినట్టు అంగీకరించాడని వివరించారు. నిందితుడిని అరెస్ట్ చేసిరిమాండ్ కు తరలిస్తునట్టు వెల్లడించారు.

## ఫోన్ ట్యాపింగ్ తో జీవితాలను నాశనం చేసిన కేసీఆర్ : బండి సంజయ్

**-సిరిసిల్ల కేంద్రంగానే ఫోన్ ట్యాపింగ్ జరిగింది**
**-ప్రభాకర్ రావుకు అమాయకుల ఉసురు తగులుతుంది**
**-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్, :** ఫోన్ టాపింగ్ తో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక మంది జీవితాలను నాశనం చేశారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిపక్ష నాయకులతో పాటు సొంత పార్టీ నాయకుల ఫోన్ నెంబర్లు సైతం ట్యాపింగ్ చేయించిన చేసిన దుర్మార్గుడన్నారు. దీనివెనుక ఎవరున్నారో ప్రజలందరికీ తెలుసమని, అనేక మంది ఉసురు పోసుకున్న దుర్మార్గుడు ప్రభాకర్ రావు అన్నారు. నాతోసహా బీజేపీ నేతలందరి ఫోన్లను ట్యాప్ చేశారన్నారు. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ తోపాటు జడ్జిలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికార్ల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని, అనుమానం పుట్టినంకే కేసీఆర్ పుట్టారన్నారు. అందుకే సొంత పార్టీ నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేశారన్నారు.జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని, గతంలో కాంగ్రెస్ కూడా ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరపాలనిఅందుకే సొంత పార్టీ నేతల ఫోన్లను కూడా ట్యాప్ డిమాండ్ చేశారని అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం సిబిఐ విచారణ కోరడం లేదన్నారు. కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని ఏసీబీ రాధాకిషన్ రావు వాంగ్మూలమిచ్చినా కేసీఆర్ కు ఎందుకు నోటీసులివ్వలేదన్నారు. కేసీఆర్ కు, కేటీఆర్ కు నోటీసులివ్వడానికి ఎందుకు వెనుకాడుతున్నారని, మీ ఇద్దరి మధ్యనున్న రహస్య ఒప్పందమేంటన్నారు. నాపై కేసీఆర్ ప్రభుత్వం 109కేసులు పెట్టిందని, సీఎం ఆఫీస్ ను అడ్డాగా చేసుకుని మేం ఫోన్ లో మాట్లాడుకునే విషయాలన్నీ విన్న నీచుడు ప్రభాకర్ రావు అన్నారు. ప్రభాకర్ రావుకు రాచ మర్యాదలు ఇవ్వడం ప్రభుత్వం మానుకోవాలన్నారు.ప్రభాకర్ రావు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాడని నేను 100 సార్లు చెప్పానన్నారు. టెన్త్ హిందీ పేపర్ లీక్ పేరుతో అర్ధరాత్రి ఇంట్లోకి వచ్చిన పోలీసులు నేను నైట్ డ్రస్ తో ఉన్నానని తెలిసినా ప్రభాకర్ రావు ఆదేశాలతోనే నన్ను అరెస్ట్ చేశారన్నారు. ప్రభాకర్ రావుతో పోలీసులు ఇదే విషయంపై ఫోన్ లో మాట్లాడుతుంటే స్వయంగా నేనే విన్నానన్నారు.కేసీఆర్ పాలనలో మీడియాసహా అందరి ఫోన్లను ట్యాప్ చేశారు..జర్నలిస్టులు సైతం వాట్సాప్, ఫేస్ టైం, సిగ్నల్ ద్వారా మాట్లాడుకునే దుస్థితి తీసుకొచ్చారన్నారు. వాట్సాప్ కాల్ ను కూడా ట్యాప్ చేసిన మూరు?డు ప్రభాకర్ రావు అన్నారు. కాంగ్రెస్, బిజెపి ప్రజా ప్రతినిధులు నాయకులతో పాటు అధికారుల ఫోన్లను సైతం ట్యాప్ చేశారు.కేసీఆర్, కేటీఆర్ లను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరింది, అందుకే కేసీఆర్, కేటీఆర్ లకు నోటీసులివ్వడం లేదు. ప్రభాకర్ రావు అమెరికా నుండి ఇండియాకు వచ్చే ముందే కేటీఆర్ యూఎస్ వెళ్లింది నిజం కాదా. కేటీఆర్ అమెరికా వెళ్లిన తరువాతే ప్రభాకర్ రావు ఇండియాకు వచ్చి సరెండర్ అయ్యారు బీఆర్ఎస్ ను గద్దె దించింది బీజేపీ పార్టీయే..కేసీఆర్ మెడలు వంచేలా పోరాటాలు చేసింది బీజేపీ. బీఆర్ఎస్ తో అండర్ స్టాండింగ్ ఉంటే ఎందుకు పోరాటాలు చేస్తాం. కాంగ్రెస్ గులాబీ పార్టీ మాదే ఒప్పందం కోరడం వల్లే కేసీఆర్ కేటీఆర్ లకు నోటీసులు ఇవ్వడం లేదన్నారు.ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణకు మేం సిద్ధం%%కేంద్రం నేరుగా సీబీఐ విచారణ జరిపే అవకాశం లేదు. లేకుంటే ఎప్పుడో ఫోన్ ట్యాపింగ్ నిందితులందరినీ గుంజుకుపోయి చట్ట ప్రకారం బొక్కలో వేసే వాళ్లం. ప్రభాకర్ రావు తో పాటు కేసీఆర్ కుటుంబాన్ని గల్లా పట్టి ఈడ్చుకు వెళ్లి బొక్కలో పెట్టేవాళ్ళమని బండి సంజయ్ అన్నారు.

## ఇకపై ఏటా 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య



**హైదరాబాద్ :** అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద విదేశాల్లో విద్యనభ్యసించేందుకు ఇక నుంచి ఏడాదికి 500 మందికి అవకాశం కల్పించనున్నారు. అందుకు సంబంధించిన ఫైలుపై తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు, గిరిజన అభివృద్ధి, దివ్యాంగుల, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ తొలి సంతకం చేశారు. సచివాలయంలో 2వ అంతస్తులోని తన చాంబర్‌లో మంత్రిగా శనివారం ఉదయం ఆయన బాధ్యతలను స్వీకరించారు.అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 844 మంది దివ్యాంగులకు రూ.5 కోట్లతో స్వయం ఉపాధి కల్పించే యూనిట్ల మంజూరు, అదేవిధంగా దివ్యాంగులకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి తద్వారా 2367 మందికి 3.50 కోట్లను పంపిణీ చేసే ఫైలుపై సంతకం చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కీమ్ ద్వారా ఇప్పటివరకు ఏటా 210 మంది ఎస్సీ విద్యార్థులకు విదేశాల్లో ఉన్నతవిద్యా అభ్యాసానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇప్పుడు విద్యార్థుల సంఖ్యను 500 లకు పెంచారు.అందుకు సంబంధించిన ఫైలుపై కూడా మంత్రి సంతకం చేశారు. అదేవిధంగా మేడారం జాతరలో ఏర్పాట్లకు సంబంధించిన రూ.45 కోట్ల పనులకు, రూ.79.61 కోట్లతో గిరిజన విద్యాలయాల మరమ్మతు పనులకు, మినీ గురుకులాల నిర్వహణకు 17.18 కోట్లను, అదేవిధంగా ఐఐటీ, నీట్‌లో ర్యాంకులను సాధించిన 100 మంది గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించేందుకు ఆమోదం తెలిపారు. అనుమతులు మంజూరు చేశారు.బాధ్యతలను స్వీకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, సంజయ్‌కుమార్, ధర్మపురి నియోజకవర్గ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు.

## కోటి ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌దే : ఎస్‌కే నయీం



**కోదాడ, జూన్ 21 :** అన్నదాతలను రాజును చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి కోటి ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దే అని బీఆర్ఎస్ కోదాడ పట్టణాధ్యక్షుడు ఎస్‌కే నయీం, పార్టీ సీనియర్ నాయకుడు పైడిమర్రి సత్యంబాబు అన్నారు. కాళేశ్వరం భారీ ఎత్తిపోతల పథకం ఆవిష్కరించబడి ఆరు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా కోదాడ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి, జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం అని కొనియాడారు. గోదావరి నది నుంచి వృథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని ఈ ఎత్తిపోతల పథకం ద్వారా ఒడిసిపట్టి రాష్ట్రంలోని బీడు భూములకు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌ది అన్నారు.ఈ ఎత్తిపోతల పథకాన్ని ప్రపంచ వ్యాప్తంగా హర్షిస్తుంటే, అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు విమర్శించడం శోచనీయమన్నారు.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. వాస్తవాలు ప్రజలకు అర్థమయ్యాయని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేదర లలిత, పిట్టల భాగ్యమ్మ, కర్ల సుందర్ బాబు, అలవాల వెంకట్, చింతల నాగేశ్వరరావు, ఉపేందర్ గౌడ్, అబూబకర్, శ్రీనివాసరావు, నరసయ్య, షాకీర్, గంధం శీను, కుడుమల సైదులు, క్రాంతి, ఖాసిం, యేసు పాల్గొన్నారు.

## బ్లాక్‌మెయిల్ చేసినందుకే కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేశారు



**హైదరాబాద్:** హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ఖండిస్తున్నందుకు సిగ్గుండాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. పైసల దందాలో కౌశిక్‌రెడ్డి అరెస్ట్ అయ్యారని ఎద్దేవా చేశారు. కేటీఆర్, హరీష్‌రావు ఒక్క దొంగకి సపోర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి ఏమైనా ఉద్యమం చేశారా అని ప్రశ్నించారు. పైసల కోసం క్రషర్ వాళ్లని బ్లాక్‌మెయిల్ చేసినందుకు కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేశారని చెప్పారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్.కౌశిక్‌రెడ్డిది బ్లాక్‌మెయిల్ చరిత్ర అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆరోపించారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుంచి కౌశిక్‌రెడ్డి చాలా పైసలు తీసుకున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దొంగలను బయట దేశాలకు పంపించినట్లుగా కౌశిక్‌రెడ్డిని కూడా దేశం దాటించాలని చూశారని ఆరోపించారు. ఇవాళ(శనివారం) గాంధీభవన్‌లో బల్మూరి వెంకట్ మీడియాతో మాట్లాడారు. తమ ఎమ్మెల్యే బ్లాక్ మెయిలర్ అని హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు బాధ పడుతున్నారని చెప్పారు. హుజూరాబాద్ ప్రజలు సైతం కౌశిక్‌రెడ్డిని గెలిపించినందుకు చాలా బాధపడుతున్నారని పేర్కొన్నారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్.కేటీఆర్,హరీష్‌రావులు దొంగలకు సపోర్ట్ చేయొద్దని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హితవు పలికారు. మీరు చేసిన దొంగతనాలు బయట పడతాయని బావ బామ్మర్దులు బనకచర్ల విషయంలో ముందుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బనకచర్ల విషయంలో జగన్‌తో లోపాయికారి ఒప్పందాలు చేసుకుంది మీరు కాదా అని ప్రశ్నించారు. బావ బామ్మర్దులకు దమ్ము ధైర్యం ఉంటే బనకచర్ల విషయంలో ప్రమాణం చేయాలని బల్మూరి వెంకట్ సవాల్ విసిరారు. వాసాలమర్రిలో ఆగమ్మకు ఇల్లు ఇస్తామని మాజీ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని.. ఆ హామీ ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. కేసీఆర్ పేపర్ టైగర్ అని ఎద్దేవా చేశారు. ఆగమ్మకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రజలను మోసం చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు.

## సిద్దిపేట జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**హుస్నాబాద్ టౌన్, జూన్ 21:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా శనివారం సిద్దిపేట జిల్లావ్యాప్తంగా యోగా డేను ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్‌లో పలు ప్రాంతాల్లో యోగా దినోత్సవం నిర్వహించారు. స్థానిక హుస్నాబాద్ కోర్టులో జరిగిన యోగా దినోత్సవాల్లో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి రేవతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిత్యం యోగా చేయడం అలవాటు చేసుకోవాలని మనతోపాటు మన పిల్లలకు సైతం యోగాను నేర్పించాలని సూచించారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శారీరక అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా , మానసిక ప్రశాంతత పొందవచ్చని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యోగాలో పాల్గొన్నారు పట్టుమని పది చేయడానికే జనాలకు ముచ్చెమటలు పడుతుంటాయి. కానీ వరుసగా 50కి పైగా పుష్ అప్స్ చేయాలంటే మాత్రం వణుకు తప్పదు. కానీ ఈ ఫీట్‌ను తమిళనాడు గవర్నర్ సునాయాసంగా పూర్తి చేశారు. 73 ఏళ్ల వయసులో పుష్ అప్స్ చేసి వయసు తనకు అసలు అడ్డంకే కాదని నిరూపించారు. మానసిక శారీరక ఒత్తిళ్లను యోగా దూరం చేస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని జడ్జి రేవతి చెప్పారు. అలాగే స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యోగ దినోత్సవం లో మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ ఐలైన అనిత ఆధ్వర్యంలో, ఎల్లమ్మ చెరువు కట్టపై ఎం ఎం డి గ్రూప్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం నిర్వహించగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, న్యాయవాది సాయిని మల్లేశం, సబ్బని శ్రీదేవి, నీలం సంపత్ కుమార్ తో పాటు పలువురు హాజరయ్యారు.గజ్వేల్, జూన్ 21 : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ ఆవరణంలో యోగా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా సెయింట్ మెరీస్ విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. పాఠశాల విద్యార్థులు యోగాసనాలు వేసి ఆకట్టుకున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో యువకులు యోగాసనాలు వేశారు.దౌల్తాబాద్ మండలంలో ఘనంగా యోగా దినోత్సవం దౌల్తాబాద్ మండలంలోని అన్ని పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఘనంగా యోగా డేను నిర్వహించారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు మాట్లాడుతూ.. యోగా అనేది శారీరక దృఢత్వానికి, మానసిక ఒత్తిడిని తగ్గించడానికి చాలా తోడ్పడుతుందన్నారు.యోగా ఆరోగ్యంగా ఉండడానికి మంచి ఔషధంలా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రతి రోజు యోగా చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు యోగాలో ముందుండాలని.. ప్రతిరోజు ఉదయం యోగా చేయడం ద్వారా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## విద్య హక్కు చట్ట ప్రకారం విద్యాసంస్థలలో పేద విద్యార్థులకు 25% సీట్లు కేటాయించాలి



**మిర్యాలగూడ డివిజన్ : జూన్ 21,** : నల్గొండ జిల్లా మిర్యాలగూడ బీసీ విద్యార్థి సంఘ%శీ% జిల్లా అధ్యక్షులు గాదగోని మహేష్ గౌడ్ పట్టణంలో ట్రస్మా ఫేజ్ ఒకటవ పట్టణ అధ్యక్షులు శ్రీ బొడ్డుపల్లి వరప్రసాద్ ని మర్యాద పూర్వకంగా కలిసి ప్రవేట్ విద్యాసంస్థలల్లో పేద విద్యార్థులకు ఉచితంగా 25% సీట్లు కేటాయించాలని కోరిన ఎస్సీ ఎస్టీ, బిసి మైనారిటీ నాయకులు. ఈ కార్యక్రమంలో టి ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరంగి సురేష్, మైనార్టి రాష్ట్ర నాయకులు సయ్యద్ ఫారూఖ్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఇస్లావత్ సైదా నాయక్, లావూరి రవీందర్ నాయక్, బీసీ విద్యార్థి సంఘ%శీ% జిల్లా అధ్యక్షులు గాదగోని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చెంగల సురేష్ గౌడ్ (బీజేవైఎం) మృతుదేహానికి నివాళి అర్పించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ



**వర్ధన్నపేట ప్రతినిధి: జూన్ 21,** వర్ధన్నపేట మండలం కాట్రాల గ్రామాని కి చెందిన చెంగల సురేష్ గౌడ్ బీజేపీ మండల యువ మోర్చా అధ్యక్షులు నిన్న సాయంత్రం కులవృత్తి నిమిత్తం తాటిచెట్టు ఎక్కుతున్న క్రమం లో ప్రమాదవశాత్తు తాటిచెట్టు నుండి జారిపడి మృతి చెందగా,శనివారం ఎం.జి.ఎం ఆసుపత్రి లో మృతుదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించిన అనంతరం సురేష్ గౌడ్ మృతు దేహాన్ని ఆసు పత్రి నుండి ఇంటికి అంబులెన్స్ లో తరలించి, ఇంటికి దగ్గర వారి కుటుంబ సభ్యులను ఓదా ర్చి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ,మాజీ శాసనసభ్యులు ధర్మ రావు,హన్మకొండ జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షురా లు రావు పద్మ , తిరుపతి రెడ్డి, రాయపురం కుమార స్వామి, రావుల కిషన్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## యోగతో సంపూర్ణ ఆరోగ్యం..

### సూపరిండెంటెంట్ డాక్టర్ శివరాం





**కల్వకుర్తి:జూన్ 21 :** ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో సూపరిండెంటెంట్ డాక్టర్ శివరామ్ ఆధ్వర్యం లో డాక్టర్లలకు,సిబ్బంది కి యోగాసనాలు వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తరగని గని యోగా అని అన్నారు. సాధారణం గా యువతలో చాలా మంది జిమ్ లకు వెళ్ళడానికి ఇష్టం చూపుతారు. అది శారీరక దృఢత్వం కోసం ఉపయోగపడుతుందని అన్నారు.యోగా వ్యాయామ మే కాదు శరీరం, మనస్సు,ఆత్మ మూడింటిని సమతుల్యంగా ఉంచేందుకు యోగా ఎంతగానో దోహదపడు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ యశోద,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ



**వర్ధన్నపేట ప్రతినిధి: జూన్ 21,** అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట మండల కేంద్రంలో కార్యక్రమ కన్వీనర్ రాయపురపు కుమారస్వామి ఆధ్వర్యం లో బీజేపీ పార్టీ ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొన్నారు.వారితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాది తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్య క్షులు కొండేటి సత్యం ,నాంపల్లి యాకయ్య, కార్యక్రమం కోకన్వీనర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మైస రాము, సోమిరెడ్డి, అన్ని గ్రామాల నుండి బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో సిపిఎం పార్టీకి అనుసంధానంగా ఉన్న సిఐటియు జిల్లా నాయకులు రాజీనామా

### వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిఐటియు కు రాజనామా



**వరంగల్ జిల్లా కరీమాబాద్ జూన్ 21 :**సిఐటియు వరంగల్ జిల్లా అధ్యక్ష - కార్యదర్శులు మాలోతు సాగర్, ముక్కెర రామస్వామ సిఐటియుకు రాజనామా చేస్తున్నామని
మేము గత మూడు సంవత్సరాల నుండి వరంగల్ జిల్లాలో సిఐటియు అభివృద్ధి కోసం కార్మికుల పక్షాన నిలబడి రాజీలేని పోరాటం చేస్తూ ఉంటే, సిఐటియు నిర్మాణానికి విరుద్ధంగా పనిచేస్తున్నారని కక్షపూర్వకంగా తప్పుడు స్టేట్మెంటు రాష్ట్ర నాయకత్వానికి ఇచ్చి ప్రధాన బాధ్యతల నుండి తొలగించారు.సిఐటియు నిర్మాణానికి ఎక్కడ మేము వ్యతిరేకంగా పని చేయలేదు. కావాలని కార్మికులతో సంబంధం లేని వారిని ప్రోత్సహించుకుంటూ లేనిపోని అబండాలు మోపారు. అందుకోసమే 2025 జూన్ 6న మా రాజనామా లెటర్ ను రాష్ట్ర నాయకత్వానికి అందజేశాము. నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజా సేవే లక్ష్యంగా ఉన్న మమ్మల్ని మా సేవల్ని గుర్తించకుండా మాపై నిరాధారమైన ఆరోపణలు చేశారని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. నిజాయితీ నిప్పులాంటిదని ఏ రోజుకైనా అది నిరూపితం అవుతుందని అన్నారు. భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రకటిస్తామని ముక్కెర రామస్వామి మాలోత్ సాగర్ అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదోళ్ల సొంతింటి కల సాకారం..

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ ఆదేశాల మెరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పత్రాలు అందజేత... బెజ్జుర్ మండలం అధ్యక్షులు. బుస శంకర్ యాదవ్...

**బెజ్జుర్:జూన్ 21:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జుర్ మండలం పరిధిలోని మార్తిడి,లంబాడి గూడ గ్రామలలో ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలోముగ్గులు, మార్టిడిలో 22మందిఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారుల పత్రాలు లంబాడిగూలో 7గురి కి,, అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని మండలం అధ్యక్షులు శంకర్ యాదవ్ అన్నారు. నిరుపేదల సొంతంటి కల సాకారం ప్రజా ప్రభుత్వ యొక్క లక్ష్యం అని.ఇందులో ఎవరైనా దళారులు చేతివాటం ప్రయోగిస్తే కఠినచర్యలు ఉంటాయని అని హెచ్చరించారు. ఇండ్లు లేని ప్రతి నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తాం అని దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలోకార్యదర్శి గురుదాస్,, ఏ ఈ సాహిల్ మహ్మద్. డైరెక్టర్ ఆత్రం రాజన్న, మండలం అధ్యక్షులు బుస శంకర్ యాదవ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు.ఉమ్మెరా లింగయ్య, కమల, దుర్గయ్య, వాజీద్,బీమక్కా, కవిత దూపం. కాంగ్రెస్ కార్యకర్తలు,



గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## భూ కబ్జాదారునిపై ఎమ్మార్వో కు గ్రామస్తుల ఫిర్యాదు...

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: జూన్ 21,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కన్నెపల్లి గ్రామంలో గత 50 సంవత్సరాల నుండి హనుమాన్ ఆలయ ఉంది.ఆ ఆలయ అభివృద్ధి కొరకు ఆలయం పక్కనున్న ఎకరం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించడం జరిగింది. ఆ ప్రభుత్వ స్థలని అబ్దుల్ ఆలం %ూ/శీ% అబ్దుల్ సలాం అనే వ్యక్తి ఆ భూమిని స్థలం నాదని ఆలయ స్థలాన్ని కబ్జా చేసి చుట్టు పెన్షన్ పిల్లర్లు పెట్టుకొని భూమి నాదే అంటూ గ్రామ ప్రజలు చెప్పిన వినిపించుకోకపోయే సరికి దాంతో కన్నెపల్లి గ్రామస్తులందరూ దాదాపుగా 250 మంది వచ్చి కౌటాల మండలంలోని తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆ ప్రభుత్వ స్థలాన్ని ఆలయానికి ఇవ్వాలని ఈ భూమి గత 50 సంవత్సరాల నుంచి కాపాడుతున్నామని ఈ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలు తమ ఇంటి వద్దనే నిర్వహిస్తున్నారని వాపోయారు. అంగన్వాడి టీచర్లు ఇంటి వద్దనే నిర్వహించడం ద్వారా ఏ ఏ



వస్తువులు వస్తున్నాయో తెలవడం లేదని అన్ని వస్తువులు కూడా అమ్ముకోవడానికి సహకారంగా ఉంటుందని వివరించారు. కౌటాల మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు పాఠశాల



ఆవరణలో నిర్మించి అందులోనే సామాగ్రి నిల్వచేసేలా చూడాలని గ్రామస్తులు రాతపూర్వకంగా రెండు పత్రాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దుర్గం మోతీరం,గ్రామ యువజన అధ్యక్షులు మోర్లె పాండురంగ్,సెండే సంతోష్, కోకోడే పెంటూ, వషాక ముండి, మందాడి జయరాం, మోర్లె శంకర్, మోర్లె గంగారం, బండారి నాందేవ్, ఆది బాపూరావు, చెన్నూరి తిరుమలేష్, మోర్లి కిష్టయ్య, లెండుగురి తిరుపతి, జునారి శంకర్, జూనాలి సత్తయ్య, శ్రీరాముల శంకర్, శ్రీరాముల చంద్రశేఖర్, నాగోషే రాజారాం, మోర్లీ పద్మా బాయ్, గుర్లీ భద్రశీల, మందాడే జ్యోతి, నిండు గురి ఇందిరా బాయ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగ దినోత్సవము పరిష్కరించుకొని పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణ నందు యోగా కార్యక్రమాలు, నిర్వహించిన ఎస్సై

**ఓదెల: జూన్ 21** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా గుర్తింపు సాధించేందుకు గాను తెలంగాణ యాంటీ నార్కోటిక్ వింగ్ ఆధ్వర్యంలో నిన్నటి నుండి ఈ నెల 26వ తేది వరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. అని, యువత డ్రగ్స్ (గంజాయి)కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ గంజాయి అలవాటు వలన ఆరోగ్యం చెడిపోయి జీవితాలు నాశనం అవుతాయని యువత క్రీడలు మరియు యోగా పై దృష్టి సాధించడం వలన మనసు ఏకగ్రతపై ఉండి చెడు అలవాట్లుకు దూరంగా ఉండవచ్చు అని, పోలీసు వృత్తి తీవ్రమైన ఒత్తిడితో కూడుకున్నది కావున రోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటామని, రోజు యోగా చేయడం వలన మనసు స్థిరంగా ఉండటం ద్వారా మానసిక ఒత్తిళ్లు తగ్గుతాయి అని, యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంతో మానసికంగా, శారీరకంగా దృఢంగా వుంటామని అలాగే యోగా అభ్యాసన వలన మన జీవితకాలాన్ని పోడిగించుకోవచ్చని తెలియజేసారు.యువత నచ్చిన రంగంలో లక్ష్యాన్ని ఎంచుకొని దానిని అందుకోవడానికి కష్టపడి పని చేయాలని, అని తెలిపినారు. చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్సై నెంబర్ 8712656514, మరియు ఎవరైనా మత్తుపార్థాలు ఉత్పత్తి చేయడం తయారు చేయడం లేదా సరఫరా చేయడం గురించి సమాచారం తెలిస్తే ఫిర్యాదు చేయడానికి 1908 కు సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్సై



హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దీకొండ రమేష్, పోలీస్ సిబ్బంది,ఏఎస్ఐ వీరస్వామి,లక్ష్మీరాజం, హెడ్ కానిస్టేబుళ్లు దేవేందర్,కిషన్, కానిస్టేబుళ్లు శంకర్, శివ శంకర్, రవి, హరీష్,రామకృష్ణ,రాజేందర్,రాము, రజిత,ధనలక్ష్మి, సుస్మిత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ కు నివాళులర్పించిన ఉద్యమకారులు

**ఓదెల: జూన్ 21** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ 15వ వర్ధంతి సందర్భంగా జయశంకర్ సార్ ఫోటోకు నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్. సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి , మలి దశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసి ప్రపంచ దేశాలకు తెలంగాణ నినాదాన్ని వినిపించారు అని 60 ఏండ్ల ఆకాంక్షకు ప్రతిరూపంగా అనుక్షణం తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా, తెలంగాణ భావజాల వ్యాప్తిని నలుదిశలా వ్యాపింపజేసిన తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ సర్ అని



కొనియాడారు.సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి తెలంగాణ ప్రజలను జాగృతపరచి, రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేశారు అని ఢిల్లీ స్థాయిలో తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించిన గొప్ప మేధావి జయశంకర్ సార్ అని అన్నారు.ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డిఉద్యమకారులకు న్యాయం చేసి అండగా నిలబడాలని కోరారు.జయశంకర్ సార్ ఆశయాలతోనే ముందుకు సాగుతామని వారి ఫొటోకు పూలమాలలు వేసి ఉద్యమకారులు అందరు కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి , చర్లపల్లి సురేష్ గౌడ్ , పలకల నరసింహారెడ్డి , పలకల కరుణాకర్ రెడ్డి , పలుగువెల్లి రవీందర్ రెడ్డి , నూతి శంకర్ , నూతి రమేష్ , పల్లపు కొమురయ్య , జి రాహుల్ , జంగా అజయ్ , రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు.....

**కల్వకుర్తి:జూన్ 21,**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇస్తున్నటువంటి రేషన్ బియ్యాన్ని మూడు నెలలకు సరిపడా ఒకే సారి ఇస్తున్న తరుణంలో, కొంతమంది రేషన్ డీలర్లు సమయపాలన పాటించకుండా ప్రజలను ఇబ్బందిలకు గురి చేస్తున్నారని, లబ్ధిదారులను మళ్లీమళ్లీ తిప్పుకుంటున్నారని రేషన్ డీలర్లు సమయపాలన పాటించే విధంగా చూడాలని కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీను గారికి వినతి పత్రం ఇచ్చారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ బియ్యం ఇచ్చినప్పుడు లబ్ధిదా రులకు రసీదులు ఇవ్వట్లేదని చివరి లబ్ధిదారుడు వరకు రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని దానికోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ప్రతిరేషన్ షాప్ లో బియ్యం అందుబాటులో ఉంచా లని ప్రతి రేషన్ షాపు వద్ద ప్రధానమంత్రి ఫోటో కనపడేలా పెట్టాలని బియ్యం తూకంలో అవకతవకలు జరగకుండా చూడా లని ఈనెల 30వ తేదీ చివరి రోజు కాబట్టి ఆ రోజు పూర్తిగా తెరిచి ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి,బోడ నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్,రూరల్ మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్,సీనియర్ నాయకులు కుడుముల రాంరెడ్డి, కృష్ణ బాలరాజ్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు అభిగౌడ్, కొల్లూరి శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి



నాప శివ,కార్యదర్శి తగుళ్ల వెంకటేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు రాఘవేందర్ సాగర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుక

**మిర్యాలగూడ : జూన్ 21,**
నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకను ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి,రాష్ట్ర కార్యదర్శి దసరా జయరాజ్ ల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో తన జీవితాన్ని అంకితం చేసిన మహానీ యుడని అన్నారు.తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరొందిన మహానీయుడు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆగస్టు ఆరు 1934 హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామ శివారు అక్కంపేటలో జన్మించారని, తెలుగు ఉర్దూ హిందీ ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారని, ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ పట్టా పొంది ప్రిన్సిపల్ గా, రిజిస్టర్ గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ అయ్యారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో




చంద్రశేఖర రావు సలహాదారులుగా మార్గదర్శి గా వెన్నంటి నిలిచారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఎన్నో పుస్తకాలు రచించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్లారా చూడాలని తరచూ చెప్పే జయశంకర్ 2011 జూన్ 21న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారని ఆయన జ్ఞాపకార్థంగా జయశంకర్ జిల్లా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోగొండి మురళి కాతోజు వినోద్ (అన్నారం), నకిరేకంటి కిరణ్,ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

## పంత్ క్రేజీ రికార్డ్.. రోహిత్-కోహ్లీని మించిపోయాడు

టీమిండియా డాషింగ్ బ్యాటర్ రిషబ్ పంత్ అరుదైన ఘనత అందుకున్నాడు. లీడ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో అతడు బౌండరీలు, సిక్సులతో రెచ్చిపోతున్నాడు. ఇదే క్రమంలో ఓ క్రేజీ రికార్డు సృష్టించాడు పంత్. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ చరిత్రలో అత్యధిక సిక్సులు బాదిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. లెజెండరీ బ్యాటర్ రోహిత్ శర్మ (56 సిక్సులు)ను పంత్ (58 సిక్సులు) దాటేశాడు. డబ్ల్యూటీసీ హిస్టరీలో అత్యధిక సిక్సులు బాదిన వారి జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు పంత్.వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌లో అత్యధిక సిక్సులు బాదిన బ్యాటర్‌గా ఇంగ్లండ్ సారథి బెన్ స్టోక్స్ (83 సిక్సులు) ఉన్నాడు. అతడు 54 మ్యాచుల్లో 83 సిక్సులతో టాప్‌లో కొనసాగుతున్నాడు. అతడి తర్వాతి స్థానంలో పంత్ (35 మ్యాచుల్లో 58 సిక్సులు) ఉన్నాడు. మూడో స్థానంలో రోహిత్ (40 మ్యాచుల్లో 56 సిక్సులు), నాలుగో స్థానంలో యంగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (20 మ్యాచుల్లో 40 సిక్సులు) ఉన్నారు. పంత్ ఇదే రీతిలో అదరగొడితే స్టోక్స్ రికార్డును అతి త్వరలో చెరిపేయడం ఖాయంగా కనిపిస్తోంది.పాత రికార్డులకు పాతర..లీడ్స్ టెస్ట్‌లో పంత్ మరో రికార్డు కూడా సృష్టించాడు. సేనా (సౌతాఫ్రికా,




ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లో అత్యధిక పరుగులు చేసిన ఆసియా వికెట్ కీపర్-బ్యాటర్‌గా పంత్ (27 మ్యాచుల్లో 1731 పరుగులు) నిలిచాడు. తద్వారా ధోని (32 మ్యాచుల్లో 1731 పరుగులు)ను అతడు దాటేశాడు. టెస్టుల్లో 3 వేల పరుగుల మార్క్‌ను అందుకున్నాడు రిషబ్. ఈ మైల్‌స్టోన్‌ను అందుకునేందుకు అతడికి 76 ఇన్నింగ్స్‌లు పట్టింది. తద్వారా కంగారూ దిగ్గజం ఆడమ్ గిల్‌క్రిస్ట్ (63 ఇన్నింగ్స్‌లు) తర్వాత అత్యంత వేగంగా 3 వేల పరుగులు బాదిన వికెట్ కీపర్‌గా అతడు నిలిచాడు. కాగా, లీడ్స్ టెస్ట్‌లో భారత్ ప్రస్తుతం 3 వికెట్లకు 397 పరుగులతో పటిష్ట స్థితిలో ఉంది. 500 పరుగుల మార్క్‌ను అందుకోవడమే లక్ష్యంగా గిల్ (139 నాటౌట్), పంత్ (88 నాటౌట్) బ్యాటింగ్ చేస్తున్నారు.

## పంత్ రేంజ్ ఇదబ్బా.. అతడి ముందు రాహుల్ చేతులు జోడించి, శిరస్సు వంచి

ఇంటర్నెట్ డెస్క్: ఇంగ్లండ్, భారత్ టెస్టు మ్యాచ్ తొలి రోజు.. ఆట ముగింపు దశకు వచ్చేసింది. అప్పటికి భారత్ స్కోరు 351/3. అద్భుత స్థితిలో ఉంది. చివరి ఓవర్‌లో క్రీజులో పంత్ ఉన్నాడు. ఇలాంటి టైమ్‌లో సాధారణంగా ఎవరైనా ఒకటో రెండో సింగిల్స్ తీసి ఆటకు ముగింపు పలుకుతారు. లేదా డాట్ బాల్స్ ఆడి ఇక చాల్లే అని అనుకుంటారు. కానీ క్రీజ్‌లో ఉన్నది పంత్ కదా. అతడి దూకుడే కాస్త డిఫరెంట్.క్రిస్ వోక్స్ వేసిన బంతికి పంత్ ముందు వచ్చి మరీ ఆడాడు. భారీ సిక్స్‌గా మలిచాడు. అలాంటి షాట్‌ను ఇంగ్లండ్ ప్లేయర్స్ ఎవర్వూ ఊహించలేదు. చివరి ఓవర్ సింపుల్‌గా ముగిసిపోతుందని అనుకున్నారు. కానీ పంత్ భారీ సిక్స్ కొట్టడంతో వోక్స్ షాక్‌లో చూస్తుండిపోయాడు. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌ను కూడా ఇది ఆశ్చర్యపరిచింది. ఒక్కసారిగా పెద్ద పెట్టున నవ్వాడు. ఇక పంత్ దూకుడుకు ప్రత్యర్థులతో పాటు సొంత టీమ్ సభ్యులు కూడా సర్‌ప్రైజ్ అయ్యారు.ఇక కేఎల్ రాహుల్ అయితే తన ఆశ్చర్యాన్ని అణుచుకోలేకపోయాడు. పంత్ పెవిలియన్‌కు వస్తుంటే చేతులు జోడించి నమస్కరిస్తూ అతడిని ఆటపట్టించే ప్రయత్నం చేశాడు. ఈ



సీన్ ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. అయితే, ఏదో తొందరపాటుగా కాకుండా పంత్ పక్కా ప్లాన్‌తో చివరి ఓవర్‌లో సిక్స్ బాదాడు. కరెక్ట్‌గా సమయం చూసి బంతిని బౌండరీకి పంపించాడు.ఇక ఈ మ్యాచ్‌లో అటు జైశ్వాల్, ఇటు శుభ్‌మన్ గిల్ కూడా అదరగొట్టిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లో తొలి పర్యటనలోనే సెంచరీలు సాధించిన ఆటగాడిగా జైశ్వాల్ గుర్తింపు సొంతం చేసుకున్నాడు. ఇక గిల్ కప్టెన్ బాధ్యతలు నిర్వహిస్తూనే బ్యాటింగ్‌లో కూడా రాణించాడు. 127 పరుగులో అజేయంగా నిలిచాడు. అయితే, చివర్లో పంత్ రావడం టీమిండియాకు కొత్త ఊపునిచ్చింది. పరుగుల వరదకు అడ్డుకట్ట పడుతుందని ఇంగ్లండ్ భావిస్తున్న పంత్ మెరుపులు షాక్‌కు గురి చేశాయి.

## షణ్ముఖి, గణేశ్‌లకు రజతాలు

సింగపూర్: ఆసియా కప్ లెగ్ 2 పోటీల్లో భారత యువ ఆర్చర్లు ఏడు విభాగాల్లో ఫైనల్స్ చేరినా.. రెండింటిలోనే విజయం సాధించగలిగారు. శుక్రవారం ఇక్కడ ముగిసిన అండర్-21 టోర్నీలో భారత ఆర్చర్లు మొత్తంగా రెండు స్వర్ణాలు, ఆరు రజతాలు, ఓ కాంస్యంతో కలిపి తొమ్మిది తొమ్మిది పతకాలు కొల్లగొట్టారు. మూడు విభాగాల్లో స్వర్ణ పోరులో నిలిచిన తెలుగమ్మాయి షణ్ముఖి నాగసాయి బుద్దె మూడింటిలోనూ రజతాలకే పరిమితమవగా.. మరో తెలుగు కుర్రాడు గణేశ్ మణిరత్నం తిరుమూరు కూడా రజతంతో సరిపెట్టుకున్నాడు. వ్యక్తిగత మహిళల కాంపౌండ్ విభాగం ఫైనల్లో భారత్‌కే చెందిన తేజల్ సాల్వే 146-144తో షణ్ముఖిని ఓడించి పసిడి పట్టేసింది. ఇక మిక్స్‌డ్ కాంపౌండ్ ఈవెంట్ తుదిపోరులో షణ్ముఖి/కుశాల్ దలాల్ ద్వయం 153-155తోకజకిస్థాన్ జోడీ చేతిలో ఓటమిపాలైంది.మహిళల కాంపౌండ్ టీమ్ ఈవెంట్ ఫైనల్లో షణ్ముఖి/తేజల్/తనిష్కలతో నెగ్గి కాంస్యం అందుకున్నాడు. కాంపౌండ్ కూడిన జట్టు షూటాఫలో ఓటమిపాలై రజతంతో సంతృప్తి పడింది. ఇక, పురుషుల కాంపౌండ్ వ్యక్తిగత కేటగిరి ఫైనల్లో కుశాల్ 149-143తో




జోషువా (ఆస్ట్రేలియా)ను ఓడించి స్వర్ణం నెగ్గగా, ఇదే ఈవెంట్‌లో సచిన్ 148-146తో హిన్నే బచ్చుర్ (బంగ్లాదేశ్)పై నెగ్గి కాంస్యం అందుకున్నాడు. కాంపౌండ్ పురుషుల టీమ్ ఈవెంట్ స్వర్ణ పోరులో గణేశ్ తిరుమూరు/కుశాల్/మిహిర్‌లతో కూడిన జట్టు 231-235తో కజకిస్థాన్ చేతిలో ఓడి రజత పతకంతో సరిపెట్టుకుంది. ఇక, రికర్వ్ పురుషుల టీమ్ విభాగంలో విష్ణు చౌదరి/పరాస/జుయెల్‌లతో కూడిన త్రయం స్వర్ణం చేజార్చుకుంది. కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో విష్ణు/వైష్ణవి 0-6తో ఇండోనేసియా జంట చేతిలో ఓటమిపాలై రజతం అందుకుంది.

## భారత్‌లో తొలి టెస్లా షోరూం.. జూలై నుంచి మోడల్ వై ఈవీల అమ్మకాలు..!

ఎలక్ట్రానిక్ కార్ల తయారీలో దిగ్గజంగా పేరొందిన టెస్లా) కంపెనీ భారత్‌లో అడుగుపెట్టనుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూం ప్రారంభించేందుకు టెస్లా యాజమాన్యం సిద్ధమవుతోంది. జూన్‌లో ముంబై కేంద్రంగా 'మోడల్ వై రేర్ వీల్ డ్రైవ్ ఎస్‌యూవీ' కార్లను అమ్మేందుకు సన్నాహకాలు చేస్తోంది. డిమాండ్‌ను బట్టి ఆ తర్వాత ఢిల్లీలోనూ షో రూం ఏర్పాటు చేయాలనే ప్రణాళికతో టెస్లా ఉందని న్యూయార్క్‌లోని బ్లూమ్‌బర్గ వార్తా కథనం పేర్కొంది.ప్రధాని నరేంద్ర మోడీఫిబ్రవరిలో అమెరికా పర్యటన సమయంలోనే భారత్‌లో టెస్లా విస్తరణకు బీజం పడిందని సదరు మీడియా సంస్థ తెలిపింది. ఆటోమొబైల్ రంగంలో కొత్త ఒరవడి సృష్టించిన టెస్లా కంపెనీ ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌కు ఈసారి భారత్‌ను ఎంచుకుంది. యూరప్, చైనాలో అమ్మకాలు పడిపోవడంతో ఇండియాలో సొమ్ము చేసుకోవాలనే ఆలోచనతో ఉంది ఎలాన్ మస్క్ చెందిన ఈ సంస్థ.అందులో భాగంగానే ముంబైలో తమ తొలి షోరూం ప్రారంభించడానికి టెస్లా ఏర్పాట్లు చకచకా చేస్తోంది. వచ్చే నెలలో అమ్మకాలకు సర్వం సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే చైనా,



అమెరికాల నుంచి సూపర్ చార్జర్లు, కార్ యాక్సెసరీస్, ఇతర విడిభాగాలను పెద్ద సంఖ్యలో దిగుమతి చేసుకుందని బ్లూమ్‌బర్గ్ తమ కథనంలో వెల్లడించింది. అంతేకాదు మోడల్ వై రీర్ వీల్ డ్రైవ్ ఎస్‌యూవీలను చైనాలోని షాంఘైలో ఉన్న తమ ఫ్యాక్టరీ నుంచి భారత్‌కు తీసుకువచ్చింది టెస్లా. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన వై మోడల్ కారు ధర పన్నులు, బీమా కలిపితే రూ. 48 లక్షలపైనే ఉండనుంది

## టీమిండియాపై సచిన్, గంగూలీల ప్రశంసలు.. మూడో

అంతా యువ క్రికెటర్లే.. టాలెంట్‌కు తక్కువేమీ లేకపోయినా అనుభవరాహిత్యం, పైపెచ్చు ఇంగ్లండ్‌లో కఠిన పరిస్థితులు.. ఇలా జనాలు టీమిండియాపై ఎన్నో సందేహాలు వ్యక్తం చేశారు. వాటన్నిటికీ శుభ్‌మన్ గిల్ జట్టు.. టెస్టు మ్యాచ్ తొలి రోజునే గట్టి సమాధానం ఇచ్చింది. హెడింగ్లీ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో మొదటి రోజు ఏకంగా రెండు సెంచరీలతో జట్టుకు ఢోకాలేదన్న భరోసా కల్పించింది ఆట మొదటి రోజును టీమిండియా 359/3 స్కోరుతో ముగించింది. గిల్ (127 నాటౌట్), జైశ్వాల్ (101) అద్భుత ప్రదర్శనలకు తోడు రిషభ్ పంత్(64) కూడా రాణించాడు. టీమిండియా ప్రదర్శన క్రికెట్ లెజెండ్స్ సచిన్ టెండుల్కర్, గంగూలీలను ఆకట్టుకుంది. 2002లో తాము ఇదే మైదానంలో ఇంగ్లండ్‌ను ఢీకొన్న రోజులను గుర్తుకు తెచ్చింది. ఈ విషయమై సచిన్ తొలుత ఎక్స్ వేదికగా స్పందిస్తూ టీమిండియాపై ప్రశంసలు కురిపించాడు.'కేఎల్ రాహుల్, జైశ్వాల్ ఇన్నింగ్స్ జట్టుకు గట్టి పునాది వేశాయి. యశస్వి, గిల్‌కు సెంచరీలు సాధించినందుకు శుభాకాంక్షలు. రిషభ్ పంత్ ఇన్నింగ్స్ కూడా జట్టుకు కీలకమే. అయితే, తొలి రోజున టీమిండియా బ్యాటింగ్ చూసి నాకు 2002 నాటి హెడింగ్లీ టెస్టు గుర్తొచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో రాహుల్, గంగూలీ, నేను సెంచరీలు సాధించాము. ఆ టెస్టులో విజయం



సొంతం చేసుకున్నాము. ఈమారు యశస్వి, శుభ్‌మన్ తమ బాధ్యతను నిర్వర్తించారు. మరి మూడో సెంచరీ ఎవరు సాధిస్తారు?' అని సచిన్ ప్రశ్నించారు. గంగూలీని కూడా ట్యాగ్ చేశాడు.దీనికి సౌరవ్ గంగూలీ కూడా మరింత ఉత్సాహంగా స్పందించాడు. ఈసారి మూడు కాదు నాలుగు సెంచరీలు నమోదు కావొచ్చని అన్నాడు. పంత్ లేదా కరుణ్ వీటిని సాధించొచ్చని చెప్పాడు. అయితే, 2002 టెస్టుతో పోలిస్తే ఈసారి పిచ్ కాస్త బ్యాటింగ్‌కు అనుకూలించిందని అన్నారు.ఇక ఇంగ్లండ్‌తో తొలి టెస్టు ఆడుతున్న జైశ్వాల్..సెంచరీతో మురిపించాడు. టీమిండియాకు టెస్టుల్లో సారథ్యం వహించడం గిల్‌కు తొలిసారి అయినా అద్భుతంగా రాణించాడు. ఎలాంటి ఒత్తిడి లేకుండా అలవోకగా షాట్స్ ఆడుతూ మురిపించాడు. ఇక యువతరం టైమ్ వచ్చేసిందని చెప్పకనే చెప్పాడు. ఈ టెస్టు కూడా భారత్‌కు ఓ మధుర స్మృతిగా మిగిలిపోవాలనిఅభిమానులు కోరుకుంటున్నారు

## బడిసె వీరుడి విజయగర్జన.. పారిస్ డైమండ్ లీగ్ టైటిల్ కైవసం

భారత ఒలింపిక్ విజేత నీరజ్ చోప్రా మళ్లీ మెరిశాడు. దోహా డైమండ్ లీగ్‌లో నిరాశపరిచిన బడిసె వీరుడు పారిస్ డైమండ్ లీగ్‌లో అదరగొట్టాడు. జూలియన్ వెబర్(జర్మనీ)ను రెండోస్థానానికి పరిమితం చేస్తూ టైటిల్ గెలుపొందాడు. జూనియర్ ఈ రెండేళ్లలో అతడు డైమండ్ లీగ్‌లో ఛాంపియన్‌గా నిలవడం ఇదే మొదటిసారి. 2017లో జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌గా ఈ పోటీల్లో పాల్గొన్న చోప్రా.. ఐదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఇప్పుడు మాత్రం ఏకంగా టైటిల్ విజేతగా అవతరించి రికార్డులు బద్దలు కొట్టాడీ భారత స్టార్.ఈమధ్యే దోహాలో జరిగిన డైమండ్ లీగ్‌లో 90 మీటర్ల మార్క్ అందుకున్న చోప్రా.. శుక్రవారం రాత్రి జరిగిన ఫైనల్లో సత్తా



చాటాడు. తొలి రౌండ్‌లో ఈటెను 88.16 మీటర్ల దూరం విసిరాడు. రెండో రౌండ్‌లో 85.10 మీటర్లకే పరిమితమైన నీరజ్ తర్వాత మూడు ప్రయత్నాలు ఫౌల్ అయ్యాయి. అయినా సరే ఒత్తిడికి లోనవ్వకుండా ఆఖరిదైన ఆరో రౌండ్‌లో భారత స్టార్ బడిసెను 82.89 మీటర్ల దూరం విసిరి విజేతగా అవతరించాడు. డైమండ్ లీగ్‌లో 90 మీటర్ల దూరంతో చోప్రాకు షాకిచ్చిన వెబర్ ఈసారి మాత్రం తేలిపోయాడు.

## సెన్సెక్స్ 1,046 పాయింట్లు అప్ మళ్లీ 25,000 ఎగువకు నిఫ్టీ

ముంబై: ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నేపథ్యంలో 'బేర్'మంటున్న దలాల్‌స్ట్రీట్‌లో మళ్లీ బుల్ సందడి చేసింది. వరుసగా మూడు రోజులు నష్టపోతూ వచ్చిన స్టాక్ మార్కెట్ సూచీలు.. శుక్రవారం భారీగా లాభపడ్డాయి. సెన్సెక్స్ 1,046.30 పాయింట్ల (1.29 శాతం) వృద్ధితో 82,408.17 వద్దకు చేరింది. నిఫ్టీ 319.15 పాయింట్లు (1.29 శాతం) ఎగబాకి 25,112.40 వద్ద స్థిరపడింది. సూచీ ఆరు సెషన్ల తర్వాత మళ్లీ 25,000 ఎగువన ముగిసింది. ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎసఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4.89 లక్షల కోట్ల పెరుగుదలతో రూ.447.70 లక్షల కోట్లకు (5.17 లక్షల కోట్ల డాలర్లు) చేరింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో మారుతి సుజుకీ షేరు మినహా అన్నీ పరుగు తీశాయి. భారతీ ఎయిర్‌టెల్ షేరు 3.27 శాతం లాభంతో సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. ఎం అండ్ ఎం, పవర్‌గ్రిడ్‌తో పాటు మార్కెట్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 2 శాతానికి పైగా పుంజుకున్నాయి. బీఎసఈలోని మిడ్‌క్యాప్ సూచీ 1.20 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.55 శాతం వృద్ధి చెందాయి. రంగాలవారీ సూచీల్లో టెలికాం 2.73 శాతం, రియల్టీ 2.22 శాతం లాభపడగా.. టెక్నాలజీ, క్యాపిటల్ గూడ్స్, బ్యాంకెక్స్, మెటల్ ఇండెక్స్‌లు ఒక శాతానికి పైగా పెరిగాయి.మార్కెట్ ర్యాలీకి కారణాలుఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో గణనీయంగా పెరిగిన ముడి చమురు ధరలు మళ్లీ 2 శాతానికి పైగా తగ్గడం ఈక్విటీ మార్కెట్లకు కొంత ఊరటనిచ్చింది. ఈ యుద్ధంలో ఇప్పుడే కలుగజేసుకోబోమని అమెరికా సంకేతాలివ్వడంతో ఇన్వెస్టర్లు క్రూడాయిల్‌లో లాభాలు స్వీకరించారు.మార్కెట్ డౌన్ ట్రెండ్‌లో బాగా తగ్గి, ఆకర్షణీయ ధరలకు లభిస్తున్న షేర్లలో ఇన్వెస్టర్లు వాల్యూ బైయింగ్ జరిపారు. ముఖ్యంగా ఆర్థిక సేవలు, టెలికాం, టెక్నాలజీ రంగ షేర్లకు డిమాండ్ భారీగా పెరిగింది.భారత క్యాపిటల్ మార్కెట్లో మూడు రోజులుగా కొనుగోళ్లు జరుపుతూ వచ్చిన విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫఐఐ) వారాంతం ట్రేడింగ్‌లో ఏకంగా రూ.7,940 కోట్ల నికర పెట్టుబడులు పెట్టారు.ఓస్వాల్ పంప్ లిస్టింగ్: ఈ మంగళవారం ఐపీఓ ముగించుకున్న ఓస్వాల్ పంప్స్ లిమిటెడ్.. స్టాక్ ఎక్స్ఛేంజీల్లో షేర్లను నమోదు చేసింది. ఐపీఓ ధర



రూ.614తో పోలిస్తే, బీఎసఈలో కంపెనీ షేరు 2.93 శాతం లాభంతో రూ.632 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. ఒక దశలో 5.72 శాతం ఎగబాకి రూ.649 వద్దకు చేరినప్పటికీ మళ్లీ తగ్గింది. తొలి రోజు ట్రేడింగ్ ముగిసేసరికి 1.77 శాతం లాభంతో రూ.624.90 వద్ద ముగిసింది.ప్రాజెక్ట్ ఫైనాన్స్ షేర్లకు ఆర్‌బీఐ బూస్ట్ మౌలిక కోట్ల డాలర్లు) చేరింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో మారుతి సుజుకీ షేరు మినహా అన్నీ పరుగు తీశాయి. భారతీ ఎయిర్‌టెల్ షేరు 3.27 శాతం లాభంతో సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. ఎం అండ్ ఎం, పవర్‌గ్రిడ్‌తో పాటు మార్కెట్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 2 శాతానికి పైగా పుంజుకున్నాయి. బీఎసఈలోని మిడ్‌క్యాప్ సూచీ 1.20 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.55 శాతం వృద్ధి చెందాయి. రంగాలవారీ సూచీల్లో టెలికాం 2.73 శాతం, రియల్టీసదుపాయాలతో పాటు ఇతర రంగాల ప్రాజెక్ట్ ఫైనాన్స్ నిబంధనలను ఆర్‌బీఐ సడలించడంతో ఆర్థిక సేవలు, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లు పెరిగాయి. ముఖ్యంగా, ప్రభుత్వ రంగ ప్రాజెక్ట్ ఫైనాన్స్ కంపెనీలైన పీఎఫసీ 4.92 శాతం, హడ్కో 4.72 శాతం, ఇరెడా 4.03 శాతం, ఆర్ఈసీ 2.96 శాతం బలపడ్డాయి.హెచ్‌డీబీ ఐపీఓ ధరల శ్రేణి రూ.700-740: ఈ నెల 25న పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)ను ప్రారంభించనున్న ఆటోమొబైల్ రంగంలో కొత్త ఒరవడి సృష్టించిన టెస్లా కంపెనీ ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌కు ఈసారి భారత్‌ను ఎంచుకుంది. యూరప్, చైనాలో అమ్మకాలు పడిపోవడంతో ఇండియాలో సొమ్ము చేసుకోవాలనే ఆలోచనతో ఉంది ఎలాన్ మస్క్ చెందిన ఈ సంస్థ.అందులో భాగంగానే ముంబైలో తమ తొలి షోరూం ప్రారంభించడానికి టెస్లా ఏర్పాట్లు చకచకా చేస్తోంది. వచ్చే నెలలో అమ్మకాలకు సర్వం సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే చైనా, అమెరికాల నుంచి సూపర్ చార్జర్లు, కార్ యాక్సెసరీస్, ఇతర విడిభాగాలను పెద్ద సంఖ్యలో దిగుమతి చేసుకుందని బ్లూమ్‌బర్గ్ తమ కథనంలో వెల్లడించింది. అంతేకాదు మోడల్ వై రీర్ వీల్ డ్రైవ్ ఎస్‌యూవీలను చైనాలోని షాంఘైలో ఉన్న తమ ఫ్యాక్టరీ నుంచి భారత్‌కు తీసుకువచ్చింది టెస్లా. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన వై మోడల్ కారు ధర పన్నులు, బీమా కలిపితే రూ. 48 లక్షలపైనే ఉండనుందిహెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్.. ఇష్యూ ధరల శ్రేణిని రూ.700-740గా నిర్ణయించింది. అనధికార గ్రే మార్కెట్లో పలుకుతున్న కంపెనీ షేరు ధరతో పోలిస్తే 66 శాతం తక్కువ ఇది. ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అనుబంధ విభాగమైన హెచ్‌డీబీ ఫైనాన్షియల్ ఐపీఓ ద్వారా రూ.12,500 కోట్లు సమీకరించనుంది.జూ సంభవ్ స్టీల్ ట్యూబ్స్ రూ.540 కోట్ల ఐపీఓ ఈ నెల 25న ప్రారంభమై 27న ముగియనుంది. ఇష్యూ ధరల శ్రేణి రూ.77-82గా ఖరారు చేసింది.జూ ఆర్థిక సేవలు, టెలికాం, టెక్ షేర్లలో జోరుగా కొనుగోళ్లుజూ రూ.5 లక్షల కోట్ల సంపద వృద్ధి

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇతర భాషల్లో జోరుమీదున్న బేబమ్మ
# తెలుగు ఇండస్ట్రీని వదిలేసినట్లేనా?

ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన కన్నడ బ్యూటీ కృతిశెట్టి తొలి చిత్రంతోనే ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకుంది. ఆ సక్సెస్‌తో 'శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు, మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, ది వారియర్, కస్టడీ, మనమే.. వంటి బ్యాక్ టు బ్యాక్ చిత్రాల్లో నటించి మెప్పించింది. నటన పరంగా అంతంతమాత్రంగానే ఉన్నా గ్లామర్ పరంగా ఈ బ్యూటీ బాగానే కష్టపడుతోంది. అయితే ఆమె నటించిన చిత్రాలు వరుసగా ఫ్లాఫ్‌లు కావడంతో ఈ బ్యూటీకి తెలుగులో అవకాశాలు తగ్గిపోయాయి. ఐరన్ లెగ్ ముద్ర పడటంతో ఎంత ప్రయత్నించినా టాలీవుడ నిర్మాతలు ఆమెను పట్టించుకోవడం లేదట. వాళ్లకేమో హిట్లు.. మనోళ్లకేమో రాడ్లు.. 'కుబేర' హిట్‌తో తమిళ డైరెక్టర్లపై ట్రోలింగ్ దీంతో రూటు మార్చిన ఈ భామ కన్నడ, మలయాళ ఇండస్ట్రీలపై ఫోకస్ పెట్టింది. 'జస్ట్ ఫర్ ఛేంజ్'తో మల్లూవుడ్‌లో జెండా పాతిన కృతిశెట్టి.. అటు కోలీవుడ్‌పైనా ఫోకస్ పెట్టింది. తమిళంలో కార్తితో చేసిన ' వా వాతియార్ ' సినిమా ఎప్పుడో రిలీజ్ కావాల్సి ఉన్నా వాయిదా పడుతూ వెళ్తోంది. మరో తమిళ సినిమా 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సెప్టెంబర్ 18న రిలీజ్ కానుంది. అవి కాకుండా 'జీని' అనే మూవీలో నటిస్తోంది. తాజాగా జరుగుతోన్న ప్రచారం ప్రకారం.. కృతిశెట్టి మరో భారీ ప్రాజెక్టులో చోటు దక్కించుకుందట. అలాగే పృథ్వీరాజ్ సుకుమారన్ రూపొందిస్తోన్న 'ఖలీఫా' సినిమాలో ఛాన్స్ దక్కించుకున్నట్లు ఎప్పుడో వార్తలొచ్చాయి.. మూడేళ్ల క్రితమే పట్టాలెక్కాల్సిన ఈ సినిమా పృథ్వీరాజ్ వరుస ప్రాజెక్టులతో బిజీ కావడంతో వెనక్కి వెళ్లిపోయింది. తాజాగా ఈ ప్రాజెక్టులో కదలిక



రావడంతో జులై నుంచి షూటింగ్ ప్రారంభం కానున్నట్లు టాక్. ఈ సినిమా ఇండియాతో పాటు దుబాయ్, లండన్, నేపాల్ దేశాల్లో షూటింగ్ జరగనుందట. అంతేకాదు ఓ బాలీవుడ్ సినిమాలో ఈ బ్యూటీ ఐటెమ్ సాంగ్ చేయనున్నట్లు టాక్. ఇతర భాషల్లో ఈ భామ దూకుడు చూస్తుంటే ఇక టాలీవుడ్‌కి టాటా చెప్పేసినట్లేనన్న వార్తలు వినిపిస్తున్నాయి.

# హీరో కూతురిని అయిన నన్ను కొన్ని
# సినిమాల నుండి తప్పించారు.. కారణం ఇదే..!

టాలీవుడ్‌లో యాంగ్రీ యంగ్‌మెన్‌గా అశేష ప్రేక్షకాదరణ సంపాదించుకున్నారు రాజశేఖర్. ఒకప్పుడు ఆయనకి ఎంత క్రేజ్ ఉండేదో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పోలీస్ పాత్రలకి కేరాఫ్ అడ్రెస్‌గా నిలిచారు. అల్లరి ప్రియుడిగా లవర్‌బాయ్ ఇమేజ్ ని, మా అన్నయ్యగా ఫ్యామిలీ స్టార్ ఇమేజ్ తెచ్చుకున్న రాజశేఖర్ ఇప్పటికీ అడపాదడపా సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. తన సహ నటి జీవితను ప్రేమించి పెళ్లి చేసుకున్న రాజశేఖర్ కి శివాత్మిక, శివానీలు సంతానం. వారిద్దరు కూడా ఇండస్ట్రీకి వచ్చి హీరోయిన్స్‌గా అలరించారు. అయితే అనుకున్న స్థాయిలో వారికి అవకాశాలు దక్కలేదు. రాజశేఖర్, జీవితల కుమార్తెగా సినీ ఇండస్ట్రీకి వచ్చిన యువ నటి శివాత్మిక రాజశేఖర్ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సినీ పరిశ్రమలో టాలెంట్ కంటే సోషల్ మీడియా ఫాలోవర్స్ ఎక్కువగా చూసే పరిస్థితి ఉందని షాకింగ్ కామెంట్స్ చేసింది. టాలెంట్ కన్నా సోషల్ మీడియా ఫాలోవర్లకే ప్రాధాన్యత పెరిగిపోయిందని, దాంతో తను కొన్ని మంచి అవకాశాలు కోల్పోయానని వెల్లడించారు. నాకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలోవర్స్ తక్కువగా ఉన్నారనే కారణంతో కొన్ని సినిమా ఆఫర్లు కూడా చేజారిపోయాయి. నా స్థానంలో ఎక్కువ ఫాలోవర్లు ఉన్నవారిని తీసుకున్నారు అని శివాత్మిక చెప్పుకొచ్చింది. అయితే ఈ పరిస్థితి వలన ఫాలోవర్ల సంఖ్యను పెంచుకోవాలంటూ మేనేజర్లు, ఏజెంట్ల నుంచి నాపై ఒత్తిడి ఉండేదని తెలియజేసింది శివాత్మిక. నేను నటిని,





కంటెంట్ క్రియేటర్‌ని అవకాశాలు కాదు కదా, నా నటనతో నన్ను గుర్తించాలి కాని సోషల్ మీడియాలోని అంకెల ఆధారంగా కాద కదా అంటూ తన ఆవేదనను వ్యక్తం చేసింది శివాత్మిక. తెలుగులో 'రంగమార్తాండ' తర్వాత శివాత్మిక ఎలాంటి ప్రాజెక్ట్ చేయలేదు. 2019లో వచ్చిన 'దొరసాని' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన శివాత్మిక, తొలి సినిమాతోనే విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఆ సినిమాకుగాను సైమా ఉత్తమ నూతన నటి అవార్డు కూడా గెలుచుకున్నారు. ఆ తర్వాత 'పంచతంత్రం', 'రంగమార్తాండ' వంటి సినిమాలతో పాటు, తమిళంలో 'ఆనందం విలయదుం వీడు', 'నితమ్ ఒరు వానం' వంటి చిత్రాల్లోనూ నటించారు. గ్లామర్ పాత్రల కంటే నటనకు ఆస్కారమున్న పాత్రలనే ఎంచుకుంటూ తనదైన శైలిలో గుర్తింపు తెచ్చుకోవాలన్నదే ఆమె లక్ష్యం.

# నిర్మాతగా రామ్ పోతినేని.

హీరోలు నిర్మాతలు అయినంత తేలికగా నిర్మాతలు హీరోలు కాలేరు. కానీ అప్పుడప్పుడు టెక్నీషియన్స్ కూడా హీరోలుగా తమ అదృష్టం పరీక్షించుకుంటూ ఉంటారు. నిజానికి దర్శకులు చాలామంది తమకు నచ్చిన కథను నిర్మాతగా మారితేనే చేయగలమనే నమ్మకంతో ప్రొడ్యూసర్స్ అవుతుంటారు. హీరోలు కూడా తమకు నచ్చిన దర్శకుడిని, నచ్చిన కథను తెర మీద చూసుకోవడానికి నిర్మాతలుగా మారుతుంటారు. అయితే కొందరు కేవలం తామే హీరోలుగా నటించడం కాకుండా కథానుగుణంగా యంగ్ టాలెంట్ నూ ప్రోత్సహిస్తూ ఉంటారు. నాని అలా 'అ', 'హిట్' చిత్రాలను నిర్మించాడు. 'హిట్ -3'లో తానే హీరోగా చేశాడు. విజయ్ దేవరకొండ కూడా తనతో 'పెళ్ళిచూపులు' సినిమా తెరకెక్కించిన దర్శకుడు తరుణ్ భాస్కర్ హీరోగా 'మీకు మాత్రమే చెబుతా' మూవీని తీశాడు. తాజాగా యంగ్ హీరో ఉస్తాద్ రామ్ పోతినేని సైతం నిర్మాతగా మారబోతున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం రామ్ కు గడ్డు కాలం నడుస్తోంది. అతని చిత్రాలన్నీ బాక్సాఫీస్ బరిలో వరుసగా ఫెయిల్ అవుతున్నాయి. 'స్కంద, డబుల్ ఇస్మార్ట్' పరాజయాల నుండి కాస్తంత కోలుకున్న రామ్ ఇప్పుడు 'ఆంధ్రా కింగ్ తాలుకా' సినిమాలో నటిస్తున్నాడు. ఆంధ్రా కింగ్ గా ఉపేంద్ర నటిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేమ్ మహేశ్ బాబు దీనికి దర్శకుడు. ఈ సినిమా కోసం రామ్ గీత రచయితగానూ మారాడు. అలానే త్వరలో నిర్మాత అవుతున్నాడని సమాచారం. విశేషం ఏమంటే... ఇప్పటికే తెలుగు సినిమా రంగంలో రామ్ పెద్దనాన్న రవికిశోర్ 'స్రవంతి మూవీస్' పేరుతో సినిమాలు నిర్మిస్తున్నారు. రామ్ తోనే కాకుండా ఆయన బయటి హీరోలతోనూ సినిమాలు తీస్తున్నారు. అయితే... పెదనాన్న నీడలో కాకుండా తన అభిరుచికి తగ్గట్టుగా సినిమాలు నిర్మించాలని రామ్ భావించాడట. అందుకే ఓన్ బ్యానర్ పెట్టబోతున్నాడని తెలిసింది. తొలి చిత్రం ద్వారా ఓ కొత్త దర్శకుడిని రామ్ పరిచయం బోతున్నాడట. అయితే ఈ సినిమాలో రామ్ నటిస్తాడా? వేరే వాళ్ళతో కేవలం మూవీ మాత్రం నిర్మిస్తాడా అనేది తెలియాల్సి ఉంది. 'ఆంధ్రా కింగ్ తాలుకా' మూవీ విడుదలైన తర్వాత ఓన్ బ్యానర్ కు సంబంధించిన ప్రకటన వస్తుందని తెలుస్తోంది.



# సినీ పరిశ్రమ కీలక నిర్ణయం.. ఇకపై సినిమాల్లో
# నటించాలంటే ఆ ఒప్పందంపై సంతకం పెట్టాల్సిందే!


సినీ ఇండస్ట్రీలో డ్రగ్స్ వ్యవహారం ఎల్లప్పుడూ హాట్ టాపిక్ గా నడుస్తూ ఉంటుంది. ఎక్కడ డ్రగ్స్ పట్టుబడినా, అందరి వేళ్ళూ సినీ సెలబ్రిటీల వైపు చూసే పరిస్థితులు వచ్చాయి. గతంలో అనేకసార్లు చిత్ర పరిశ్రమలో మాదకద్రవ్యాల ఉదంతాలు సంచలనం సృష్టించాయి. అందుకే ఆ టాపిక్ వస్తే చాలు సినీ ఇండస్ట్రీతో లింకులు ఉన్నాయేమో అని అనుమానిస్తున్నారు. ఇటీవల కాలంగా డ్రగ్స్ ఆరోపణలతో మలయాళ చిత్ర పరిశ్రమ వార్తల్లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాలీవుడ్ మాదక ద్రవ్యాల వాడకాన్ని నియంత్రించేందుకు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మలయాళ ఇండస్ట్రీలో ప్రముఖ నటులపై డ్రగ్స్ ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. డ్రగ్స్ తీసుకునే షూటింగ్ కు వస్తారని, సెట్స్ లోనూ మత్తు పదార్థాలు సేవిస్తారని కొందరు నటీమణులు బహిరంగంగా ఆరోపణలు చేయడం యావత్ పరిశ్రమను షాక్ కు గురి చేసింది. డ్రగ్స్ వినియోగిస్తున్నారనే ఆరోపణలతో 'దసరా' విలన్ షైన్ టామ్ చాకో, మలయాళ డైరెక్టర్స్ ఖలీద్ రెహమాన్, అష్రఫ్ హంజా లను కేరళ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ నేపథ్యంలో మలయాళ చిత్ర పరిశ్రమలో డ్రగ్స్ వాడకాన్ని నియంత్రించడానికి కఠిన నిర్ణయాలు తీసుకోవాలని తీర్మానించుకున్నారు. (డ్రగ్స్ కేసు.. 'జింఖానా' డైరెక్టర్ అరెస్ట్)ఇకపై




మలయాళ ఇండస్ట్రీలో ఎవరైనా సినిమాకి ఓకే చేసేటప్పుడు సెట్స్‌లో డ్రగ్స్ వినియోగించం అనే ఒక కొత్త అఫిడవిట్‌పై సైన్ చేయాల్సి ఉంటుంది. నటీనటులు, సాంకేతిక నిపుణులు, ఇతర సిబ్బంది కూడా ఈ కండిషన్ కి తప్పకుండా ఒప్పుకొని తీరాల్సిందే. దానికి అంగీకరిస్తేనే షూటింగ్ లో పాల్గొనడానికి అవకాశం లభిస్తుంది. షూటింగ్ లొకేషన్స్‌తోపాటు నిర్మాణాంతర పనులు జరిగే ప్రదేశాల్లోనూ ఈ నియమం వర్తిస్తుంది. ఈ మేరకు మలయాళ చిత్ర నిర్మాతల అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. (డ్రగ్స్ కేసులో 'దసరా' విలన్ అరెస్ట్)సినీ పరిశ్రమలో డ్రగ్స్ వ్యవహారం అనేది ఒక తీవ్రమైన సమస్యగా మారింది. లొకేషన్స్‌తోపాటు నిర్మాణాంతర పనులు జరిగే ఇది కేవలం వ్యక్తిగత ఆరోగ్య సమస్యగా కాకుండా, సమాజంపై, ముఖ్యంగా యువతపై పెను ప్రభావాన్ని చూపుతుంది. సినీ నటులను ఆదర్శంగా తీసుకునే యువత డ్రగ్స్‌కు ఆకర్షితులయ్యే ప్రమాదం ఉంది. అందుకే డ్రగ్స్ తీసుకోబోమని సైన్ చేస్తేనే సినిమాకి వర్క్ చేసే విధంగా మలయాళ చిత్ర పరిశ్రమ షరతులు విధిస్తోంది. అగ్ర హీరోల దగ్గర నుంచి చిన్నస్థాయి వర్కర్స్ వరకూ అందరూ దీనికి ఒప్పుకోవాల్సి ఉంటుంది.

# తెలుగు నిర్మాతలకు పరభాషల్లో చేదు అనుభవం

ప్రస్తుతం టాలీవుడ్ టాప్ స్టార్స్ తో సినిమాలు తీసే నిర్మాతలు, దర్శకులు పాన్ ఇండియా మూవీస్ నే ప్లాన్ చేస్తున్నారు. ప్రభాస్ 'సలార్, కల్కి 2898' చిత్రాలు, అల్లు అర్జున్ 'పుష్ప' సిరీస్ పాన్ ఇండియా మూవీస్ గా సత్తా చాటాయి. ఇక డైరెక్టర్స్ లో రాజమౌళిచేసిన మ్యాజిక్ తో 'బాహుబలి' సిరీస్, 'ట్రిపుల్ ఆర్' మూవీ కూడా ఆల్ ఇండియాలోనే కాదు ఇంటర్నేషనల్ లెవెల్లోనూ అలరించాయి. ఈ నేపథ్యంలోనే మన తెలుగు సినిమా నిర్మాతలు కొందరు పరభాషల్లోనూ సినిమాలు తీసి అలరించే ప్రయత్నం చేస్తున్నారు. మైత్రీ మూవీమేకర్స్, పీపుల్స్ మీడియా, గీతా ఆర్ట్స్, సితారా ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థలు ఆ దిశగా అడుగులు వేశాయి. అయితే ఈ సంస్థలు నిర్మించిన చిత్రాలు మన వారి పాన్ ఇండియా మూవీస్ స్థాయిలో అలరించలేదన్నది వాస్తవం. తెలుగు సినిమా వెలగడం అనేది ఇప్పుడే కాదు ఇండియన్ సినిమా 'గోల్డెన్ ఎరా' చూసిన రోజుల్లోనే ఉంది. మన తెలుగు మూవీమేకర్స్ ఎల్.వి. ప్రసాద్, కె. యస్. ప్రకాశరావు, తాతినేని ప్రకాశరావు, ఆదుర్తి సుబ్బారావు, కె. ప్రత్యగాత్మ వంటివారు హిందీ, తమిళ భాషల్లోనూ విజయాలను సాధించారు.. తరువాతి రోజుల్లో కె. బాపయ్య, తాతినేని రామారావు, తాతినేని ప్రసాద్, కె. రాఘవేంద్రరావు, కె. విశ్వనాథ్, దాసరి నారాయణరావు, బాపు, రామ్ గోపాల్ వర్మ వంటి దర్శకులతో తెలుగు నిర్మాణ సంస్థలు




నిర్మించిన హిందీ చిత్రాలు సైతం విజయభేరీ మోగించాయి. ఇక నిర్మాణ సంస్థల్లో ప్రసాద్ ఫిలిమ్స్, సురేశ్ ప్రొడక్షన్స్, పద్మాలయా, జగపతి పిక్చర్స్, రోజా మూవీస్ కూడా హిందీలో చిత్రాలు నిర్మించి మంచి విజయాలు సాధించాయి. ఆ రోజుల్లో ఈ సంస్థల చిత్రాల ద్వారా పలువురు నాయికలు ఉత్తరాదిన జయకేతనం ఎగురవేశారు. ఇక అల్లు అరవింద్ హిందీలో నిర్మించిన 'గజిని'తోనే ఇండియన్ మూవీ తొలిసారి వంద కోట్ల క్లబ్ ను క్రియేట్ చేయడం మరచిపోలేని అంశం. ఇలా గతంలో పలు మైల్ స్టోన్స్ అనదగ్గ చిత్రాలను తెలుగు నిర్మాతలు ఉత్తరాదికీ అందించారు. భవిష్యత్ లో ఛాన్స్ ఉందా!గత వైభవం స్ఫూర్తితోనే మైత్రీ మూవీమేకర్స్ సంస్థ ఎక్కువగా పరభాషల్లో చిత్రాలు నిర్మించే ప్రయత్నాలు చేస్తోంది. ఈ మధ్య మైత్రీ తో కలసి పీపుల్స్ మీడియా నిర్మించిన 'జాట్' సినిమా టాక్ బాగానే సంపాదించింది.. అయినా' మురిపిం చలేకపోయింది. మైత్రీ మూవీస్ తమిళంలో నిర్మించి 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కూడా ఆకట్టుకోలేక పోయింది. ఉత్తరాదివారితో కలసి గీతా ఆర్ట్స్, దిల్ రాజు, నాగవంశీ నిర్మించిన 'జెర్సీ' కూడా మెప్పించలేదు. తమిళ, కన్నడ భాషల్లోనూ మరికొందరు తెలుగు నిర్మాతలు చిత్రాలు నిర్మించి అలరించలేకపోయారు.. ఇలా మళ్ళీ తెలుగు నిర్మాతలు పరభాషల్లో చిత్రాలు నిర్మించి వెలిగిపోతున్నారే కానీ, మునుపటి సక్సెస్ రేట్ ను చవిచూడడం లేదు. ఈ నేపథ్యంలోనే షారుఖ్, సల్మాన్ వంటి హీరోలతో చిత్రాలు నిర్మించే దిశగా మైత్రీ మూవీ మేకర్స్ అడుగులు వేస్తోందని టాక్. మరి పాత రోజుల్లోలాగా ఈ నాటి టాలీవుడ్ ఫిలిమ్ హౌసెస్ పరభాషల్లో ఇక ముందైనా మెప్పిస్తాయేమో చూద్దాం.

# నిహారికకు ఇష్టం లేకుండా పెళ్లి చేశాం.. మాదే తప్పు

మెగా బ్రదర్ నాగబాబు ప్రస్తుతం ఒక పక్క రాజకీయాలతో బిజీగా ఉన్నా కూడా అప్పుడప్పుడు పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా మారాడు. ఇక చాలా రేర్ గా యూట్యూబ్స్ కి ఇంటర్వ్యూలు ఇచ్చే నాగబాబు తాజాగా ఒక యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన పిల్లల గురించి మాట్లాడాడు. నాగబాబుకు కొడుకు వరుణ్ తేజ్ కూతురు నిహారిక ఉన్నారు. ముకుంద సినిమాతో వరుణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. మంచి వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ వరుణ్ తనకంటూ అభిమానులను సంపాదించుకున్నాడు. ఏడాది క్రితం హీరోయిన్ లావణ్య త్రిపాఠిని వివాహం చేసుకున్న వరుణ్ కొన్నేళ్లుగా మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ప్రస్తుతం వరుణ్ ఒక కొరియన్ హర్రర్ కథ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రంలో నటిస్తున్నాడు. నిహారిక కొణిదెల.. మెగా కాంపౌండ్ నుంచి ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఏకైక వారసురాలు. ఒక మనసు సినిమాతో ఆమె టాలీవుడ్ కు పరిచయమైంది. అయితే మొదటి సినిమాతోనే విమర్శలు అందుకున్న నిహారికఆ తరువాత పలు సినిమాల్లో నటించినా కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. అయితే ట్రోలింగ్ గురవుతుంది అనుకున్నారో.. లేక విజయం అందుకోదేమో అనుకున్నారో తెలియదు కానీ, మెగా ఫ్యామిలీ నిహారికకు పెళ్లి చేసేసింది. చిరంజీవి ఫ్రెండ్ కొడుకు అయిన జొన్నలగడ్డ చైతన్యతో నిహారిక వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. నిహారిక – చైతన్య కలకాలం కలిసి ఉంటారు అనుకున్న మెగా ఫ్యాన్స్ కు నిరాశ ఎదురయ్యింది. ఆ



జంట విభేదాల వలన విడాకులు తీసుకొని విడిపోయారు. దీంతో నిహారిక మరోసారి ట్రోలింగ్ కు గురైంది. కావాలనే నిహారిక అత్తవారింటిని వదిలేసి వచ్చిందని, పబ్ వివాదం ఆ జంటను వేరు చేసిందని రకరకాలుగా వార్తలు పుట్టుకొచ్చాయి. ఇలాంటివేమీ పట్టించుకోని నిహారిక ప్రస్తుతం నిర్మాతగా మారి మొదటి సినిమాతోనే గద్దర్ అవార్డును సొంతం చేసుకుంది. తాజాగా నాగబాబు తన కూతురు నిహారిక పెళ్లి గురించి మాట్లాడుతూ ..' నిహారిక పెళ్లి విషయంలో మేము పొరపాటు చేసాం. మేము వారిని ప్రోపర్ గా జడ్జ్ చేయలేకపోయాము. వారికి సింక్ అవ్వలేదు. మ్యూచువల్ గా ఇద్దరు విడిపోయారు. ప్రస్తుతం తను ప్రొడక్షన్ హౌస్ స్థాపించి ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. ఏదో ఒకరోజు తను వేరొక అబ్బాయిని కలుస్తుంది. పెళ్లి చేసుకుంటుంది. అంతే. ఈసారి మాత్రమే కాదు నేనెప్పుడూ కూడా పిల్లల విషయాల్లో ఇన్వాల్వ్ అవ్వాలనుకోలేదు. నిహారిక పెళ్లి.. అబ్బాయిని చూపించింది మేమే తప్పు.. ఆమె మద్దతుతో మేము చేయలేదు. మేము చెప్పాము.. ఓకే అన్నట్లు అంతే. ఇష్టంతోనే పెళ్లి చేసుకుంది కానీ, అది తన స్వంత ఇష్టం కాదు. ఇప్పుడు ఒక అబ్బాయి అమ్మాయి కలిసి పెళ్లి చేసుకున్నారు.. వారు జీవితాంతం కలిసి ఉండాలా వద్దా అనేది వాళ్ల జడ్జిమెంట్. వాళ్లు వద్దనుకున్నారు.. విడిపోయారు. నేనెప్పుడూ వారి మధ్య సిమెంట్ వెయ్యడం కానీ, నిప్పు అంటించడం కానీ చేయలేదు. చేయను కూడా. నిహారికకు అడిగాను. ఆమె విడిపోతాను అంది. ఓకే అని చెప్పాను. మర్యాదపూర్వకంగానే విడిపోయారు. ఇప్పుడు తను తన జీవితాన్ని సంతోషంగా గడుపుతుంది' అని చెప్పుకొచ్చాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861